ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



శ్రీకాకుళం

16

సోమవారం 1 జనవరి 2018

ఆదివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 29.5 । కనిష్ఠం 16.0

కోటి కాంతుల ఉషోదయం..



కొత్త ఆశల నవోదయం

కాల ప్రవాహంలో మరో సంవత్సరం కలిసిపోయింది. '2017' అనుభవాల నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకున్న జిల్లావాసులు కొత్త సంవత్సరం.. '2018'కి సుస్వాగతం పలికారు. ఆదివారం రాత్రి జిల్లాకేంద్రంతోపాటు ఊరూ, వాడా సంబరాల్లో మునిగితేలారు. యువత కేరింతలతో సందడి చేశారు. మంత్రులు కళా వెంకటరావు, కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, కలెక్టర్ ధనంజయరెడ్డి, ఎస్పీ త్రివిక్రమవర్మ జిల్లావాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గత ఏడాది సాధించిన ప్రగతిని మననం చేసుకుంటూ... భవిష్యత్తు లక్ష్యాలను వెల్లడించారు.

వివరాలు లోపలిపేజీల్లో..



మంత్రి కళా..



మంత్రి అచ్చెన్న



ఎంపీ రామ్మోహన్ నాయుడు



కలెక్టర్ ధనంజయరెడ్డి



ఎస్పీ త్రివిక్రమవర్మ

కాలం కదిలే ప్రవాహం
ఎన్నో మలుపుల ప్రయాణం
ప్రతి మలుపూ ఓ అనుభవం
ప్రేమానురాగాల పరిమళం
పంచుకుందాం ప్రతిదినం
తీయని మమతల మకరందం





శ్రీకాకుళంలో ఆదివారం రాత్రి యువత కేరింత

సీఎం పర్యటనలో స్వల్పమార్పు

» 4న కంచిలిలో రద్దు.. ఇచ్ఛాపురంలో నిర్వహణ

(ఇచ్ఛాపురం/కంచిలి, డిసెంబరు 31)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో స్వల్ప మార్పు చోటుచేసుకుంది. ప్రభుత్వం - మిగతా 14లో





ఇచ్ఛాపురంలో సురంగిరాజా మైదానాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి, ఎమ్మెల్యే అశోక్, తదితరులు

విధులొకరివి.. పని ఒకరిది!

» అరసవల్లిలో అంతా మాయ
» ప్రైవేటు పూజలకే అర్చకుల ప్రాధాన్యం
» బయోమెట్రిక్ లేకపోవడమే అవకాశం

(అరసవల్లి)

అరసవల్లి సూర్య దేవాలయంలో అర్చకుల విధులు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. ప్రైవేటు పూజల్లో డబ్బు సంపాదించుకునే యత్నంలో ఆలయంలోని విధులకు డుమ్మా కొట్టి... వారి స్థానంలో ఇతరులను ఉంచి మరీ మాయ చేస్తున్నారు. ఇదేమని ప్రశ్నించే అధికారులు లేకపోవడం... అదే సమయంలో 'పెద్ద'ల ఆశీర్వాదం ఉండటంతో వారు ఆడింది ఆట... పాడింది పాటగా మారుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 14లో



అరసవల్లి : నవగ్రహ మండపం వద్ద విధుల్లో అనధికార అర్చకులు
























ANIL(Rajam)-8332875623 - GOPI(Palakonda)-7702707480





Y.apparao-9949607029

కిడ్నీ వ్యాధితో యువకుడు మృతి



మృతుడు ప్రసాద్ (ఫైల్ ఫొటో)

వజ్రపుకొత్తూరు, డిసెంబర్ 31: మండలం బైపల్లి గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి ఆదివారం ఉదయం మృతి చెందారు. వివరాలు ఇల్లా గ్రామానికి చెందిన కోనేరు ప్రసాద్(40) గత కొన్నిరోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. వ్యాధి నివారణ కోసం విశాఖపట్నం ఆసుపత్రిలో సంప్రదించినప్పటికీ ఫలితం లేకపోయిందని మృతుని అన్న కోనేరు కామేశ్వరరావు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. సాధారణ కుటుంబానికి చెందిన ప్రసాద్ మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయింది. ఈయన మృతి పట్ల రేషన్ డిపో డీలర్లు, స్థానిక గ్రామపెద్దలు సంతాపం ప్రకటించారు.

ఆటోను ఢీకొన్న వ్యాన్.. ముగ్గురికి గాయాలు



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మందస పోలీసులు

కొర్రాయిగేటు (హరిపురం) డిసెంబరు 31: మందస మండలం కొర్రాయిగేటు వద్ద జాతీయ రహదారిపై ఆటోను వెనుక వైపు నుంచి వచ్చి తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం బలంగా ఢీ కొనడంతో ఆటోలో ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం ఇలా.. పలాస మండలం జయరామచంద్రాపురం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు మందస మండలం పింపిడియాలో ఒక శుభకార్యానికి వెళ్లి ఆటోలో వస్తున్నారు. కొర్రాయిగేటు సమీపంలో అడ్డంగా వచ్చిన కుక్కను తప్పించబోయి ఆటోను పక్కకు తిప్పడంతో భోగాపురం నుంచి పలాస వస్తున్న తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న జి.పారమ్మ, బాలకృష్ణమ్మ, బారికమ్మ తీవ్రంగా గాయపడ్డారు. సమీపంలోని జాతీయ రహదారి రక్షణ వాహనం సిబ్బంది అక్కడకి చేరుకొని బాధితులకు 108లో పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై మందస పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

దోమాం(ఎచ్చెర్ల), డిసెంబరు 31: మండలంలోని దోమాం పంచాయతీ ఎస్ఎంపురంపేట గ్రామానికి చెందిన మెట్ట విశ్వనాథం శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మృతి చెందాడు. కేశవరావుపేట పంచాయతీ కింతలిమిల్లు జంక్షన్‌కు సమీపంలో బాబాయ్ హోటల్ వద్ద జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం కారు ఢీకొన్న ఘటనలో విశ్వనాథం తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. అతడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ వై.కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ సభను విజయవంతం చేయండి

రాష్ట్ర పదాధికారి సన్యాసిరాజు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకులు

డేఅండ్‌నైట్ జంక్షన్ , డిసెంబరు 31 : బీజేపీ శ్రీకాకుళం నియోజవర్గం, పోలింగ్‌బూత్ కమిటీల ఇన్‌చార్జీల సమావేశం ఆ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర పదాధికారి పాకలపాటి సన్యాసిరాజు మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లాలో పార్టీ అభివృద్ధికి, ఎన్నికల్లో విజయానికి కేంద్ర పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇందులో భాగంగా పోలింగ్‌బూత్ నాయకులతో జనవరి చివరి వారంలో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరరావు పాల్గొంటారని చెప్పారు. కార్యకర్తలు, నాయకులు అంకిత భావంతో పనిచేసి, రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పూడి తిరుపతిరావు, జిల్లా అధ్యక్షుడు కోటగిరి నారాయణరావు, సవ్వాన ఉమామహేశ్వరి, గొద్దు భాగ్యలక్ష్మి, జిల్లా విస్తారక్ నిగిరి నీలకంఠం, దుప్పల రవీంద్ర, అట్టాడ రవిబాబ్జీ, ఎస్.వెంకటేశ్వరరావు, కద్దాల ఈశ్వరమ్మ, పండి యోగేశ్వరరావు, నగర అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వరరావు, గార మండలాధ్యక్షుడు మైలపల్లి అప్పారావు, సంపతిరావు నాగేశ్వరరావు, రెడ్డి నారాయణరావు, అల్లు మల్లేశ్వరరావు, భానోజీరావు, సంపతిరావు రమణమూర్తి, గాంధీ, దయాసాగర్, సురేష్‌బాబు, చల్లా శ్రీదేవి, ఆర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానానికి స్థలం కేటాయించండి

సూదికొండకాలనీ(పలాస), డిసెంబర్ 31:సూదికొండకాలనీలో గల హరిజనవాడలో శ్మశానానికి స్థలం కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దున్న వాసుదేవ్ కోరారు. ఆదివారం ఆయన సూదికొండ కాలనీలో పర్యటించారు.





విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న సైనింగ్ స్టార్ సభ్యులు

క్విజ్ పోటీ విజేత చినడోకులపాడు

గరుడభద్ర(వజ్రపుకొత్తూరు),డిసెంబర్ 31:గరుడభద్రలో సైనింగ్ స్టార్ యూత్, ఉద్దానం విద్యా వేదిక ఆధ్వర్యంలో పలాస, వజ్రపుకొత్తూరు మండలాల ఆహ్వానితప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఆదివారం నిర్వహించిన క్విజ్‌పోటీల్లో చినడోకులపాడు పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. ద్వితీయ, తృతీయస్థానాల్లో మంచినీళ్లపేట, డోకులపాడు విద్యార్థులు నిలవగా ఉత్తమ పాఠశాలగా గరుడభద్ర విద్యార్థులు నిలిచారు. విజేతలకు సర్పంచ్ అర్లి సరోజిని, ఎంపీటీసీ సభ్యురాలు అర్లి సరస్వతి, ఉపసర్పంచ్ కొంచాడ మోహనరావు, యువజన సంఘ అధ్యక్షుడు గూడ ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ అర్లి వల్లభరావు, కోఆపరేటివ్ డైరెక్టర్ అర్లి దానేసు విజేతలకు బహుమతులు అందజేశారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులు



ఢిల్లీరావు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

హరిపురం, డిసెంబరు 31:ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావం, నిబద్ధతే గుర్తింపునిస్తాయని, ఉపాధ్యాయులే నేటి సమాజ నిర్దేశకులని హరిపురం హైస్కూల్ హెచ్‌ఎం నగిరి తారకేశ్వరరావు తెలిపారు. మందస మండలంలోని హరిపురం హైస్కూల్ సాంఘికశాస్త్రం ఉపాధ్యాయుడు ఇప్పిలి ఢిల్లీరావు ఆదివారం పదవీ విరమణ పురస్కరించుకొని సన్మానించారు. కార్యక్రమంలో సోంపేట, పలాస ఎంఈవోలు ఎస్.జొరాడు, కిష్ణప్రసాద్, సర్పంచ్ మేకల గౌరి, ఎంపీటీసీ పురుషోత్తం, ఎస్‌ఎంసీ ఛైర్మన్ సోమేశ్వర్రావు, ఉపాధ్యాయులు గుంట కోదండరావు, సంతోష్, గుంట కోదండరావు, కేశవరావు, భాస్కరరావు, ఎంవీరమణ, లక్ష్మి పాల్గొన్నారు.

రాజగోపాలరావు సేవలు ప్రశంసనీయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌతు శివాజీ

పలాస, డిసెంబర్ 31: పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసి పదవీవిరమణ చేసిన మెట్ట రాజగోపాలరావు సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. ఆదివారం రాజగోపాలరావు పదవీ విరమణ పురస్కరించుకొని కళాశాల ఆవరణలో అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీలు డాక్టర్ కణితి విశ్వనాథం, డాక్టర్ట్ కిల్లి కృపారాణి మాట్లాడుతూ గురువు అనే పదానికి నిజరూపం రాజగోపాలరావు అని, ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారన్నారు. రాజగోపాలరావు మాట్లాడుతూ అనేక వృత్తుల్లో ఉన్న వారికి ఉన్నతులుగా తయారుచేసే అవకాశం ఒక్క ఉపాధ్యాయుడికే ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ వజ్జ బాబూరావు, నారాయణదొర కళాశాల డైరెక్టర్ హనుమంతు వెంకట్రావు, ఆంధ్రాభవన్ స్పెషల్ కమిషనర్ మెట్ట రామారావు,డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు, హెచ్‌ఎం డి.రామారావు, హనుమంతు రామ్మోహన్‌దొర, కొండల మధుబాబు, రిటైర్డు సీఈవో సురంగి మోహనరావు, ఆర్‌ఐవో వరప్రసాద్, డీవీఈవో ఎంఎన్‌భట్టు పాల్గొన్నారు.

నేడు ఎర్రన్నాయుడు పార్కు ప్రారంభోత్సవం

టెక్కలి, డిసెంబరు 31 : టెక్కలిలో రూ. కోటిన్నరతో ఏర్పాటుచేసిన కింజరాపు ఎర్రన్నాయుడు పార్కును సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు ప్రారంభించనున్నారని టీడీపీ మండలాధ్యక్షుడు బగాది శేషగిరి తెలిపారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

సభలు సక్రమంగా నిర్వహించండి
డుమా పీడీ హనుమంతు కూర్మారావు

మందస/హరిపురం, డిసెంబర్ 31: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు సభల నిర్వహణ సక్రమంగా లేకపోతే కఠిన చర్యలు తప్పవని డుమా పీడీ, మందస మండల ప్రత్యేకాధికారి హనుమంతు కూర్మారావు హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం మందస మండల పరిషత్ సమావేశ భవనంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో జన్మభూమి నిర్వహణపై సమీక్షించారు. మంగళవారం నుంచి ప్రారంభమయ్యే జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జన్మభూమి సభలకు గైర్హాజరైన వారికి మెమోలు జారీచేయాలని అధికారులకు ఆదేశించారు. మండల స్థాయిలో పనిచేస్తున్న అధికారుల వైఫల్యం వల్లే కిందస్థాయి ఉద్యోగులకు గౌరవభావం లేకుండా విధులను విస్మరిస్తున్నారన్నారు.సమావేశంలో ఎంపీపీ దాసరి జయలక్ష్మి,ఎంపీడీవో పి.చంద్రకుమారి, తహసీల్దార్ పీవీ.శ్యామసుందరరావు, ఈవోపీఆర్‌డీ బి.రాజేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రాజేష్, ఇంజనీరింగ్ అధికారి బీవీ.రమణమూర్తి, ఎంఈవో శ్రీనివాసరావు,వెలుగు ఏపీఎం లలిత, ఉపాధి ఏపీవో శ్రీనివాస్, ఐటీడీఎస్ పీవో పి.రంగలక్ష్మి, ఆర్‌ఐ సునంద, డి.అమరనాథ్, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డుమాపీడీ కూర్మారావు

రేపటి నుంచి సభలు

మందస,డిసెంబర్31: మందస మండలంలో మంగళవారం నుంచి 11వతేదీ వరకు జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చంద్రకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం తాళ్లగురంటి, చీపి, బుడార్సింగి, భోగాపురం, 3న బెల్లుపటియా, హొన్నాళి, పొత్తంగి, సిరిపురం, 4న పిడిమందస, నర్సింగపురం, వీజీపురం, కుంటికోట, 5న మకరజోల, బాలిగాం, సరియాపల్లి, సువర్ణపురం, 6న లోహరిబంద, బేతాళపురం, దున్నవూరు, అంబుగాం, 7న నారాయణపురం, హరిపురం, రాంపురం, బహడాపల్లి, 8న బైరిసారంగపురం,పితాతొళి,సాబకోట, సిద్దిగాం, 9న కొండలోగాం, హంసరాలి, బొగాబంద, కొంకడాపుట్టి, 10న సొండిపూడి,జిల్లుండ, బిన్నలమదనాపురం, కొత్తపల్లి, 11నమందసలో సభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎస్టీ జాబితాలో చేర్పించండి

మత్స్యకారుల ఎస్టీ సాధన కమిటీ డిమాండ్

లేబర్‌కాలనీ(పలాస), డిసెంబర్ 31: ఎస్టీ జాబితాలో చేర్పించాలని మత్స్యకారుల ఎస్టీ సాధనకమిటీ డిమాండ్‌చేసింది. ఆదివారం పలాసలోని లేబర్‌కాలనీలో జరిగిన సమావేశంలో సాధన కమిటీ నాయకులు మాట్లాడుతూ అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్న మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్పిస్తే భవిష్యత్ తరాలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. ప్రస్తుతం విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయపరంగా వెనుకబాటుతనానికి గురికావలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జన్మభూమి కార్యక్రమాల్లో జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని, ఎంపీ, ఎమ్మెల్యేలను కలుసుకొని ఆవేదన వివరించాలని, రిలే నిహారదీక్షలు, రైలురోకో, రోడ్డురోకోలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశం తీర్మానించింది.కార్యక్రమంలో జిల్లా నాయకుడు మైలపల్లి లక్ష్ముడు, వైసీపీ కన్వీనర్ డాక్టర్ సీదిరి అప్పలరాజు, టి.లక్ష్మీనారాయణ, కొమర సింహాచలం, కోదండరావు, అంబటి ఆనందరావు, కొమర దేవరాజు, పల్లేటి రాజారావు, శాంతమూర్తి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఎస్టీ జాబితాలో చేర్పించాలని నినాదాలు చేస్తున్న మత్స్యకార సాధన కమిటీ నాయకులు



ఏపీటీఎఫ్ డైరీ, కాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ నేతలు

బదిలీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయండి

హరిపురం, డిసెంబరు 31:సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను వెంటనే పాఠశాలల నుంచి రిలీవ్ చేసి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని ఏపీటీఎఫ్ మండలాధ్యక్షుడు గవ్వ భీమారావు కోరారు. మందస మండలంలోని హరిపురం ఎంపీపీ స్కూల్ ఆవరణలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూపెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిదో తేదీన నిర్వహించే ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మందస మండల ఏపీటీఎఫ్-257 ఆధ్వర్యంలో 2018 డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరించారు.కార్యక్రమంలో సంఘనాయకులు కర్రి సుందరరావు,కరుణాకర్, వి.వరప్రసాద్, డి.రామారావు, బి.రామారావు, చంద్రశేఖర్, లోకనాథం, జె.శంకరరావు, పూర్ణచంద్రరావు, కె.ధనరాజు, వైపె నాయుడు, కె.చిరంజీవి, ఎం.శివకేశవరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శిష్టకరణ క్యాలెండర్ ఆవిష్కరణ

కాశీబుగ్గ(పలాస),డిసెంబర్ 31: స్థానిక బీఈటీ స్కూల్‌లో శిష్టకరణ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ ఆదివారం అధ్యక్షుడు డబ్బీరు భవానీశంకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబాటుతనానికి గురైన శిష్టకరణాలను కేంద్రప్రభుత్వం ఓబీసీ జాబితాలో చేర్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎన్‌వీ.రమణమూర్తి, బలివాడ నాగు, శివాజీపట్నాయక్, భాస్కరరావు, సదాశివుని ప్రసాదరావు, డబ్బీరు భువనేశ్వరరావు, మూర్తి, మధు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించి.. కల్వర్టు మరిచి

ఇదీ బిత్తరబంద గ్రామం వద్ద దుస్థితి

సాభకోట(హరిపురం), డిసెంబరు31: మందస మండలంలోని సాబకోట పంచాయతీ పరిధిలో గల బిత్తరబంద గిరిజనగ్రామ రహదారి గతఏడాది ఐటీడీఏ ఆధ్వర్యంలో రూ.ఎనిమిది లక్షల ఉపాధిహామీ నిధులతోనిర్మించారు. గ్రామానికి సమీపంలో కొండనీరు వచ్చే ప్రాంతంలో కల్వర్టులు నిర్మించాల్సి ఉంది. రోడ్డుమొత్తం నిర్మించి, కల్వర్టును ఏర్పాటుచేయలేదు.దీంతో వర్షాకాలంలో ఇక్కట్లు షరామామూలేనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై అధికారుల వద్ద మొరపెట్టుకున్నా.. కనీసం స్పందించడం లేదని గిరిజనులు వాపోతున్నారు. తూతూమంత్రంగా రోడ్డు పనులు చేపట్టి, వంతెనలు, కల్వర్టుల నిర్మించని దుస్థితి నెల కొందని పలువురు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.



బిత్తరబంద రోడ్డులో కల్వర్టు నిర్మించాల్సిన ప్రాంతం

పొంచిఉన్న ప్రమాదం

మహేంద్రతనయా నదిలో ఇన్‌ఫిల్ట్రేషన్ బావి వద్ద కోతకు గురైన వైనం

భోగాపురం(హరిపురం), డిసెంబరు31: మందస మండలంలోని మహేంద్రతనయానదిలో భోగాపురం నీటి పథకం ఇన్‌ఫిల్ట్రేషన్ బావి వద్ద ఇసుకు అక్రమరవాణా పుణ్యమాని నీటిప్రవాహం దారి మళ్లి మట్టి కోతకు గురైంది.1500 మందికి నీరందించే బావికి ప్రమాదం పొంచి ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కిందభాగంలో పునాదులు పైకివచ్చి రాళ్ల పేర్పు మధ్య ఖాళీలు కనిపిస్తుండడంతో మహేంద్రతనయాలో ప్రవహిస్తున్న నీరు నేరుగా బావిలోకి దిగుతోంది. దీంతో ఇసుక పేర్పులో ఇన్‌ఫిల్ట్రేషన్ కాకుండా నీరు నేరుగా వస్తుండడంతో భోగాపురం తదితర గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.దీంతో రానున్న వేసవిలో నీటి లభ్యతపై ప్రభావం పడుతుందని గ్రామస్థులు చెబుతు న్నారు. తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



కోతకు గురైన తాగునీటిపథకం బావి

ఎమ్మెల్యేను కలిసిన కమిషనర్



పలాస, డిసెంబర్ 31:పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీని మున్సిపల్ కమిషనర్ రమేష్‌నాయుడు ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.కమిషనర్‌గా బాధ్యత స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యేను కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందించారు.

పరీక్షించరు...పర్యవేక్షించరు

- ●ఆరుబయటే పశు వధ
- ●అడుగడుగునా నిబంధనలు బేఖాతర్
- ●చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

పలాస,డిసెంబర్31::జంటపట్టణాల్లో అనుమతి లేకుండా కబేళాలు నిర్వహిస్తుండడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పాటు ముందుగా వైద్యాధికారుతో పరీక్షించి మేకలు, గొర్రెలను కబేళాకు పంపించాల్సిఉన్నా ఇక్కడ మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారు. మాంసం విక్రయాలకు సంబంధించిన నిబంధనలు అడుగడుగునా బేఖాతర్ చేస్తున్నారు. దీంతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడిందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం, మార్కెట్‌లోనే బహిరంగంగానే ఆరుబయట పశువులను వధించి మాంసం విక్రయిస్తున్నారు. తొలుత ఆరోగ్య పరీక్ష చేయాల్సిఉంది. అయితే పురపాలకసంఘంలో సిబ్బంది, వైద్యులు లేకపోవడంతో పరీక్షిం చకుండానే వధిస్తున్నారు.

ప్రజారోగ్యాన్ని ఫణంగా పెట్టి...

జంటపట్టణాల్లో ఆది, మంగళ, బుధ, శుక్రవారాల్లో 500 వరకు మేకలను వధిస్తున్నారు. ఇందులో మృతి చెందినవి, జబ్బుతో బాధపడేవి, కొద్దిరోజుల్లో మృతి చెందుతాయనేవి కూడా ఉంటున్నాయి. అయితే వీటిని కూడా నిర్జీవ ప్రదేశానికి తీసుకెళ్లి మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, పశువైద్యాధికారుల సమక్షంలో వధించాలి.కానీ కొన్ని మేకలు ఎవరూ చూడకుండా వేకువజామున, లేదా ముందురోజు వధించి వాటిని ఫ్రీజ్‌లోపెడుతున్నారు.ప్రజారోగ్యాన్ని ఫణంగా పెట్టి, వ్యాపారదృక్పదంతో పశువులను వధించేందుకు చర్యలు తీసుకుంటుండడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. పశువులు వధించేందుకు గతంలో మున్సిపాల్టీ డంపింగ్ యార్డులో కొంతభాగాన్ని కేటాయించారు. దూరంగా ఉందని మాంసం విక్రేతలు జంటపట్టణాల్లోనే వధిస్తున్నారు. పలాస సీతమ్మతల్లి మార్కెట్‌లో జంతువులను వధించడం వల్లదుర్వాసన వెలువడుతోందని, జబ్బుతో ఉన్న పశువులను సైతం వధించి, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని పలువురు వాపోతున్నారు.

అనుమతిలేకుండా...

జంటపట్టణాల్లో సీతమ్మతల్లి మార్కెట్, కాశీబుగ్గ బస్టాండు, రైల్వేకాలనీ, ఆసుపత్రిజంక్షన్, ఎల్‌సీగేటు,టెలీకాం, ఎంపీడీవోకార్యాలయం రోడ్డులో జంతువధశాలలు ఉన్నాయి. వీటికిఎటువంటి అనుమతులు లేకపోవడం విశేషం.



సీతమ్మతల్లి మార్కెట్‌నే కబేళాగా మార్చుకుని మాంసం విక్రయిస్తున్న వ్యాపారులు

ఇవీ నిబంధనలు:● మున్సిపాల్టీలో జంతువధ శాలలకు ప్రత్యేకంగా బడ్జెట్‌లో కేటాయించి, వేలంపాట ద్వారా ఖరారుచేయాల్సి ఉంది. ●ఇందు కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించి అక్కడే పశువులను ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన తర్వాతే వాట్ని విక్రయశాలకు తరలించాలి.● పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లో నిబంధనలకు విరుద్ధంగా కబేళాలు నిర్వహిస్తున్నారు.

అధికారులే స్పందించాలి



బహిరంగంగా పశువులు వధించడం, అనారోగ్యంతో ఉన్న, మృత పశువులను విక్రయించడం ప్రజలతో చెలగాటం ఆడడమే. దీనిపై అధికారులే స్పందించి చర్యలు తీసుకోవాల్సిఉంది. ప్రత్యేకంగా జంతువధ శాల నిర్మించి అక్కడ తగినంతగా సిబ్బందిని నియమిస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు.

-ఎల్‌వీ చలం,
రాష్ట్ర వినియోగదారుల సంఘం నాయకుడు

ఆరోగ్యంగా ఉన్న పశువులనే..



ఆరోగ్యంగా ఉన్న పశువుల మాంసాన్నే విక్రయించాలి. కబేళాకు తరలించిన తర్వాత వైద్యుల సమక్షంలో పరీక్షలు చేయించాలి.అనంతరం చర్మం తీసిన తరువాత మున్సిపల్ సిబ్బంది సీలు వేసినవే అమ్మకానికి పెట్టుకోవాలి. ఇక్కడ మాత్రం ఆ విధంగా జరగడం లేదు. మున్సిపాలిటీలో ప్రత్యేక సిబ్బందిని నియమించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

-డాక్టర్ చంద్రశేఖర్,
పశువైద్యాధికారి, చిన్నబడాం



సమాజంలో రోజూఎన్నో సమస్యలు కనిపిస్తున్నావాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారు ల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటోతీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9440543464 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.



మాట్లాడుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘ ప్రధానకార్యదర్శి దొరబాబు

టైమ్‌స్కేల్‌ను అమలు చేయండి

పలాస, డిసెంబర్31:కాంట్రాక్టు అధ్యాపకులకు కనీస టైమ్‌స్కేల్‌ను అమలుచేయాలని అధ్యాపకుల సంఘ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్.దొరబాబు డిమాండ్‌చేశారు. ఆదివారం ఆయన పలాసలో విలేఖరులతో మాట్లాడుతూ రెగ్యులర్ అధ్యాపకుల మాదిరిగా రిటైర్‌మెంట్ వయస్సు 60ఏళ్లకు పెంచాలని డిమాండ్‌చేశారు. 27 సీఎల్ ఉండేవిధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు హనుమంతు రామ్మోహన్‌దొర, సహకార్యదర్శి కేఆర్‌ఎన్ ఠాగూర్, మీడియా ఇన్‌చార్జి రాంప్రసాద్, భారతి, కొండల మధుబాబు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ నిర్వాసితులను ఆదుకోండి

పలాస,డిసెంబర్31: మున్సిపాల్టీ పరిధిలో గల ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ఇళ్లు, దుకాణాలను కోల్పోతున్న నిర్వాసితులను ఆదుకోవాలని బాధితులు కె.లొడ్డకేశ్వరపండా, యు.చలపతిరావు, రవిప్రసాద్, ఎస్.బాబూరావు, మనోజ్‌కుమార్‌పండా, ప్రసాద్‌పండా, రామకృష్ణ ఆదివారం ఎమ్మెల్యే గౌతు శివాజీకి వినతిపత్రం అందజేశారు.ఇళ్లు కోల్పోతున్న వారికి వేరే చోట గృహాలు, దుకాణాలు కేటాయించాలని కోరారు. ఈ విషయంపై అధికారులతో చర్చిస్తానని ఎమ్మెల్యే శివాజీ తెలిపారు.

పలాసలో సినిమాలు

- హరిశంకర్-ఎంసీఏ
- రవిశంకర్-ఒక్కక్షణం
- భాస్కరరామ- ఇంద్రసేన
- శ్రీవెంకటేశ్వర- హలో
- అన్నపూర్ణ- 2 కంట్రీస్

మందస

- మహేంద్ర- ఎంసీఏ

ఒడిశా

వ్యవసాయ సదస్సులో ఒడిశా వాసులు

పర్లాకిమిడి, డిసెంబర్ 31:ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో ఆదివారం జరిగిన పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం సదస్సుకు పర్లాకిమిడి నియోజకవర్గానికి చెందిన స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు, హెరిటేజ్ సంస్థల ఛైర్మన్ తిరుపతి పాణిగ్రాహి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ ప్రత్యేక ఆహ్వానంపై ఆ కార్యక్రమానికి హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వ్యవసాయ కార్యక్రమాలపై ఆయన వివరించారు. గజపతి జిల్లాలో కాశీనగర్ ప్రాంతం నుంచి పదిమంది రైతులను పంపించామని, వారు ఆ సదస్సులో పలు మెళకువలను తెలుసుకుంటారని తెలిపారు.


చంద్రబాబుతో మాట్లాడుతున్న తిరుపతిపాణిగ్రాహి

రాంగోపాలరావు ఆశయ సాధనకు కృషి

మోటారు కార్మిక సంఘ నాయకుడు పిన్నింటి కృష్ణ

పర్లాకిమిడి, డిసెంబర్ 31: కార్మిక సంఘ నాయకుడు రాంగోపాలరావు ఆశయ సాధనకు కృషిచేయాలని మోటారు కార్మిక సంఘ నాయకుడు పిన్నింటి కృష్ణ పిలుపునిచ్చారు. పర్లాకిమిడిలోని నవజీవన ఆశ్రమంలో కార్మికనాయకుడు ఎల్.రాంగోపాలరావు వర్ధంతి ఆదివారం నిర్వహించారు. పిన్నింటి కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురుసంఘ నాయకులు, రాంగోపాలరావు కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిన్నా, ఆయన కుమారుడు ఎల్.సంజయ్, అమూల్య, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.


రామ్‌గోపాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పరిసరాల శుభ్రతపై దృష్టిసారించండి

పర్లాకిమిడి, డిసెంబర్ 31:పర్లాకిమిడిలోని కూడళ్లలో పరిసరాల శుభ్రతపై దృష్టిసారించాలని పురపాలక సంఘ కార్యనిర్వాహక అధికారి ఏకే రౌత్ ఆదివారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2018లో 441 గ్రామాల్లో స్వచ్ఛత, పరిశుభ్రత పరిశీలిస్తుందన్నారు. పట్టణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది మొదటి పదిస్థానాల్లో ఉండేలా కృషి చేయాలని కోరారు.

రాణిపేటలో వరి కుప్ప దగ్ధం

పర్లాకిమిడి, డిసెంబర్ 31:గజపతి జిల్లా కాశీనగర్ సమితి రాణిపేట సమీపంలో పొలంలో వరిచేను కుప్ప ఆదివారం దగ్ధమైంది. తక్షణమే పర్లాకిమిడి నుంచి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలు అదుపుచేశారు.వరికుప్ప దగ్ధంకావడంతో రైతు సూర్యనారాయణ లబోదిబోమంటున్నాడు. తనను ఆదుకోవాలని సమితి అధ్యక్షుడు సీహెచ్.సింహాద్రిని బాధితుడు కోరాడు.

వంతెన నిర్మాణానికి చంద్రబాబుకు లేఖ

పర్లాకిమిడి, డిసెంబర్ 31: ఆంధ్రప్రదేశ్‌లోని మెళియాపుట్టి మండలం వద్దగల మహేంద్రతనయ నదిపై వంతెన నిర్మాణానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేఖ రాసినట్లు ఎమ్మెల్యే కె.సూర్యారావు తెలిపారు. వంతెన నిర్వహణపై పాతపట్నం ఎమ్మెల్యే కె.వెంకటరమణ, ఎమ్మెల్సీ విజయరామరాజులను కలిసివివరించినట్లు చెప్పారు.ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ను కలిపే వంతెన బలహీనపడిందని, ఈ మార్గం గుండా పర్లాకిమిడి నుంచి బరంపురం, భువనేశ్వర్, ఆంధ్రప్రదేశ్‌లోని పలు పట్టణాలకు రాకపోకలు సాగిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో వంతెన కూలితే రాకపోకలకు అవస్థలు తప్పదని వివరించారు.

ముగిసిన బైక్ రేస్

పర్లాకిమిడి, డిసెంబర్ 31:స్థానిక సెంచూరియన్ యూనివర్శిటీలో మూడురోజులుగా నేషనల్ సోలార్ -2017 పేరుతో జరిగిన విద్యుత్ మోటారు బైక్ రేస్ ముగిసింది. ఈ పోటీల్లో సెంచూరియన్ జట్టు గెలుపొందిన విషయం విదితమే. కాగా ఈ సందర్భంగా బైక్ రైడర్ మనోజ్‌ను అధ్యాపకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి హరబందు పండా, రిజిస్ట్రర్ అనితాపాత్రో, డిప్యూటీ రిజిస్టర్ దుర్గాపాఢి, బీపీ మిశ్రా పాల్గొన్నారు.


బైక్‌రైస్‌లో విజేతగా నిలిచిన సెంచూరియన్ జట్టు


నృత్యాలు ప్రదర్శిస్తున్న యువత

ఘనంగా చొయితి ఉత్సవాలు

రాయగడ: రాయగడ జిల్లాలో ఐదురోజులపాటు జరిగిన చొయితిఉత్సవాలు శనివారం అర్ధరాత్రి ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా దేశంలోని వివిధప్రాంతాలు, నేపాల్‌నుంచి వచ్చిన కళాకారుల ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ముగింపు వేడుకలకు ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి రమేష్ మరియు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు-2018 HAPPY NEW YEAR-2018















జనవరి JANUARY

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

ఫిబ్రవరి FEBRUARY

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28			

మార్చి MARCH

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

ఏప్రిల్ APRIL

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30					

మే MAY

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
		1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31		

జూన్ JUNE

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

జూలై JULY

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

ఆగస్టు AUGUST

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	

సెప్టెంబరు SEPTEMBER

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
30						1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

అక్టోబరు OCTOBER

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

నవంబరు NOVEMBER

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	

డిసెంబర్ DECEMBER

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
30	31					1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29















జిల్లాస్థాయి క్రికెట్ విజేత కొర్లాం

నరసన్నపేట, డిసెంబర్ 31: క్రీడలపై మరింత ఆసక్తి పెంచుకోవాలని రాక్‌స్టార్ క్రికెట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కోరాడ చంద్రభూషణగుప్త అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో కొర్లాం విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో చల్లవానిపేట జట్టుపై విజయం సాధించింది. కొర్లాం జట్టు నిర్ణీత ఓవర్‌లో 69 పరుగులు సాధించగా తర్వాత బ్యాటింగ్ చేసిన చల్లవానిపేట 56 పరుగులకు ఆలౌటయ్యింది. ఈసందర్భంగా చంద్రభూషణ గుప్త మాట్లాడుతూ, క్రీడాల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురవాలని కోరారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చీపురు కృష్ణమూర్తి, అసోసియేషన్ అధ్యక్షుడు ఇట్రాజు చంద్రశేఖర్, రాము, సుగుణ, పీఈటీ గోపి, తదితరులు పాల్గొన్నారు.



ట్రోఫీతో కొర్లాం జట్టు

సమాజసేవకు పునరంకితం కావాలి

- కళింగ సంక్షేమానికి ఐక్యతే ప్రధానం
- డైరీ ఆవిష్కరణలో ప్రభుత్వవిప్ కూన రవికుమార్

డేఅండ్‌నైట్ జంక్షన్ , డిసెంబర్ 31 : సామాజిక వర్గాలు సమాజ సేవకు పునరంకితం కావాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. కళింగసంక్షేమ సంఘం అధ్యక్షుడు బుడుమూరు శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కళింగభవన్‌లో 2018 డైరీని విప్ రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధినిర్వహణకు మించిన దేశసేవ లేదన్నారు. అందరి అధికారులను ప్రజాసేవలో భాగస్వాములను చేసి ప్రజల మన్నలు పొందగలిగానన్నారు. కులాలతో కూడిన సమాజంలో వ్యక్తులకు కుల గుర్తింపు అవసరమన్నారు. కళింగ సామాజిక వర్గంతో పాటు ఇతర సామాజిక వర్గాలతో సయోద్యగా ఉండాలన్నారు. అలాగే, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ మంత్రి, వైసీపీ నేత తమ్మినేని సీతారాం మాట్లాడుతూ, సామాజిక స్పృహ, సేవా తత్పరత వంటి ఎన్నో సద్గుణాల సమాహారం కళింగ సామాజిక వర్గమన్నారు. సామాజిక, రాజకీయంగా మరింత పురోగాభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, మజ్జిశారద, హనుమంతు కృష్ణారావు మాట్లాడుతూ, కళింగ సామాజిక వర్గం ఐక్యమత్యం గా ఉంటూ వ్యూహాత్మక ఆలోచనలతో ముందు కు వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు చౌదరి సతీష్, సంఘ కార్యదర్శి మెట్ట అన్నాజీబట్లు , కోశాధికారి సత్యనారాయణ, బ్లూక్రాస్ డాక్టర్ పి.సూర్యం, డా. దామోదరరావు, డా.మెట్ట వెంకటేశ్వరులు, తదితరులు పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న కళింగ సామాజికవర్గ నేతలు

ఇక స్వర్ణయుగమే

- జిల్లాకు 2018 సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ఏడాది
- బావనపాడు పోర్టు అదానికే: సీఎం నిన్నే తాజా నిర్ణయం
- వంశధార, ఆఫ్‌షోర్, అనుసంధానం, కలెక్టరేట్, స్టేడియం ఈ ఏడాదే పూర్తి : మంత్రి అచ్చెన్న



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి,శ్రీకాకుళం)

2018 జిల్లాకు స్వర్ణయుగం కానుంది. చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజుగా మారనుంది. మంత్రిగా ఈ నాలుగేళ్లలో అత్యంత ఆనందం ఇచ్చిన ఏడాది ఏదైనా ఉందంటే అది 2017. తరతరాలుగా జిల్లాను వేధిస్తోన్న ఎన్నో పనులను, ప్రాజెక్టులను గతేడాది సాధించుకున్నాం. వాటి ఫలితాలు ఈ కొత్త ఏడాదిలో వంశధార ప్రాజెక్టు పూర్తి, ఆఫ్‌షోర్, నదుల అనుసంధానం, కొత్త కలెక్టరేట్, కోడి రామ్మూర్తి స్టేడియం రూపంలో వస్తున్నాయి. ఇవన్నీ ఈ ఏడాదిలోనే పూర్తవబోతున్నాయి. జిల్లాకు ఇంకో తీపి కబురు సీఎం అందించారు. బావనపాడు పోర్టును అదానీకి అప్ప గిస్తూ సంతకం చేశారు. ఇచ్ఛాపురం వరకు వంశధార నదీ జలాలు తీసుకు వెళ్లడం, బావనపాడు పోర్టు నిర్మాణం, నేరడి బ్యారేజీకి టెండర్లు పిలవడం 2018 కొత్త లక్ష్యాలుగా నిర్దేశించుకున్నా. నా నియోజకవర్గంలో రహదారుల విస్తరణకు సహకరించిన ప్రజల కాళ్లకు దండంపెడుతున్నా"నని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కొత్త ఏడాది కొత్త లక్ష్యాలపై ఆయన్ను 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ చేసింది. ఆ వివరాలివే..

జిల్లాకు 2017 వరాల ఏడాది...

ముందుగా జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరి ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నా. జిల్లాకు.. వ్యక్తి గతంగా నాకు 2017 ఏడాది మరిచిపోలేని సంవత్సరం. గడచిన ఏడాదిలో జిల్లాకు సంబంధించిన అనేక పెండింగ్ పనులు సాధించుకోగలిగాం. ప్రతిపక్షాలు ఎగతాళి చేసిన వాటిని సగర్వంగా సాధించుకున్నాం. వంశధార ప్రాజెక్టుకు అడ్డంగా ఉన్న నిర్వాసితుల సమస్య పరిష్కారానికి రూ.421కోట్ల పరిహారం విడుదల చేయించాం. కలగా మారిన ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌కు రూ.466 కోట్లు మంజూరయ్యాయి. వంశధార-నాగావళి నదుల అనుసంధానానికి రూ.90కోట్లు వచ్చాయి. కొత్త కలెక్టరేట్ నిర్మాణానికి రూ.100 కోట్లు సాధించుకున్నాం. రూ.1005 కోట్లతో నాగావళి, వంశధార కరకట్టల పనులకు టెండర్లు సిద్ధం చేశాం. ఎడారిగా ఉన్న టెక్కలి నియోజకవర్గంలో రూ.36 కోట్లతో మదనగోపాల సాగరం ఎత్తిపోతల పథకం సాకారం చేసుకున్నాం. రూ.175కోట్లతో బొంతు ఎత్తిపోతల పథకం తెచ్చుకున్నాం. సకాలంలో చిన్నశాన ఎత్తిపోతల పథకం పూర్తిచేసి ప్రధాని దృష్టికి వెళ్లేలా చేశాం. ట్రిపుల్ ఐటీ కూడా సీఎంతో మాట్లాడి జిల్లాకు కేటాయించుకున్నాం. టెక్కలి నియోజవర్గంలో కొత్త రహదారులు, విస్తరణ విస్తృతంగా చేపట్టాం.

ఆ ఆనందం అంతులేనిది..

వంశధార ప్రాజెక్టు. నదుల అనుసంధానం. ఈరెండు జిల్లాకు సాకారం అవుతాయంటే అంతా నవ్వారు. ప్రతిపక్షాలు హేళన చేశాయి. కాని దీన్ని ఎంతో శ్రద్ధతో, ఓపికతో పరిష్కరించుకుని నిధులు తెచ్చుకున్నాం. 2017 డిసెంబరు 31 సాయంత్రం వంశధార ప్రాజెక్టు కల సాకారంలో కీలక అడుగు వేసిన రోజు. నా కల, ఎర్రన్నాయుడు కల అయిన వంశధార రెండో దశకు సంబంధించి ప్రధాన విజయం సాధించిన క్షణాలు. హిరమండలంలో కొంచెం పూర్తికావలసి ఉన్న ఇళ్లను కూడా ఖాళీ చేయించి ప్రాజెక్టు ఆధీనంలోకి మొత్తం భూమిని ఆదివారం నాటికి తీసుకువచ్చాం.

సీఎం నిన్నే సంతకం చేశారు..

బావనపాడు పోర్టు వస్తే జిల్లాకు మరో కలికితురాయిగా మారుతుంది. వెనుకబాటు తనాన్ని తరిమివేసి పారిశ్రామికంగా, ఉపాధిపరంగా ఇది ఎన్నో మార్పులు తీసుకువస్తుం ది. అటువంటి పోర్టుకు ఎట్టకేలకు సీఎం చంద్రబాబు పచ్చజెండా నిన్నే ఊపారు. ఈ ఓడరేవును అదానీ కంపెనీకి ఇస్తూ సంతకం చేశారు. రానున్న ఫిబ్రవరిలో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సులో అదానీతో రాష్ట్రప్రభుత్వం ఎంవోయు కుదుర్చుకోబోతోంది. అప్పటినుంచి భూసేకరణ వేగవంతం చేసి ఓడరేవు నిర్మాణం పూర్తికావడానికి ప్రయత్నం చేస్తాం.

సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిందే..

ఈ కొత్త ఏడాది జిల్లాను సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిందే. తలరాతను మార్చివేసి చరిత్రగతిని తిరగరాసే రోజులు ఈ ఏడాదే సాకారం కాబోతున్నాయి. కీలకదశలో ఉన్న వంశధార ప్రాజెక్టు మార్చిలో పూర్తయిపోతుంది. లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టుకు నీరందిస్తుంది. పలాస, సోంపేట ప్రాంతాలను బంగారం మయం చేసే ఆఫోషర్ ప్రాజెక్టు ఈ ఏడాదిలోనే పూర్తికాబోతోంది. కొత్త కలెక్టరేట్ కూడా నిర్మాణం పూర్తిచేసుకోబోతోంది. ఈ ఏడాది డిసెంబరు 31లోగా సీఎంను తీసుకువచ్చి దీనికి ప్రారంభోత్సవం చేయిస్తాం. అడిగిన వెంటనే నిధులిచ్చి జిల్లా అభివృద్ధిలో కీలకంగా మారిన సీఎం చంద్రబాబుకు ఈ జిల్లా ఎంతో రుణపడి ఉంది.

ఆ మూడే నా కొత్త లక్ష్యాలు ..

వంశధార జలాలను హిరమండలం నుంచి ఇచ్ఛాపురం వరకు తీసుకువెళ్లాలనేది సీఎం చంద్రబాబు కల. దీనికి ఇప్పటికే డీపీఆర్ తయారీకి రూ.2కోట్లు మంజూరయ్యాయి. అయితే దీన్ని మేధావులు, నిపుణుల సాయంతో కార్యాచరణ పూర్తిచేయించి హైలెవెల్ కాలువను సాకారం చేయాలని నా లక్ష్యం. బావనపాడు పోర్టును ఎలాగూ అదానికే ఇచ్చారు. ఈ నేపథ్యంలో దాన్ని కూడా పూర్తిచేయాలని లక్ష్యం విధించుకున్నా. ఇది జరిగితే జిల్లాకు నేను,సీఎం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చినట్లవుతాయి. అలాగే కాట్రగడ్డ వద్ద వంశధారకు సంబంధించి నేరడి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి టెండర్ల దశ అయినా పూర్తి చేయించాలని కొత్త ఏడాది లక్ష్యంగా నిర్ణయించుకున్నా.

చేతులెత్తి దండం పెడుతున్నా...

టెక్కలి నియోజకవర్గ ప్రజలకు చేతులు ఎత్తి దండం పెడుతున్నా. ఎక్కడైనా కొత్త రహదారుల నిర్మాణం, ఉన్నవి విస్తరణ చేస్తే రకరకాల సమస్యలు వస్తాయి. కాని ఇక్కడ ప్రజలు సహకరించారు. అడుగడుగునా పనులు జరగడానికి ముందుకు వచ్చారు. అందుకే వీరి రుణం తీర్చుకోలేనిది. నియోజకవర్గంలోని నాలుగు మండల కేంద్రాల్లో రహదారులను బాగా అభివృద్ధి చేసినందుకు గర్వంగా ఉంది. జిల్లాలో చాలా అభివృద్ధిని గతేడాది సాధించాం. అందుకు జిల్లా మంత్రి కళా వెంకటరావు, ఎమ్మెల్యేలు, విప్ బాగా సహకరించారు. జిల్లాకు పరిశ్రమలు లేవనే లోటుంది. అందుకే నరసన్నపేటలో 160 ఎకరాల్లో చిన్నచిన్న పరిశ్రమలు వచ్చేలా చేస్తాం.



వంశధారను జాతికి అంకితం చేస్తాం

-ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం , ఆంధ్రజ్యోతి : వెనుకబడిన ప్రాంతంగా పేరొందిన జిల్లాను అభివృద్ధి చేసేందుకు జిల్లాలో ఉన్న శక్తులన్నింటినీ వెలికితీశాం. ఇందుకు '2017లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వంశధార ప్రాజెక్టుకు నిర్వాసితులు సహకరించారు. ప్రభుత్వ లక్ష్యాలను ఇదే స్ఫూర్తితో 2018లో కూడా కొనసాగిస్తాం. 2017లో ఉద్దానంలో కిడ్నీ రోగుల సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావించా. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుకు సాహసించి ప్రైవేట్ బిలు కోసం దరఖాస్తు చేశా.

ఈ నాలుగేళ్లలో రూ. 23 కోట్లు ఎంపీ ల్యాడ్స్ నిధులు ఖర్చు చేశా. గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించాం. జిల్లాలో 140 బస్సు షెల్టర్‌లు, శ్మశాన వాటికలకు నిధులు కేటాయించా. గ్రంథాలయాల ఆధునికీకరణకు రూ.20లక్షలు, శాలిహుండం అభివృద్ధికిగాను రూ.1.25కోట్లు కేటాయించాం. ప్రతి గ్రామానికి ఎమ్పీల్యాడ్స్‌తో పనులు చేయించాం. ఆఫ్‌షోర్ రిజర్వాయర్, వంశధార-నాగావళి కరకట్టల నిర్మాణం, నేరేడి బ్యారేజి పూర్తిచేస్తాం. పొం దూరులో రూ. 1.2కోట్లతో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పా టుకు నిధులు మంజూరుచేశాం.

ఆముదాలవలసలో చక్కెర కర్మాగారం లేదా యువతకు ఉపాధి కల్పించే ఇతర పరిశ్రమ లేవైనా స్థాపించడం లక్ష్యంగా 2018లో పని చేస్తా. పలాసలో రైతులకు సాంకేతిక సలహాల కోసం కృషివిజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభిస్తున్నాం. బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో కొత్తగా 25 టవర్లను నిర్మించి అంతటా నెట్‌వర్క్‌ను పెంచేలా చర్యలు తీసుకున్నా.

2018లో ప్రాజెక్టుల ఆధునికీకరణ

మంత్రి కళావెంకటరావు



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి,శ్రీకాకుళం)

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. జిల్లాను కూడా ఈ ఏడాది మరింత అభివృద్ధి బాట పట్టించడానికి శాయశక్తులా కృషి చేస్తా. జిల్లాలో కీలక పనుల పూర్తి, పార్టీపరంగాను ఈ కొత్త ఏడాది చాలా కీలకం కానుంది. 2017లో కొవ్వాడ ప్రాజెక్టు విషయంలో చాలా వరకు నిర్వాసితులకు న్యాయం చేశాం. జిల్లాకు కలగా మారిన ట్రిపుల్ ఐటీని సాధించుకున్నాం. అయితే వీటిని ఒక రూపునకు తీసుకురాలసిన బాధ్యత కొత్త ఏడాదిలో చాలా ఉంది. కొవ్వాడకు సంబంధించి నిర్వాసితులకు పునరావాస కాలనీలో ఆరు వేల ఇళ్లు నిర్మిస్తున్నాం. ట్రిపుల్ ఐటీకి వచ్చే సరికి ఫిబ్రవరిలో విద్యార్థులను తీసుకురావాలని ఆలోచిస్తున్నాం. రూ.88కోట్లతో ఇప్పటికే భవనాల నిర్మాణానికి టెండర్లు కూడా పిలిచాం. అలాగే తోటపల్లి ప్రాజెక్టుకు సంబంధించి చివరి భూముల వరకు నీరివ్వాలనేది కొత్త ఏడాది సంకల్పంగా పెట్టుకున్నా. అలాగే తోటపల్లి పాత ఆయకట్టుకు సంబంధించి ఆధునికీకరణకు సంబంధించి రూ.240 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వం వద్ద అనుమతుల కోసం వేచిచూస్తు న్నాయి. వీటిని ఈ ఏడాది సాధిస్తా.

అలాగే నారాయణపురం ఆధునికీకరణ కూడా ఈ ఏడాది చేసి తీరుతాం. రణస్థలంలో 30 పడకల ఆస్పత్రిని రూ.3కోట్లతో నిర్మించాం. త్వరలో దీన్ని ప్రారంభిస్తాం. అలాగే జిల్లాలో మిగతా ప్రాజెక్టు లను వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం. వంశధార జలాలను ఇచ్ఛాపురం వరకు తీసుకు వెళ్లే ప్రక్రియను ముమ్మరం చేస్తాం.

కొత్త ఏడాది సిక్కోలుకు మరింత శోభ

కలెక్టర్ ధనంజయరెడ్డి

- ఈ ఏడాది రూ.550 కోట్లతో నేరేడి బ్యారేజీ పూర్తికి సన్నాహాలు
- ఆదిత్యుని ఆలయంలో త్వరలో మాస్టర్‌ప్లాన్ అమలు



శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి : జిల్లాలో 2017లో ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలను చేపట్టాం. నిర్వాసితుల త్యాగఫలితం వల్లనే ఈ ఏడాది వంశధార ప్రాజెక్టు విషయంలో అభివృద్ధికి అడుగులు పడ్డాయి. రూ.550 కోట్లతో నేరేడి బ్యారేజీని ఈఏడాది పూర్తిచేస్తాం. వంశధార, నాగావళి కర కట్టల నిర్మాణానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నాం. పాత సంవత్సరంలో అనేక కీలక పనుల్లో వేగంపెంచాం. ఇప్పుడు వాటి ఫలాలు 2018లో రాబోతున్నాయి. ఒకరకంగా గత ఏడాది చేపట్టిన జలవనరుల ప్రాజెక్టులు ఈ ఏడాది పూర్తవుతాయి. కొత్త సంవత్సరం జిల్లా కలెక్టర్‌గా నేను ఆనందించే సమయం. కొవ్వాడ అణు విద్యుత్ ప్రాజెక్టు నిర్వాసితులకు 2018లో కాలనీల నిర్మాణం పూర్తిచేస్తాం. రాష్ట్రంలోనే ఉపాధి హామీ పథకం అమలులో శ్రీకాకుళం జిల్లా అగ్రస్థానంలో ఉంది. అలాగే సీఎం ఆదేశించినట్లుగా అరసవల్లి ఆదిత్యుని ఆలయంలో త్వరలో మాస్టర్‌ప్లాన్‌ను అమలు చేస్తున్నాం. రూ. 1.5కోట్లతో పొందూరులో ఖాదీ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని నెలకొల్పుతాం. రూ.23 కోట్లతో కేఆర్ స్టేడియం పునర్నిర్మాణం జరుగుతుంది. వచ్చే ఏడాదికి క్రీడాకారులు ఎంచక్కా దీన్ని వినియోగించుకోవచ్చు. కొత్త ఏడాది నుంచి జిల్లాలో ఇంటింటికి మంచినీటిని సమగ్రంగా అందించే బృహత్తర కార్యక్రమాన్ని పక్కగా అమలుచేస్తాం. ఇప్పటికే జిల్లా అంతటికి తాగునీరు అందించేందుకు రూ.1592 కోట్లతో సమగ్ర ప్రణాళికలు రూపొందించాం. సీఎం ఆదేశాల మేరకు తెట్టంగిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత కొత్త ఏడాదిలో అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

ప్రమాదాల నివారణే లక్ష్యం

ఎస్పీ త్రివిక్రమవర్మ



శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి : జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించగలిగాం. రాష్ట్ర రహదారులపైనే ప్రమాదాలు సంభవిస్తున్నాయి. 'రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లాలో కమ్యూ నిటీ పోలిసింగ్ సిస్టమ్ బాగుందని కితాబు అందింది. ఈ విధానాన్ని ఇంతటితో వదిలేయకుండా మరింత బలోపేతం చేస్తాం. కమ్యూనిటీ పోలీసింగ్‌లో చేరుతున్న అభ్యర్థుల అవసరాలను కూడా తీరుస్తాం. గ్రూప్స్ వంటి పోటీపరీక్షలకు సిద్ధమైతే అవసరమైన మౌలిక సహకారాన్ని కల్పిస్తాం. ప్రమాదాల నివారణలో శ్రీకాకుళం ఇటీవలే ముందంజలో ఉంది. 2017లో ఏకంగా జాతీయ రహదారిపైనే ప్రమాదాల నివారణ లక్ష్యంగా పనిచేశాం. దీంతో ప్రమాదాలను నివారించగలిగాం. ప్రస్తుతం రాష్ట్ర హైవే పైనా అదే స్థాయిలో పెట్రోలింగ్ నిర్వహించి పూర్తిగా ప్రమాద రహిత జిల్లాగా మార్చు తీసుకునేందుకు చర్యలు తీసుకున్నా. సాంకేతికపరంగా 2018 లో నిఘా పటిష్టం చేస్తున్నాం. కొద్ది రోజుల్లో జిల్లా అంతటా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. దీంతో ప్రతి కదలికపై నిఘా ఉంటుంది. అలాగే ఇప్పటికే లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టంను అమలులోకి తెచ్చి దొంగతనాలను నిరోధించాం. మరింత సాంకేతికతను అమలులోకి తీసుకువచ్చి దొంగతనాలు జరగ కుండా అడ్డుకట్ట వేస్తున్నాం. కొద్దిరోజుల్లో జిల్లా అంతటా కొత్తగా కానిస్టేబుళ్లను నియమిస్తాం. దీంతో ప్రతిస్టేషన్‌లో ఆయా ప్రాంత గ్రామాలను కానిస్టేబుల్ దత్తత తీసుకుంటారు. ఆ గ్రామంలో నెలకొన్న పరిస్థితులు.. పాతనేరస్తుల కదలికలు.. జైలులో ఉన్న ఖైదీల విడుదల వంటి సమగ్ర విషయాలన్నింటినీ పక్కాగా సేకరిస్తాం. దీంతో వ్యవస్థ కట్టుదిట్టంగా పని చేస్తుంది. పరిశ్రమల పరంగా ఎటువంటి ఇబ్బంది కలుగ కుండా సిస్కో అమలులో ఉంది. అలాగే ఆర్థిక నేరాలు పెరగకుండా ప్రజలను చైతన్యపరుస్తాం.

Define population and community

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

Jr.Inter **Botany**



Y.Somaprasad Reddy
Senior Faculty

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generaly confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

చింతామణికి విశేష పూజలు

కవిటి, డిసెంబరు31: ఉద్దాన ప్రజల ఆరాధ్య దైవం, కవిటి గ్రామదేవత చింతామణికి భక్తులు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం విశేష హోమాలు అభిషేకాలు నిర్వహించారు. కవిటి, పరిసర గ్రామాలతో పాటు చీటికోట, పాత్రపుర్ నుంచి భక్తులు వచ్చారు.



కొత్త ఏడాది

» వివిధ రూపాల్లో అందుబాటు ధరలకు లభ్యం » కొనుగోలు చేస్తున్న ప్రజలు
» తయారీలో గుడియా కులస్తుల బిజీ » జనవరిలో మంచి గిరాకీ

తీపిని పంచె.. నెయ్యి చెక్కీలు

ఇచ్ఛాపురం, డిసెంబరు31: నూతన సంవత్సరం నాడు నెయ్యిముద్దలను స్నేహితులు, బంధువులు ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకోవడం ఈ ప్రాంత ప్రజల ఆనవాయితీ. అలాగే, భోగి, సంక్రాంతి వంటి పర్వదినాల్లో ఈ నెయ్యి ఉండలను అందజేసి శుభాకాంక్షలు చెబుతుంటారు. డిసెంబరు, జనవరి నెలల్లో వచ్చే దశమి పూజల్లో, సూర్యనారాయణ స్వామికి ఈ నెయ్యి చెక్కీలను నైవేద్యంగా పెట్టి మహిళలు పూజ చేస్తుంటారు. ఈ మాసంలో చీని చెక్కీలు, బెల్లం చెక్కీల తయారీలో గుడియా కులస్తులు పూర్తిగా నిమగ్నమై ఉంటారు.

రెండు పద్ధతుల్లో తయారీ

ఈ ఉండలను రెండు పద్ధతుల్లో తయారు చేస్తా రు. ముందుగా ధాన్యం వేయించి వచ్చిన నె య్యిలతో ఈ ముద్దలు తయారు చేస్తారు. జీడిపప్పు, బాదంపప్పు నెయ్యిలో బాగా వేయించి ఒక పాత్రలో ఉంచుతారు. పంచదార పాకం చేసిన తరువాత అందులో నెయ్యిలు కలుపుతారు. బాగా కలిపిన తరువాత ఆ పాకాన్ని అ చ్చుల్లో వేస్తారు. కొద్ది సేపటి తరువాత వాటిపైన కొబ్బరి పత్తీలు, జీడిపప్పు, బాదంపప్పు అంటిస్తారు. అప్పుడు చూడముచ్చటగా నెయ్యి ఉండలు తయారవుతాయి. తింటుంటే ఎంతో రుచికరంగా ఉంటాయి. అలాగే, నెయ్యి లేకుండా కూడా తయారు చేస్తారు. ఈ ఉండలు తిన్నంత సేపు మరొకటి గుర్తుకు రాదంటే అతిశయోక్తి కాదు. ధనుర్మాసంలో ఈ చెక్కీలను బాగా కొనుగోలు చేస్తారు. ఈ చెక్కీలను నేస్తారికం కోసం ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇచ్ఛాపురం నుంచి విశాఖపట్నం, విజయనగ రం, శ్రీకాకుళంతో పాటు హైదరాబాదు, ఒడిశాకు తరలిస్తుంటారు.





చెక్కీలు విక్రయిస్తున్న దృశ్యం

అందుబాటులో ధరలు

ఈ నెయ్యి చెక్కీలు అందుబాటు ధరలకే లభిస్తాయి. కేజీ, అరకేజీ, పావు కేజీ పరిమాణంలో కుంభా కారం, త్రిభుజాకారం, ట్రైయాంగిల్, చతుర్భుజ ఆకారంలో దొరుకుతాయి. వీటి దర రూ.280, రూ.140, రూ.70గా ఉంటుంది. ఈనెల మొత్తం అన్ని షాపుల్లో ఈ చెక్కీలు అమ్మకాలు జరుపుతుంటారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:	
ఎం.సురేష్	83398-87881
ఎంపీడీవో	
పి.రామకృష్ణ	8790007929
వ్యవసాయ అధికారి	
బి.నరసింహమూర్తి	8886612652
మండల విద్యాశాఖాధికారి	
ఎం.మురళీకృష్ణ	9441729951
మున్సిపల్ కమిషనర్	
పి.రవిబాబు	9849905782
ఏఈ (హౌసింగ్)	
కె.రాజగోపాల్	7093930228
మండల ఇంజనీరింగ్ అధికారి	
ఆర్. దొళాయ్	9553520599
ఏఈ (రూరల్ వాటర్ సప్లై)	
ఎ.మురళీకిషోర్	7702113335
పశువైద్యాధికారి	
టి.శిరీష	8790996646
వెలుగు ఏపీఎం	
ఎస్.ప్రసాద్	8008803897
ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో	
ప్రమీలా	8790007651
ఆర్అండ్‌బీ జేఈ	
రవికాంత్	9440459129
ఐసీడీఎస్ పీవో	
డి.నాగమణి	9618104943
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	
బి.మంగమ్మ	9980425792
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	
ఎం.రూపావతి	9441249767

ఇచ్ఛాపురం

వైద్య సమాచారం

● కంచిలి పీహెచ్‌సీ పరిధిలోని కతివరం, పెద్దశ్రీరాంపురం గ్రామాల్లో సోమవారం చంద్రన్న సంచార చికిత్స అందించనున్నారు. రోగులను పరీక్షించి మందులు అందజేస్తారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 1న గ్యాస్ బుకింగ్ చేసుకున్న పట్టణ వినియోగదారులకు ఈనెల 2న, రూరల్ వినియోగదారులకు 3న సిలిండర్‌లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

● సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా కవిటి మండలంలోని రాజపురం, చండిపుట్టుగ, భైరిపురం, వింజగిరి, కాజూరు, కరాపాడు, శిలగాం, హైవే గ్రామాల్లో సోమవారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ తెలిపారు.

16 వార్డులో నూతన సంవత్సర వేడుకలు



మిఠాయిలు పంచుతున్న సర్పంచ్

ఇచ్ఛాపురం, డిసెంబరు 31: మున్సిపాలిటీలోని 16వ వార్డు చక్రపాణి వీధిలో కౌన్సిలర్ నాగరాజుపాత్రో ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేలండర్‌ను అందజేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు నాగరాజుపాత్రో, వార్డు అధ్యక్షుడు లక్ష్మణ్ రవి, ప్రధానకార్యదర్శి దిలీప్‌సాహు, రాజా, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పూర్తి సమాచారంతో సిద్ధంకండి

» ఎజెండా ప్రకారం జన్మభూమి సభలు » ప్రత్యేకాధికారి లవరాజు





మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి లవరాజు, సమావేశానికి హాజరైన పలుశాఖల అధికారులు

ఇచ్ఛాపురం రూరల్, డిసెంబరు31: మండలంలో మంగళవారం నుంచి ఈ నెల 11 వరకు నిర్వహించనున్న జన్మభూమి-మా ఊరు సభలకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని మండల ప్రత్యేక అధికారి బి.లవరాజు అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వెలుగు, ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.లబ్ధిదారులకు పంపిణీ చేసే రేషన్ కార్డులు, స్కాలర్‌షిప్‌లు, చంద్రన్న బీమా క్లయిమ్స్, ఇళ్ల స్థలాలు, గ్రామాల వారీగా సాధించిన ప్రగతి వివరాలు అధికారుల వద్ద సిద్ధంగా ఉండాలన్నారు. ఎజెండా ప్రకారం గ్రామ సభలు నిర్వహించనున్నామని, ఆ ప్రదేశాల్లో వైద్య శిబిరాలు, పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ డి.ఢి లీలారావు, ఎంపీడీవో హెచ్.సత్యం, ఉపతహసీల్దార్ మురళీకృష్ణ, ఎంఈవో కె.అప్పారావు, ఏవో బి.నరసింహమూర్తి, ఏపీఎం టి.సూర్యానారాయ ణ, ఏపీవో ప్రమీల, ఉపాధి, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తులసమ్మకు విశేష పూజలు

ఇచ్ఛాపురం రూరల్, డిసెంబరు 31: లొద్దపుట్టి కూడలిలోని తులసమ్మకు భక్తులు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. మొదట అమ్మవారిని పశువునీళ్లు, క్షీరంతో అభిషేకం చేశారు. అనంతరం వేపకొమ్మలు అలంకరించి పూజలు చేశారు.



చింతామణి కేలండర్ విడుదల

కవిటి రూరల్(రామయ్యపుట్టుగ), డిసెంబరు31 : మండలంలోని రామయ్యపుట్టుగలో ఎమ్మెల్యే నివాసం వద్ద చింతామణి అమ్మవారి కేలండర్‌ను ఎమ్మెల్యే అశోక్ ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త సంవత్సరంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో పయనించేలా కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రమేష్, మాజీ ఎంపీపీ బెందాళం ప్రకాష్, సర్పంచ్ శేఖర్, పీఏసీఎస్ అధ్యక్షుడు చిట్టిబాబు, నాయకులు ఎస్.వి,రమణ, సంతోష్ పట్నాయక్, ఆరంగి రాజు, లోకనాథం, హత్తి భీమారావు తదితరులు పాల్గొన్నారు.



కేలండరు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అశోక్

సినిమాలు

సోంపేట
శ్రీనివాస..... ఒక్కక్షణం
తిరుమల.......... ఎంసీఏ

ఇచ్ఛాపురం
పూర్ణ .... ఎంసీఏ
శ్రీమణికంఠ... 2 కంట్రీస్

కవిటి
మహాలక్ష్మి.. ఎంసీఏ
అశోక్... 2 కంట్రీస్

విజ్ఞానయాత్రకు కవిటి విద్యార్థులు



కవిటి, డిసెంబరు31: ప్రభుత్వ సూచనల మేరకు పాఠశాలల విద్యార్థులను ఉపాధ్యాయులు విహార యాత్రలకు తీసుకెళ్తున్నారు. ఆదివారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను రావివలస, తదితర పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లారు. ఆ ప్రాంతాల విశేషాలు, ప్రత్యేకతలను విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9000189111 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

రైతు సేవలో సహకార శాఖ



కేలండర్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కంచిలి, డిసెంబరు31 : రైతులకు సకాలంలో ఎరువులు, రుణాలు మంజూరు చేయడంలో సహకార శాఖ ముఖ్యపాత్ర పోషిస్తుందని పీఏసీఎస్ అధ్యక్షుడు తమరాల శోభన్‌బాబు అన్నారు. సహకార శాఖ కేలండర్లను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు అనేక పథకాలు ప్రకటించి వారిని ఆదుకుంటున్నామన్నారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీచైర్మన్ బంగారు కురయ్య, జన్మభూమి కమిటీ సభ్యులు రామారావు, బి.కామేష్‌రెడ్డి, జగదీష్ పట్నాయక్, సీఈవో రామారావు పాల్గొన్నారు.

క్రమశిక్షణ కూడిన విద్య అవసరం



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సోంపేట, డిసెంబర్ 31 : కృష్ణసాయి జూనియర్‌కళాశాల వార్షికోత్సం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యాసంస్థల అధినేత తమ్మినేని రామారావు మాట్లాడుతూ క్రమశిక్షణతోకూడిన విద్యను అభ్యసించి ఉన్నతస్థానాలను అధిరోహించాలని కోరారు. ఇంటర్‌లో ప్రథమస్థానంలో నిలిచిన పాడి కావ్యశ్రీకరి రూ 5వేలు, ద్వితీయస్థానంలో నిలిచిన కే.వెంకటసంతోష్‌కు రూ 3వేలు అందజేశారు. ఈసంర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువరిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో బమ్మిడి ప్రకాశరావు, ప్రిన్సిపాల్ బి.జయశంకర్, జే.జయప్రకాశ్, కే.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌గేమ్స్‌లో 'మదర్‌థెరీసా' ప్రతిభ

టెక్కలి టౌన్, డిసెంబరు 31 : ఇటీవల జరిగిన స్కూల్‌గేమ్స్‌లో మదర్ థెరీసా హైస్కూల్ విద్యార్థులు ప లు విభాగాల్లో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల డైరెక్టర్ దువ్వాడ చంద్రమోహన్ తెలిపారు. ఈమేరకు ఆదివా రం ఆయన విలేఖరులతో మాట్లాడారు. తొమ్మిదో తర గతి విద్యార్థిని పి.సంధ్యారాణి లగోరి విభాగంలో జాతీ యస్థాయి పోటీలకు ఎంపికైందని వివరించారు. జూడో విభాగంలో పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులు టి.వినోద, జి.రవిరెడ్డిలు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కన బరిచి రజిత పతకం సాధించారని పేర్కొన్నారు. హెచ్‌ఎం కె.గీత, అకడమిక్ సలహాదారు సదాశివుని రవికుమార్, కోచ్ జగదీశ్, పీఈటీ రాములు విద్యార్థులను అభినందించారు.

పలకలు.. పొంచి ఉన్న ప్రమాదాలు



బెల్లుపడ కాలనీలో కాలువపై విరిగిన సిమెంట్ పలకలు

ఇచ్ఛాపురం, డిసెంబరు 31: మున్సిపాలిటీలోని మురికి కాలువలపై సిమెంట్ పలకలు విరిగిపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వృద్ధులు, చిన్నారులు కాలువలు దాటే సమయంలో ప్రమాదానికి గురై గాయపడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు సైతం అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలు ఉన్నాయి. రత్తకన్నలోని తోటవీధి, త్రినాథమందిరం వద్ద, చిన్న మేదరవీధి జంక్షన్, మంగళవారంపేట, బెల్లుపడ కాలనీ తదితర చోట్ల కాలువలపై సిమెంట్ పలకలు దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతాల్లో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువలపై ప్లేట్లు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.





మంగళవారం పేట జంక్షన్, మేదరవీధి వద్ద కాలువలపై విరిగిన సిమెంట్ పలకలు

చంద్రన్న బీమాతో పేదలకు భరోసా



తుంగానపుట్టుగలో చంద్రయ్యకు తక్షణ సహాయం అందిస్తున్న సర్పంచ్

తుంగానపుట్టుగ (కవిటి రూరల్), డిసెంబరు 31: ప్రధాన మంత్రి చంద్రన్న బీమాతో పేదలకు ఆర్థిక భరోసా దొరికిందని సర్పంచ్ బద్రి ప్రకాష్ అన్నారు. బి.గొనపపుట్టుగ పంచాయతీ తుంగానపట్టుగకు తుంగాన లక్ష్మీనారాయణ(31) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నామినీగా ఉన్న ఆయన తండ్రి చంద్రయ్యకు ఆదివారం చంద్రన్న బీమా ద్వారా రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రకాష్ మాట్లాడుతూ, బీమాతో ఎన్నో పేద కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయ న్నారు. కార్యక్రమంలో బీమామిత్రలు కుమారి, కుసుమ, గ్రామపెద్ద తాతయ్య పాల్గొన్నారు.

బూర్జపాడు (ఇచ్ఛాపురం రూరల్), డిసెంబరు31: బూర్జపాడుకు చెందిన దున్న సరస్వతి కిడ్నీ వ్యాధితో శుక్రవారం మృతి చెం దడంతో కుటుంబ సభ్యులకు ఆదివారం చంద్ర న్న బీమా అందజేశారు. నామినీగా ఉన్న సర స్వతి భర్త దానయ్యకు తక్షణ సాయం రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దున్న కాంతమ్మ, మాజీ సర్పంచ్ దున్న లోకనాథం, బీమామిత్ర వై.పద్మావతి, సీఎఫ్ కె.యశోద, దున్న దమయంతి, ఎన్,జనార్దన పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం, డిసెంబరు31: ప్రధాన మంత్రి చంద్రన్న బీమా పేదలపాలిట వరంగా మారిందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు అన్నారు. ఆదివారం 21వ వార్డు గొల్లవీధికి చెందిన చిరంజీవి అనారోగ్యంతో మృతి చెందా రు. ఆయన భార్య వెంకటరత్నంకు రూ.25వేల కు సంబంధించి చంద్రన్న బీమా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు, బీమామిత్ర సునీత, లోహిదాస్‌రెడ్డి, నందికి జాని, కౌన్సిలర్ కాళ్ల వెంకటలక్ష్మి, కొండా శంకర్‌రెడ్డి, విశ్వనాథంరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:
ఉమామహేశ్వరరావు 9440971644
ఎంపీడీవో
పి.రామకృష్ణారావు 8331845185
ఈవోపీఆర్‌డీ
డి.సుదర్శనరావు 9490655182
ఎంఈవో
ధనుంజయ మజ్జి 9849860156
ఏఈ (విద్యుత్‌శాఖ)
వెంకటరావు 9440812439
ఏవో (వ్యవసాయం)
నరసింహామూర్తి 9440482256
హెచ్‌వో (ఉద్యానవనశాఖ)
శంకర్‌దాస్ 7995086808
పశు వైద్యాధికారి
వి.రమణ 7680830777
ఏఈఈ (ఆర్‌అండ్‌బీ)
బి.రవికాంత్ 9440459129
ఏపీవో (ఎన్‌ఆర్‌జీఎస్)
కె.భాస్కరరావు 8790007186
ఏపీఎం (వెలుగు)
ఎం.చక్రపాణి 8008803898
జేఈ (పంచాయతీరాజ్)
కె.కృష్ణారావు 9400365869

- కవిటి

నిరుపేదలకు అండగా ఉంటా

▶▶ మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్

సోంపేట, డిసెంబర్ 31: నిరుపేదలను ట్రస్టు తరపున ఆదుకొనేందుకు ఎల్లవేళలా ముందుంటానని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. పట్టణంలోని నిరుపేదలకు దుప్పట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా పేదవారిని ఆదుకొనేందుకు ప్రతిఒక్కరూ ముందుండాలని, ఎంతోకొంత సేవచేయడంతో మనకు మంచి జరుగుతుందన్నారు. మాధవసేవల కంటే మానవ సేవే గొప్పదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పిరియా విజయ, తడక జోగారావు, పొడుగు కామేష్, పీవీ రమణ, మడ్డు బుద్దేశు, బీన ఆనంద్, మడ్డు రాజారావు, బి.మాధవరావు, ఎ.లోకనాథం, సంగారు గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

15మంది రోగులకు దుప్పట్ల పంపిణీ

ఇచ్ఛాపురం, డిసెంబరు31 : స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల ఛైర్మన్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారై చాట్ల మహేశ్వరిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వేచ్ఛావతి అమ్మ వారి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో 15మంది రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సాయిరాజ్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమిలావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

విధులొకరివి.... పని ఒకరిది!

- **అరసవల్లిలో అంతా మాయ**
- **ప్రైవేటు పూజలకే అర్చకుల ప్రాధాన్యం**
- **బయోమెట్రిక్ లేకపోవడమే అవకాశం**

(అరసవల్లి)

జగత్ప్రసిద్ధి చెందిన అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయంలో నిబంధనలు నీళ్లు నములుతున్నాయి. ఇటీవల స్వామివారి అంతఃమందిరంలోకి బయటి వ్యక్తులు ప్రవేశించిన విషయం తెలిసిందే... దీనిపై కనీస విచారణ చేపట్టకముందే... అర్చకులు తమ ఇష్టానుసారం విధులు నిర్వర్తిస్తున్న విషయం బయటపడింది. దేవాదాయ ధర్మాదాయశాఖ నిబంధనల మేరకు విధుల్లో ఉండాల్సిన అర్చకులు డుమ్మా కొట్టి ఇతరులకు ఆ పనులు అప్పగిస్తున్నారు. బయటి వ్యక్తులను వారి స్థానింలో ఉంచి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు.

కొన్నేళ్లుగా ఆదిత్యుని సన్నిధిలో అర్చకుల హవా కొనసాగుతోంది. ఆగమశాస్త్రం ప్రకారం ఆదిత్యుని మూలవిరాట్‌తో పాటు పరివార దేవతలందరికీ నిత్యం విశేష అర్చనలు, పూజలు నిర్వహించాలి. ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా అర్చక, పరిచారక, అభిషేకదారుల పేరిట పలు విభాగాలుగా అర్చకుల నియామకాలు చేపట్టారు. వీంరతా వారికి అప్పగించిన విధులు శాస్త్రోక్తంగా నిత్యం నిర్వర్తించాలి. అయితే ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో ఆలయానికి భక్తుల రద్దీ తక్కువగా ఉండటంతో పలువురు అర్చకులు తమ విధులను బయటి వ్యక్తులకు అప్పగించేస్తున్నారు. దీనికి తోడు భక్తులపై చీదరింపులు, వివాదాలకు కారణమవుతున్నారనే అపవాదూ ఉంది. ఆలయ అధికారులకు ఈ మేరకు ఫిర్యాదులు వస్తున్నా... 'ప్రధాన' అండతో ఇష్టానుసారం వ్యవహారం నడుస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బయటి వ్యక్తులతో అర్చకత్వం

సూర్యదేవాలయానికి క్షేత్రపాలకులైన భువనేశ్వరీ సహిత రామలిగేశ్వర స్వామితో పాటు పరివార దేవతలు నిత్యం పూజలందుకుంటారు. చరిత్రలో లేకపోయినా కొన్నేళ్ల కిందట ఏర్పాటు చేసిన నవగ్రహ మండపంలో కూడా సేవకు పలువురు అర్చకులను అధికారులు నియమించారు. మిగిలిన ప్రాంతాల్లో పరిస్థితి ఒకలా ఉంటే ప్రధానంగా ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో నవగ్రహమండపంలో విధుల్లో ఉండాల్సిన అర్చకుల స్థానే బయటి వ్యక్తులు పూజలు చేయడం వివాదాస్పదమవుతోంది. దీనిని సాక్షాత్తూ ఆలయ ఈవో శ్యామలాదేవి ప్రత్యక్షంగా చూసిన్నప్పటికీ హెచ్చరికలు తప్ప చర్యలు లేకపోవడం విశేషం. ఇదే సాకుగా ఆలయంలో ఓ ప్రధాన వ్యక్తి అండదండలతో నవగ్రహ మండప విధులను వదిలి కొందరు అర్చకులు ప్రైవేటు పూజలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. వాస్తవానికి విధుల్లో ఉంటే నెల జీతమే... ప్రత్యేక రాబడి ఉండదు. దీంతో ఆరోగ్యరక్ష హోమాలు, గ్రహశాంతి పూజల పేరిట డబ్బు వచ్చే అవకాశాలున్న ప్రాంతాలకు వీరు తరలిపోతున్నారు.

బయోమెట్రిక్ లేకనే...

ఆలయ ఉద్యోగులతో పాటు అర్చకులు సకాలంలో విధులకు హాజరయ్యేలా దేవాదాయశాఖ బయోమెట్రిక్ విధానం అమలు చేస్తోంది. ఇటీవల తమ విధులకు బయోమెట్రిక్ అమలు సరికాదంటూ అర్చక సంఘం కోర్టులను ఆశ్రయించడంతో దీనిపై ఏకీభవించిన న్యాయస్థానాలు అర్చకులకు ఊరటనిచ్చాయి. అయితే ఆలయంలో హాజరు రిజిస్టరులో కూడా తమ ఇష్టానుసారం సంతకాలు చేసేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే విరాళా సేకరణ అంటూ సాయంత్రం వేళ నగరంలోని ప్రముఖుల ఇళ్లకు వెళ్లి స్వామివారికి వెండి, బంగారు ఆభరణాలు చేయించే పనులకు దిగుతున్నారు. ప్రస్తుతం ఆలయ ఈవోగా ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్న శ్యామలాదేవికి అదనంగా జిల్లా సహాయకమిషనర్, శ్రీకూర్మం దేవస్థానం బాధ్యతలున్నాయి. దీంతో అరసవల్లిలో ముఖ్యంగా అర్చకుల వ్యవహారాలు, ఇటీవల చోటు చేసుకున్న అక్రమాలపై దృష్టి సారించలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు ఆలయ పరిస్థితులపై దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

ఆలయ అర్చకుల వివరాలివీ..

ప్రధాన అర్చకుడు	- ఒకరు
వంశపారం పర్య అర్చకులు	- నలుగురు
అర్చకులు	- నలుగురు
పాచక	- ఒకరు
పరిచారక	- ముగ్గురు
వేదపారాయాణదారులు	- నలుగురు
అభిషేకదారుడు	-ఒకరు

నా వరకు రాలేదు

అర్చకులు ఒకరికి బదులుగా మరొకరు విధులు నిర్వర్తిస్తున్న సంగతి నా వరకు రాలేదు. ఇప్పటివరకు దీనిపై ఫిర్యాదు లేదు. పరిశీలించి అదే నిజమైతే విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటాం.

- శ్యామలాదేవి, ఆలయ ఈవో

సీఎం పర్యటనలో స్వల్పమార్పు

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెల 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'జన్మభూమి' కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 4న ముఖ్యమంత్రి జిల్లాలోని ఇచ్ఛాపురం నియోజకవర్గం కంచిలిలో నిర్వహించనున్న గ్రామసభలో పాల్గొనాలని నిర్ణయించారు. కానీ, కంచిలిలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా.. సీఎం పర్యటనను ఇచ్ఛాపురం నియోజకవర్గ కేంద్రానికి మార్చారు. ఇక్కడ సురంగిరాజా మైదానంలో సభ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే అశోక్, కలెక్టర్ ధనంజయరెడ్డి, ఎస్పీ త్రివిక్రమవర్మ, తదితరులు ఇచ్ఛాపురంలో ఆదివారం పర్యటించి.. సీఎం సభాస్థలిని పరిశీలించారు. ముందుగా కంచిలిలో కూడా పర్యటించారు. మెయిన్ రోడ్డు పక్కనున్న ప్రైవేటు స్థలాన్ని పరిశీలించారు. జాతీయ రహదారి పక్కనుండటం కారణంగా ట్రాఫిక్ రద్దీ ఎక్కువవుతందని అధికారులు పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి, టీడీపీ శ్రేణులతో చర్చించి.. ఇచ్ఛాపురంలో సురంగిరాజా మైదానాన్ని ఎంపిక చేశామని కలెక్టర్ ధనంజయరెడ్డి తెలిపారు. ఈ మైదానంలో 25వేల నుంచి 30వేలు వరకు జనాలు పడతారని వివరించారు. దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్థానిక అధికారులను ఆదేశించారు. అనంతరం జ్ఞానభారతి పాఠశాల ఆవరణలోని హెలీప్యాడ్‌ను పరిశీలించారు. ఈ హెలీప్యాడ్ బాగుంటుందని ఇక్కడ ముఖ్యమంత్రి దిగితే రోడ్‌షో నిర్వహించేందుకు కూడా బాగుంటుందని ఎమ్మెల్యే అశోక్ చెప్పడంతో కలెక్టర్, ఎస్పీ ఓకే చెప్పారు. కార్యక్రమంలో డీఎస్పీ రాఘువ, ఆర్డీవో వెంకటేశ్వరావు, తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, బెందాళం ప్రకాష్, ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, చాట్ల తులసీదాస్‌రెడ్డి, కొండా శంకర్‌రెడ్డి, నందికి జాని, జిలానీ, బుద్దాల నిర్మలారెడ్డి, నాగరాజు పాత్రో, సీపాన రమణ, తదితర నాయకులు పాల్గొన్నారు.



హెలీప్యాడ్ పరిశీలిస్తున్న అధికారులు



మృతుడు రామన్న(ఫైల్‌ఫోటో)

శతాధిక వృద్ధుడు మృతి

ఎల్.ఎన్.పేట, డిసెంబర్ 31 : మండలం శ్యామలాపురం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు తూలుగు రామన్న(106) శనివారం అర్ధరాత్రి ఇంటి వద్ద మృతి చెందినట్టు ఆ కుటుంబ సభ్యులు వెంకటరావు, గోవిందరావులు తెలిపారు. మృతుడు రెండు నెలల నుంచి అనారోగ్యంతో మంచం పట్టాడని, శనివారం తీవ్ర అస్వస్థకు గురై మరణించారని వారు తెలిపారు. శతాధిక వృద్ధున్ని చూసేందుకు గ్రామస్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

కలెక్టర్ ధనంజయరెడ్డి

కొత్తూరు, డిసెంబర్ 31: వంశధార ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసకాలనీల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ధనంజయరెడ్డి అధికారులను ఆదేశించారు. మండలం మెట్టూరు బిట్-2 పునరావాసకాలనీని ఆయన ఆదివారం సందర్శించారు. ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అందజేసిన దుప్పట్లు, దోమతెరలను నిర్వాసితులకు పంపిణీ చేశారు. ఈ సంధ్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్వాసితులు స్వచందంగా గ్రామాలను ఖాళీ చేసి పునరావాస కాలనీలకు రావడంపై ఆయన నిర్వాసితులను అభినందించారు. తాగునీరు, విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలని సంబందిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, జేసీ చక్రధర్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నిర్వాసితులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

రణస్థలం, డిసెంబరు 31 : స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో టి.రమణకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రానికి చెందిన రమణ జంక్షన్ వద్ద ఉండగా వ్యాను ఢీకొనడంతో గాయాలపాలయ్యాడు. డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది. రమణను చికిత్స నిమిత్తం 108లో రిమ్స్‌కు తరలించారు. జేఆర్‌పు ఎస్‌ఐ సత్యంనారాయణ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేశారు.





365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा




సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



దారి కనుక్కోండి



రంగులు వేయండి

పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....


జవాబులు

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS


సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

\- సర్వేపల్లి రాధాకృష్ణన్



బొమ్మ గీయండి



చుక్కలు కలపండి

































Hemasundar Cell: 9989281099



G.SRIKRISHNAMURTHY-CELL:9985406981

సేవాభావం పెంపొందించుకోండి

జమ్ము(నరసన్నపేట), డిసెంబరు 31: విద్యార్థి దశనుంచే సేవాభావం పెంపొందించుకోవాలని డీఆర్ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి రామమూర్తి సూచించారు. జమ్ము గ్రామంలో వారంరోజులుగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. సామాజిక సేవలో భాగస్వామ్యం కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో పీవోలు గోవిందరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామ్మూర్తి

పింఛన్లు మంజూరు చేయండి

సారవకోట, డిసెంబరు 31: 50ఏళ్లు దాటిన విశ్వబ్రాహ్మణులకు పింఛన్లు మంజూరు చేయాలని మండల పంచవృత్తుల, విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు పొట్నూరు భాస్కరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన సారవకోటలో ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. విశ్వబ్రాహ్మణుల జీవనోపాధి కోసం రుణ సౌకర్యం చేకూర్చాలన్నారు. అలాగే పని చేయడానికి అనుకూలంగా వర్క్ షెడ్లు, పనిముట్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. విశ్వబ్రాహ్మణుల్లో నిరుపేదలను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరారు.







'నూతన' కేరింతలు

స్వాగతం.. సుస్వాగతం

శ్రీకాకుళం సిటీ , డిసెంబరు 31: గడిచిన సంవత్సరంలో తీపి, చేదు జ్ఞాపకాలను వదిలిపెడుతూ కొంగొత్త ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగిడుతు న్న అపురూప క్షణాలివి. కాలగర్భంలో 2017 కలిసిపోయింది. నేటినుంచి 2018 కొత్త సంవత్సరం ప్రారంభం కానుంది. సిక్కోలు జిల్లా అంతటా నూతన సంవత్సర సంద డి నెలకొంది. సిక్కోలు సముద్రతీరం సైతం కొత్తశోభను సంతరించుకుంది. ఎచ్చెర్ల మండలం డి.మత్స్యలేశం సముద్రతీర గ్రామాన్ని ఆదివారం 'ఆంధ్రజ్యోతి' సందర్శించినపుడు అక్కడ సముద్ర సమక్షాన సూర్యోదయ దృశ్యం పులకింపచేసింది. అక్కడి మత్స్యకారులు పిల్లలు సముద్రతీరంలో 2017 కు వీడ్కోలు పలుకుతూ 2018ని స్వాగతిస్తూ ఇసుకలో అం దంగా అంకెలు వేశారు. అనంతరం కేరింతలు కొట్టారు. ఇలా జిల్లా అంతటా వివిధ రూపాల్లో నూతన సంవత్సర వేడుకలు ఆరంభమయ్యాయి.



ఆదివారం అర్ధరాత్రి శ్రీకాకుళంలో యువకుల సందడి

జిల్లాకు 20 వేల
పింఛన్లు మంజూరు

▸▸ జనాభా ప్రాతిపదికన మండలాలకు కేటాయింపులు

▸▸ ఐదో విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలో పంపిణీకి చర్యలు

టెక్కలి, డిసెంబరు 31 : జన్మభూమి-మాఊరు సందర్భంగా అర్హులైన 20 వేల మందికి (పది నియోజకవర్గాల పరిధిలో) పింఛన్ల పంపిణీకి అధికారులు సిద్ధం చేశారు. మండలాల వారీగా జనాభా ప్రాతిపదికన అధికారులు పింఛన్ల కేటాయింపులు చేశారు. . ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించి ఆమదావలస అర్బన్ 341, ఆమదాలవలస రూరల్ 379, బూర్జ 362, పొందూరు 633, సరుబుజ్జిలి 285 పింఛన్లు మంజూరు చేశారు. ఎచ్చెర్ల నియోజకవర్గానికి సంబంధించి ఎచ్చెర్లకు 586, జి.సిగడాంకు 384, లావేరు 457, రణస్థలంకు 573 పింఛన్లు మంజూరయ్యాయి. ఇచ్ఛాపురం నియోజకవర్గానికి సంబంధించి ఇచ్ఛాపురం అర్బన్ 235, ఇచ్ఛాపురం రూరల్ 338, కంచిలి 429, కవిటి 489, సోంపేట మండలానికి 509 పింఛన్లు మంజూరయ్యాయి. నరసన్నపేట నియోజకవర్గానికి సంబంధించి నరసన్నపేటకు 607, పోలాకి 515, సారవకోట మండలానికి 410 పింఛన్లు మంజూరయ్యాయి. పాలకొండ నియోజకవర్గానికి సంబంధించి భామిని 367, పాలకొండ 361, పాలకొండ అర్బన్ 261, సీతంపేట 466, వీరఘట్టం 545 పింఛన్లు మంజూరయ్యాయి. పలాస నియోజకవర్గానికి సంబంధించి మందసకు 652, పలాసకు 316, పలాస అర్బర్ 454, వజ్రపుకొత్తూరు మండలానికి 578 పింఛన్లు మంజూరయ్యాయి. పాతపట్నం నియోజకవర్గానికి సంబంధించి హిరమండలంకు 379, కొత్తూరు 509, ఎల్ఎన్‌పేట 221, మెళియాపుట్టి 400, పాతపట్నం మండలానికి 491 పింఛన్లు మంజూరయ్యాయి. రాజాం నియోజకవర్గానికి సంబంధించి రాజాం 382, రాజాం అర్బన్ 311, రేగిడి ఆమదాలవలస 521, సంతకవిటి 482, వంగర మండలానికి 303 పింఛన్లు మంజూరయ్యాయి. శ్రీకాకుళం నియోజకవర్గానికి సంబంధించి శ్రీకాకుళం అర్బన్ 840, శ్రీకాకుళం రూరల్ 629, గార మండలానికి 531 పింఛన్లు మంజూరయ్యాయి. టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి కోటబొమ్మాళి 542, నందిగాం 410, సంతబొమ్మాళి 512, టెక్కలి మండలానికి 536 పింఛన్లను అధికారులు మంజూరయ్యాయి. నియోజకవర్గానికి మంజూరైన రెండువేల పింఛన్లను జన్మభూమి గ్రామసభల్లో లబ్దిదారులకు అందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న సైకత శిల్పం

కవిటి, డిసెంబరు 31: కవిటి గ్రామానికి చెందిన గిరీష్ కుమార్ బెహరా ఆదివారం ఆదయం కవిటి పుక్కళ్లపాలెం సముద్ర తీరంలో వేసిన సైకత శిల్పం విశేషంగా ఆకట్టుకుంది. పలువురు ఈ సైకత శిల్పాన్ని చూసేందుకు ఆసక్తి చూపారు.



కాళికాదేవి రూపంలోని సైకత శిల్పం

ఉగాదే ముద్దు..

సారవకోట, డిసెంబరు 31: ఉగాదే ముద్దు, జనవరి ఫస్ట్ వద్దు అని తెలియజేసేవిధంగా అవలంగి జేబీటీ కాన్వెంట్ ప్రాంగణంలో పలువురు మహిళలు ముగ్గు వేశారు. కాన్వెంట్ కరస్పాండెంట్ జె.మోహనగాంధీ పర్యవేక్షణలో ఈ ముగ్గును వేశారు. ఉగాది రోజున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకునే సంప్రదాయం తీసుకు రావాలని ఆయన కోరారు.



ముగ్గు వేస్తున్న మహిళలు



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా?
అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9493470167 నెంబర్ కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




నరసన్నపేట, జలుమూరుల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం, పొలాకిలో కళకళలాడుతున్న దుకాణాలు

నరసన్నపేట: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు సందడిగా నిర్వహించారు. ఆదివారం రాత్రి 12గంటల వరకు పట్టణంలో పలు వీధుల్లో మహిళలు ముగ్గులతో అలంకరించారు. యువకులు కేరింతలతో సందడి చేశారు. జ్ఞానజ్యోతి విద్యాసంస్థల ప్రాంగణంలో సిబ్బంది కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెళియపుట్టి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రుక్మాంగధరరావు, మేనేజ్‌మెంట్ సభ్యులు ఎస్.సౌభాగ్యం, వెంకటరత్నం, పద్మావతి, విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ రంగారావు, కృష్ణారావు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ పైడపునాయుడు, ఎస్ఐ జి.నారాయణ స్వామి ఆధ్వర్యంలో పోలీసులు గస్తీ చేపట్టారు.

పోలాకి, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలు గ్రామాల్లో యువకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మార్కెట్లో గ్రీటింగ్ కార్డులు, రంగులు అమ్మకాలతో కోలాహలం నెలకొంది. ముఖ్యంగా మబుగాంలోని టీడీపీ, వైసీపీ నాయకులు ఒకరికొకరు పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. టీడీపీ నేత, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఇరువురు పోటాపోటీగా విందులు ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో యువకులు, చిన్నారులు, పెద్దలు ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు.

జలుమూరు, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని మండలంలోని దుకాణాలు గ్రీటింగ్ కార్డులు, రంగుల కొనుగోలుతో సందడిగా మారాయి. మార్కెట్లన్నీ కళకళలాడాయి. గ్రామాల్లో యువకులు, చిన్నారులు ఆదివారం రాత్రి కేక్‌లు కట్ చేసి ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.

ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం


జంగం సంక్షేమ సంఘ సమావేశం

నరసన్నపేట, డిసెంబరు 31: ఐక్యతతో సమస్యలు పరిష్కరించుకోవచ్చునని నియోజకవర్గ జంగం కుల అధ్యక్షుడు ఈ.త్రివేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక సంత తోటలో జంగం కుల సమావేశం నిర్వహించారు. పేదలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సంఘ నూతన అధ్యక్షునిగా త్రివేశ్వరరావు, ఉపాధ్యాక్షుడిగా దేవాళ్ల ఈశ్వరరావు, ట్రెజరర్‌గా చదువుల నమఃశివాయ, కోశాధికారిగా చదువుల బైరేగి తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బి.ఉమామహేశ్వరరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు విద్యుత్ దీపాలు

నరసన్నపేట, డిసెంబరు 31: జాతీయ రహదారిపై ముఖ్యకూడళ్ల వద్ద ప్రమాదాలు తగ్గించేందుకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశామని సీఐ పైడపునాయుడు తెలిపారు. జమ్ము జంక్షన్ వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన ఎల్ఈడీ విద్యుత్ దీపాలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ హనుమాన్, కంబకాయి, కోమర్తి, సత్యవరం జంక్షన్లవద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ జి.నారాయణస్వామి పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా అమ్మ సేవాసంస్థ

నరసన్నపేట, డిసెంబరు 31: అభాగ్యులకు అండగా అమ్మ సేవా సంస్థ, లయన్స్‌క్లబ్ నరసన్నపేట శాఖ ఉంటుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చీపురు కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం స్థానిక లెప్రసీ కాలనీలో బాధితులకు దుప్పట్లు, ఆహార వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గొండు సత్యనారాయణ, సదాశివుని కృష్ణ, బాలగంగాధర్, ఉణ్ణ సన్యాశిరావు, డబ్బీరు రఘు, కె.వెంకట్రావు, తుముల శ్రీనివాసరావు, ఎంవీజీ రామచంద్రరావు, సదాశివుని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రమణమూర్తిని ఆదర్శంగా తీసుకోండి

పోలాకి, డిసెంబరు 31: తెలికిచెర్ల వెంకట రమణమూర్తి ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచారని పలువురు వక్తలు కొనియాడారు. పోలాకి జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలికిచెర్ల వెంకట రమణమూర్తి పదవీ విరమణ సందర్భంగా ఆదివారం స్థానిక పాఠశాలలో సన్మాన సభ నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ కరిమి రాజేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు మజ్జి రమణమ్మ, తహసీల్దార్ జెన్ని రామారావులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈసందర్భంగా రమణమూర్తి దంపతులను ఘనంగా సన్మానించారు. తొలుత ముగ్గురు భాషాపండితులను సత్కరించారు.


రమణమూర్తి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

జన్మభూమికి సిద్ధం కండి

నరసన్నపేట, డిసెంబరు 31: ఈనెల 2నుంచి 11వరకు నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమానికి ఏర్పాట్లన్నీ పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని తహసీల్దార్ జల్లేపల్లి రామారావు సూచించారు. ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్తకార్డులు, నోషనల్ ఖాతాలను సరిచేయడం, ప్రజాసాధికార సర్వే, డిజిటల్ పాస్‌పుస్తకాలు తదితర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. మండలంలోని 34 పంచాయతీలకు నియమించిన నోడల్ అధికారులు ఆయా గ్రామాల్లో ప్రతి రోజు ప్రభుత్వ ఆదేశాల మేరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డీటీ పి.శ్రీనివాసరావు, ఆర్ఐలు కోటేశ్వరరావు, వెంకునాయుడు, మండల సర్వేయరు పంగ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

టూర్ షెడ్యూల్ ఇదే:

ఈనెల 2న జమ్ము, తామరాపల్లి, బొరిగివలస, దేవాది గ్రామాల్లో 3న చోడవరం, నడగాం, కంబకాయి, రావులవలస, 4న చెన్నాపురం, పోతయ్యవలస, కామేశ్వరిపేట, మాకివలస 5న గొట్టిపల్లి, కరగాం, మడపాం, బాలసీమ 6న సుందరాపురం, తెలగవలస, కొత్తపోలవలస, ఉర్లాం, 8న పారశెల్లి, కొబగాం, కిల్లాం, సత్యవరం రూరల్, 9న కోమర్తి, ముషిడిగట్టు, చిక్కాలవలస, బాడాం, యారబాడు, 10న గోపాలపెంట, చిన్నబొరిగివలస, లుకలాం, వీఎన్‌పురం, 11న నరసన్నపేట మేజర్ పంచాయతీలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విద్యాసాగర్, తహసీల్దార్ రామరావు చెప్పారు.

విజయవంతం చేయండి

జలుమూరు, డిసెంబరు 30:: మండలంలోని 40 పంచాయతీల్లో చేపడుతున్న ఐదో విడత జన్మభూమి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు సమగ్ర సమాచారంతో హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో పి.వాసుదేవరావు కోరారు.


అధికారులతో సమీక్షిస్తున్న తహసీల్దార్ రామారావు

468 పింఛన్ల మంజూరు

మండలానికి 468 పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీవో పి.వాసుదేవరావు తెలిపారు. ఈనెల 2 నుంచి జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసినట్టు ఆయన చెప్పారు. జన్మభూమి కమిటీలు సూచించిన అర్హులైన లబ్ధిదారులను ఎంపికచేసి పింఛన్లు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు.

నేటినుంచి సంక్రాంతి సరుకుల పంపిణీ

జలుమూరు, డిసెంబరు 31: చంద్రన్న సంక్రాంతి సరుకుల పంపిణీకి ప్రభుత్వం అంతా సిద్ధం చేసింది. జనవరి 1 నుంచి 15వ తేదీ వరకు లబ్ధిదారులకు సరుకులు అందించనున్నారు. ఇప్పటికే మండలంలోగల అన్ని డిపోలకు చంద్రన్న సరుకులు సరఫరా అయ్యాయి. వీటిలో రూ.226 విలువగల 7 రకాల సరుకులు ఉంటాయి. ఇప్పటికే మండలంలోగల 53 రేషను డిపోలకు సంక్రాంతి కానుకలు పంపించారు. ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ప్రతి ఒక్క వినియోగదారునికి అందేలా రెవెన్యూ అధికారులు చర్యలు చేపడుతున్నారు. తెలుపు రేషనుకార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సరుకులు అందించడానికి చర్యలు తీసుకున్నామని, సరుకుల పంపిణీలో ఎటువంటి అక్రమాలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కె.ప్రవల్లికప్రియ హెచ్చరించారు.

సూర్య నమస్కారాలు


సూర్యనమస్కారాలు చేస్తున్న పురోహితుడు

నరసన్నపేట, డిసెంబరు 31: స్థానిక శ్రీసూర్యనారాయణస్వామి ఆలయంలో పురోహితుడు జోస్యులు సుబ్రహ్మణ్యస్వామి ఆధ్వర్యంలో భక్తులు సూర్య నమస్కారాలు చేపట్టారు. ప్రతి ఏటా రథసప్తమి నుంచి ప్రతి ఆదివారం ఆలయంలో నవగ్రహాలకు శాంతిపూజలు చేస్తారు. అనంతరం భక్తులచే సూర్యనమస్కారాలు చేయిస్తారు. ఆలయ ప్రధాన అర్చకుడు జోస్యులు సుందర వేణుగోపాల శర్మ పాల్గొన్నారు. ఈనెల 24న రథసప్తమి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు చెప్పారు.

గ్రామాల్లో సోషల్ ఆడిట్ తనిఖీలు

కొత్తరేవు (పోలాకి), డిసెంబరు 31: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు, సామాజిక పింఛన్లు, ఇంకుడు గుంతల తవ్వకాలపై సోషల్ ఆడిట్ బృందాల సభ్యులు స్వయంగా తనిఖీలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డీఆర్పీ రామచంద్రరావు బృందం ఇంటింటికీ వెళ్లి పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం కొత్తరేవు, గుల్లవానిపేట గ్రామాల్లో ఆడిట్ బృంద సభ్యులు ఇంకుడు గుంతలను పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. రెండు రోజులుగా ఆడిట్ బృందం గ్రామాల్లో ఆడిట్ నిర్వహిస్తున్నారని ఏపీవో సీతారాం తెలిపారు.


ఇంకుడు గుంతలను పరిశీలిస్తున్న బృందం

ఫైబర్ గ్రిడ్ పనులతో పాడైన మంచినీటి పైపులు

● సరఫరాకాని నీరు

సారవకోట, డిసెంబరు 31: ఫైబర్ గ్రిడ్ వేయడానికి అంగూరులో తవ్వకాలు చేపడుతుండగా మంచినీటి పథకానికి సంబంధించిన పైపులు పాడయ్యాయి. దీంతో వారం రోజులుగా మంచి నీరు సరఫరా కావడం లేదని గ్రామానికి చెందిన పలువురు విలేకరులకు తెలిపారు. పాడైన మంచి నీటి పైపుల స్థానంలో నూతన పైపులు అమర్చి గ్రామానికి తాగు నీరు సరఫరా అయినట్టు చూడాలని వారు కోరారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి ఏసీ/డీటీఎస్ - 10
రాజేశ్వరి ఏసీ/డీటీఎస్ - ఎంసీఏ
శ్రీవెంకటేశ్వర ఏసీ/డీటీఎస్ - ఒక్కక్షణం
శ్రీలక్ష్మి ఏసీ/డీటీఎస్ - హలో..

క్రమశిక్షణతో మెలగండి

పాలకొండ టౌన్, డిసెంబరు 31: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తమ్మినాయుడు విద్యా సంస్థల చైర్‌పర్సన్ ఎస్.నారాయణమ్మ తెలిపారు. ఆదివారం తమ్మినాయుడు జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫేర్‌వెల్‌లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతిరావు, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అలరించిన విద్యార్థుల నృత్యాలు



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9849002949 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

జలసిరి పనులు వేగవంతం చేయండి

ఐటీడీఏ పీవో శివశంకర్

భామిని, డిసెంబరు 31: ఎన్టీఆర్ జలసిరి కింద మంజూరైన బోర్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ సిబ్బందికి సూచించారు. ఆదివారం పెద్దదిమిలి, భామినిలో జలసిరి బోర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా భామినిలో మంజూరైన బోర్లకు సంబంధించి రాత్రి, పగలు అనే తేడా లేకుండా డ్రిల్లింగ్ చేపట్టాలన్నారు. ఇక పెద్దదిమిలిలో 40 కుటుంబాలకు మంజూరైన మరుగుదొడ్లను ప్రారంభించేందుకు ప్రోత్సాహించారు. స్వచ్ఛభారత్ కింద మంజూరైన మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపుల్లో ఎటువంటి ఆటంకాలు ఉండవని తెలి పారు. ఎన్టీఆర్ జలసిరికి మండలంలో గత రెండే ళ్లగా 580 దరఖాస్తులు రాగా.. 2064 ఫీజుబులిటీ వచ్చిందని వాటిల్లో 55 బోర్లకు డ్వామా నుంచి అంచనా వేశారని ఏపీవో ఆర్.బాబూరావు తెలిపారు. 55 బోర్లను వివిధ గ్రామాల్లో డ్రిల్లింగ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీఎం రమణ, రైతులు బి.ప్రసాద్, కాంతారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు గోవిందరావు, కిరణ్, మధు, సర్పంచ్ అలజంగి రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.


జలసిరి బోర్ల డ్రిల్లింగ్ పనులు పరిశీలిస్తున్న పీవో

పీఆర్‌టీయూ క్యాలండర్ ఆవిష్కరణ


పీఆర్‌టీయూ క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పాలకొండ రూరల్, డిసెంబరు 31: స్థానిక డిప్యూటీ డీఈవో కార్యాలయంలో ఆదివారం డిప్యూటీ డీఈవో ఐ.వెంకటరావు పీఆర్‌టీయూ -2018 క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు నైతిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. ఇక స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో జి.సుబ్రహ్మణ్యం పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు ఎం.చందు, దన్నాన నారాయణరావు, శివ, రమేష్, శ్రీనివాసరావు, పాడి రామకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో కూడిన విద్యనందించండి

పాలకొండ టౌన్: విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని ఎంఈవో జి.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో యూటీఎఫ్ డైరీ, క్యాలండర్‌లను ఆవిష్కరించారు. యూ టీఎఫ్ నాయకులు టీఎన్ శివాజీ, పి.కాంతారావు మాట్లాడుతూ సంక్రాంతి నాటికి పీఆర్‌సీ, డీఏ ఎరియర్స్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి నెలనెలా పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కె.నాగేశ్వరరావు, నాగరాజు, మురళి, వి.పుష్పనాథం, పారయ్య తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం


నృత్యాలు చేస్తున్న దృశ్యం

బాలికా విద్యకు కృషి చేయండి

భామిని, డిసెంబరు 31: స్వచ్ఛంద సంస్థలు బాలికల విద్యకు కృషి చేయాలని భామిని సర్పంచ్ శ్రీదేవి కోరారు. ఆదివారం హోలీక్లబ్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ కార్యదర్శి ప్రభుదాస్ మాట్లాడుతూ.. మండలంలో పది గ్రామాల్లో లిట్‌క్లబ్ సభ్యులు, బాలికలకు ప్రతి ఆదివారం మహిళా హక్కులు, విద్య చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం బాలికలు నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవికుమార్, తదితరులు ఉన్నారు.

రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

పాలకొండ రూరల్, డిసెంబరు 31: స్థానిక వివేకానంద హైస్కూల్‌లో రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్.లక్ష్మన్నాయుడు, ఉపాధ్యక్షుడిగా పి.అప్పలాచారి, కార్యదర్శిగా కె.వి.రమణమూర్తి, ఉపకార్యదర్శిగా పి.శివప్రసాదరావు, సంయుక్త కార్యదర్శిగా ఎం.లింగాలు, కోశాధికారిగా బి.శిమ్మయ్యలు ఎన్నికయ్యారు. అనంతరం పదో పీఆర్‌సీ బకాయిలు చెల్లించే ఉత్తర్వులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు విడతల కరువు భత్యం మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. పదో వేతన సంఘం సిఫారసుల మేరకు 70 ఏళ్లు నిండిన పింఛన్‌దారులకు అదనపు పింఛన్ మంజూరు చేయాలని, 11వ పీఆర్‌సీ నియామకం చేయాలని తీర్మానించారు.

కార్మికుల సేవలు శ్లాఘనీయం

పాలకొండ టౌన్, డిసెంబరు 31: ఆర్టీసీ కార్మికుల సేవలు శ్లాఘనీయమని ఆర్టీసీ సీఐ బి.సూర్యనారాయణమూర్తి తెలిపారు. ఆదివారం డిపోలో పదవీవిరమణ చేసిన ఎంప్లాయీస్ యూనియన్ కార్మికులు ఎ.కె.రావు, డి.రమణారావ, టి.బ్రహ్మానందం, బి.రమణారావు, కె.వి.రమణ, డీఎన్‌రావులను దుశ్శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ డిపో నాయకులు బీకే మూర్తి, ఎండీ అజీమ్, ఎంవీఎస్ నారాయణ, బీఆర్ కుమార్, డీజీరావు, ఐఎస్‌రావు, కె.వెంకటి, డీవీఎస్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో అటవీశాఖ భవనం

వీరఘట్టం, డిసెంబరు 31: మండల కేంద్రంలోని అటవీశాఖ భవనం శిథిలావస్థకు చేరుకుని నిరుపయోగంగా మారింది. సుమారు పదేళ్ల కిందట రూ.6 లక్షల వ్యయంతో దీన్ని నిర్మించారు. నిర్మాణం జరిగిన అనంతరం కేవలం ఆరు నెలలు మాత్రమే దీన్ని వినియోగించారు. అనంతరం ఈ భవనాన్ని వినియోగించకపోవడంతో ప్రస్తుతం ఇది పూర్తిగా శిథిలమై అలంకారప్రాయగా దర్శనమిస్తోంది. భవనం గోడలు బీటలు వారడంతోపాటు తలుపులు, ద్వారాలను సైతం గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. పరిసరాలు పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండి పాములకు నిలయంగా మారాయి. భవనం వినియోగంలో లేకపోవడంతో అటవీశాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతవాసులు కోరుతున్నారు.


కూలేందుకు సిద్ధంగా అటవీశాఖ భవనం

వృథాగా మినరల్ వాటర్ ప్లాంట్


నిరుపయోగంగా మినరల్ వాటర్‌ప్లాంట్

సీతంపేట రూరల్, డిసెంబరు 31: గిరిజన విద్యార్థులకు శుద్ధజలాలు అందివ్వాలనే ఉద్దేశంతో ఐటీడీఏ ఆధ్వర్యంలో పొల్ల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ వృథాగా మారింది. మరమ్మతులకు గురై ఏళ్లు గడుస్తున్నా.. ఇంతవరకు ఎవరూ పట్టించుకోకపోవడంతో గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 340 మంది విద్యా ర్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి సురక్షిత నీరు అందడం లేదు. దీంతో తరచూ రోగాలపాలవుతున్నారు. దీనిపై ఐటీడీఏ అధికారులు దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

అలరించిన నాటక ప్రదర్శనలు

పాలకొండ రూరల్, డిసెంబరు 31: స్థానిక ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సత్యసాయి నాట్య కళామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటక ప్రదర్శనలు విశేషంగా అలరిస్తున్నాయి. ఆదివారం ప్రదర్శించిన పౌరాణిక ఏకపాత్రాభినయాలు ఆకట్టుకున్నాయి. పాలకొండ, వీరఘట్టం, బూర్జ మండలాలకు చెందిన నూతన కళాకారులు సత్యహరిశ్చంద్ర, చింతామణి నాటకాల్లో విభిన్నపాత్రలను ఏకపాత్రాభినయంలో పోషించారు. అనంతరం మొదటి మూడు ప్రదర్శనలకు బహుమతులను అందజేసి, కళాకారులను సన్మానించారు. సృసాయి సేవాసమితి సభ్యులు ఎన్.వి.రమణ, నాట్య కళామండలి సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు అందించాలని వైసీపీ డిమాండ్

భామిని, డిసెంబరు 31: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మేరకు అర్హులైన వారందరికీ పింఛన్లు అందించాలని వైసీపీ మండల కన్వీనర్ తోట సింహాచలం డిమాండ్ చేశారు. ఆదివారం భామిని మండల కేంద్రంలో వైసీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2వ తేదీ నుంచి జరగనున్న జన్మభూమిలో పంచాయతీవారీగా అర్హుల జాబితాను సిద్ధం చేసి పింఛన్ల కోసం అధికారులను నిలదీయాలన్నారు. పథకాలపై ప్రశ్నించాలని, దీనికి ఏ పంచాయతీ పరిధిలో ఆ పంచాయతీ కార్యకర్తలు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కె.చిరంజీవులు, రామారావు, పాల్‌మాస్టర్, కృష్ణారావు, బి.రమేష్, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

సినిమాలు

పాలకొండ
శ్రీరామకళామందిర్ - హలో
శ్రీవెంకటగౌరి- ఎంసీఏ

వీరఘట్టం
బీఎంఆర్- ఒక్కక్షణం

శ్రీకాకుళం

నిత్యం పర్యాటకుల తాకిడే..

గార మండలంలోని బౌద్ధక్షేత్రాలకు నిత్యం పర్యాటకు తాకిడి ఎక్కువగా ఉంటోంది. ఏడాదిలో అన్ని కాలాల్లో ఇక్కడికి వచ్చే పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. చుట్టూ పచ్చదనం హోయలతో తొణికిసలాడే ప్రాంతంలో గడిపేందుకు ప్రకృతి ప్రేమికులు, చిన్నారులు ఇష్టపడతారు.

-గార



గార - శ్రీకాకుళం రూరల్

ఏపీఎస్ ఆర్టీసీ సర్వీసుల వేళలు



శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలకు వెళ్లే ఆర్టీసీ సర్వీసుల వివవరాలు సమగ్రంగా మీకోసం..

శ్రీకాకుళం నుంచి విజయవాడ వైపు...

బస్సు నంబర్	సమయం	బస్సు	ఊరు
2971	ఉ.5.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
2955	ఉ.6.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
3090	ఉ.7.15	అల్ట్రాడీలక్స్	విజయవాడ
3079	ఉ.8.15	అల్ట్రాడీలక్స్	విజయవాడ
3048	ఉ.11.45	అల్ట్రాడీలక్స్	విజయవాడ
2974	సా.4.00	సూపర్‌లగ్జరీ	హైదరాబాద్
3088	రా.9.15	అల్ట్రాడీలక్స్	విజయవాడ
3074	రా.9.30	సూపర్‌లగ్జరీ	విజయవాడ
3055	రా.7.30	అల్ట్రాడీలక్స్	విజయవాడ
2924	రా.7.00	సూపర్‌లగ్జరీ	ఒంగోలు
2983	రా.8.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
3050	రా.8.30	సూపర్‌లగ్జరీ	విజయవాడ
2969	రా.9.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ

రాజమండ్రి వైపు వెళ్లే సర్వీసులు

27068	ఉ.8.15	మెట్రో ఏసీ	రాజమండ్రి
2806	ఉ.8.45	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3105	ఉ.9.45	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3094	ఉ.10.40	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
27070	ఉ.11.45	మెట్రో ఏసీ	రాజమండ్రి
3092	మ.12.30	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3107	రా.10.30	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
27074	సా.4.45	మెట్రో ఏసీ	రాజమండ్రి
3098	రా.10.30	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
2808	రా.10.00	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3077	సా.6.39	అల్ట్రాడీలక్స్	భద్రాచలం
36542	సా.4.00	డీలక్స్	భద్రాచలం

కాకినాడ వైపు వెళ్లే సర్వీసులు

3083	ఉ.7.00	అల్ట్రాడీలక్స్	రావులపాలెం
3103	ఉ.9.00	అల్ట్రాడీలక్స్	అమలాపురం
3085	ఉ.10.15	అల్ట్రాడీలక్స్	రావులపాలెం
27082	ఉ.10.55	మెట్రోఏసీ	కాకినాడ
2862	రా.8.15	అల్ట్రాడీలక్స్	ఆర్‌సీపీఎం
3096	రా.9.45	అల్ట్రాడీలక్స్	అమలాపురం
3109	రా.10.30	అల్ట్రాడీలక్స్	అమలాపురం
2808	రా.11.00	అల్ట్రాడీలక్స్	ఆర్‌సీపీఎం

రాజధాని ప్రాంతాలకు వెళ్లే సర్వీసులు

3355	సా.4.00	అమరావతి ఏసీ	హైదరాబాద్
3363	సా.6.30	గరుడప్లస్ ఏసీ	హైదరాబాద్
2930	రా.7.30	ఇంద్ర ఏసీ	గుంటూరు

విచారణ కేంద్రం : 08942-223188
ప్రజా సంబంధాల అధికారి : 8341092999
డిప్యూటీ సీటీఎం : 9959225605

లక్ష్యానికి చేరుకునేందుకు..

- గ్రామాల్లో చురుగ్గా పారిశుధ్య పనులు
- ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి
- అంపోలుకు గుర్తింపునకు స్ఫూర్తిగా..

గార , డిసెంబర్ 31 : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పారిశుధ్య పనులు గత వారం రోజులుగా చురుగ్గా నిర్వహిస్తున్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం, పారిశుధ్య పనులను ప్రత్యేక డ్రైవ్‌గా చేపడుతున్నారు. ఇందుకుగాను పంచాయతీలకు ప్రత్యేకాధికారులను కూడా నియమించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో కాలువల్లో చెత్తను తొలగించడం, తాగునీటి వనరుల వద్ద క్లోరినేషన్ చేపట్టడం చేస్తున్నారు. మరోవైపు కలెక్టర్ నిర్ధేశించిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యాలను కూడా సాధించేందుకు పంచాయతీలు పోటీ పడుతున్నాయి. ముఖ్యంగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన అంపోలుతో పాటు కళింగపట్నం, శ్రీకూర్మం, సతివాడ, అంబళ్లవలస, తూలుగు, శాలిహుండం, బూరవెల్లి, బోరవానిపేట, పోర్టు కళింగపట్నం, పూసర్లపాడు, అంబటివానిపేట తదితర పంచాయతీల మధ్య పోటీ వాతావరణం నెలకొంది. బహిరంగ మలవిసర్జనలేని గ్రామాలుగా రూపకల్పనకు ఆయా పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారు. ఇప్పటికే కలెక్టర్ ఆదేశాలతో కళింగపట్నం పంచాయతీ, పోర్టు కళింగపట్నం పంచాయతీ , గార పంచాయతీలను ఓడిఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం గారలో సర్పంచ్ బడగల వెంకటప్పారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లపై చెత్తాచెదారాలను తొలగించి పరిశుభ్రం చేయించారు. ఈనెల 2 నుంచి గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో కూడా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం చేశారు.



గారలో పారిశుధ్య పనులు చేపడుతున్న దృశ్యం



కేక్ కట్ చేస్తున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు

శాంతాకల్యాణ్ అనురాగ నిలయంలో...

నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీ

డేఅండ్‌నైట్ జంక్షన్, డిసెంబరు 31: రెడ్‌క్రాస్ అనుబంధ సంస్థ శాంతాకల్యాణ్ అనురాగనిలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేష్‌బాబు సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు అనురాగనిలయంలోని అనాథ చిన్నారుల నడుమ ఈ వేడుకలు జరుపుకున్నారు. తొలుత నూతన సంవత్సర కేక్‌కు క ట్ చేశారు. చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు చక్కగా చదువుకొని ఉన్నతస్థితిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, మహేష్‌బాబు సేవాసమితి అధ్యక్షుడు ఉంకిలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సంక్షేమ సంఘ సేవలు భేష్

శ్రీకాకుళం సిటీ, డిసెంబరు 31: పోలీస్ సంక్షేమ సంఘం సేవలు భేష్ అని డీఎస్పీ భీమారావు కొనియాడారు. నగరంలో ఆదివారం సంఘం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన సంఘం మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా పదవీవిరమణ పొందిన పోలీస్ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ సంఘ సభ్యులకు చేదోడువాదోడుగా ఉండేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. నగరంలో బెహరా మనోవికాస కేంద్రానికి ఇన్వర్టర్ ఇచ్చేందుకు నిర్ణయించారు.



సన్మానిస్తున్న దృశ్యం



విజేతలతో న్యాయవాది ఇందిరాప్రసాద్

మంచి క్రీడాకారులుగా తయారుకండి

శ్రీకాకుళం సిటీ, డిసెంబరు 31: మంచి ఆరోగ్యంతోనే క్రీడాకారులుగా తయారుకాగలరని... ఆరోగ్యమే నిజమైన సంపద అని శ్రీకాకుళం విశ్రాంత లోక్‌అదాలత్ న్యాయవాది, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ జి.ఇందిరాప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని గొంటివీధి జంక్షన్‌లో స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీలో లితాదేవి మెమోరియల్ జిల్లాస్థాయి ఓపెన్ చదరంగం పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఫిడే రేటింగ్ క్రీడాకారులతో పాటు వర్ధమాన, సీనియర్, మహిళా క్రీడాకారులు ఉత్సాహంగా ఐదు రౌండ్లపాటు తలపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ఇందిరాప్రసాద్ పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో చెస్ కోచ్ బేరి చిన్నారావు, పలువురు తల్లిదండ్రులు, చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

- **టోర్నీ విజేత మహావీర్ హిరావత్..**

టోర్నీ విజేతగా మహావీర్ హిరావత్ నిలిచారు. తరువాత స్థానాల్లో విజేతలుగా బి.పూర్ణచంద్ర, బేరి ఉష, పీఎస్‌వీ చేతన్, ఏవీఎస్ కౌషిక్, గీతా హిరావత్, టి.విజయలక్ష్మి నిలిచారు. బాలబాలికల్లో విజేతగా పీఎస్‌వీ చేతన్, కె.జితేంద్ర, జేబీఎన్‌ఎస్ భవ్యంత్, ఆరంగి మోఘన, బి.సాయిసంకీర్త్ , ఎం.కిషోర్, పూడి వెంకట్, టీవీఎం సుశాంత్‌రెడ్డి నిలిచారు.

టైమ్‌స్కేల్‌ను అమలు చేయండి

పలాస, డిసెంబర్31:కాంట్రాక్టు అధ్యాపకులకు కనీస టైమ్‌స్కేల్‌ను అమలుచేయాలని అధ్యాపకుల సంఘ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్.దొరబాబు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పలాసలో విలేఖరులతో మాట్లాడుతూ రెగ్యులర్ అధ్యాపకుల మాదిరిగా రిటైర్‌మెంట్ వయస్సు 60ఏళ్లకు పెంచాలని డిమాండ్‌చేశారు. 27 సీఎల్ ఉండేవిధంగా చర్యలు తీసు కోవా లని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు హనుమంతు రామ్మోహన్‌దొర, సహకార్యదర్శి కేఆర్‌ఎన్ ఠాగూర్, మీడియా ఇన్‌చార్జి రాంప్రసాద్, భారతి, కొండల మధుబాబు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ నిర్వాసితులను ఆదుకోండి

పలాస,డిసెంబర్31: మున్సిపాల్టీ పరిధిలో గల ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ఇళ్లు, దుకాణాలను కోల్పోతున్న నిర్వా సితులను ఆదుకోవాలని బాధితులు కె.లొడ్డుకేశ్వరపండా, యు.చలపతిరావు, రవిప్రసాద్, ఎస్.బాబూరావు, మనోజ్‌కుమార్‌పండా, ప్రసాద్‌పండా, రామకృష్ణ ఆదివా రం ఎమ్మెల్యే గౌతు శివాజీకి వినతిపత్రం అందజేశారు.ఇళ్లు కోల్పోతున్న వారికి వేరే చోట గృహాలు, దుకాణాలు కేటాయించాలని కోరారు. ఈ విషయంపై అధికారులతో చర్చిస్తానని ఎమ్మెల్యే శివాజీ తెలిపారు.

ప్రమాదాల నివారణకు స్టాపర్స్

ఎచ్చెర్ల, డిసెంబరు 31: జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం అవసరమైన చర్యలు తీసుకుంటోంది. కేశవరావుపేట పంచాయతీ బాబాయ్ హోటల్ సమీపంలో జాతీయ రహదారిపై ఇటీవల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటిని నివారించేందుకు ఎస్ఐ వై.కృష్ణ పర్యవేక్షణలో ఆదివారం స్టాపర్స్ ఏర్పాటుచేశారు.



స్టాపర్స్ ఏర్పాటుచేస్తున్న ఎస్ఐ కృష్ణ



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9440115929కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం

ఇంధన శాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు

పిషిని, (రణస్థలం) డిసెంబరు 31: ప్రజల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం పాటుపడుతోందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఇంధన శాఖమంత్రి కిమిడి కళావెంకటరావు అన్నారు. ఆదివారం పిషిని వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్, రక్షిత తాగునీటి పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా పిషిని వద్ద రూ 1.9 కోట్ల వ్యయంతో దీనిని ఏర్పాటు చేశామన్నారు. మెరుగైన విద్యుత్ అందించేందుకు విజయనగరం జిల్లా మరడాం వద్ద విద్యుత్‌సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. విద్యుత్ ఆదా, వినియోగంలో దేశంలో మన రాష్ట్రం ప్రథమస్థానంలో ఉందన్నారు. నిరుపేదలకు చంద్రన్న బీమా ఎంతో భరోసాగా నిలిచిందన్నారు. ఈసారి జన్మభూమి కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలో 2000 పింఛన్లు అందిస్తామన్నారు. ప్రతి ఇంటికీ కొళాయి ఇచ్చే ప్రణాళిక ఉందని స్పష్టం చేశారు. బీసీ మహిళలు వివాహం చేసుకుంటే రూ.40వేలు, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మహిళల వివాహానికి ప్రభుత్వం రూ.50 వేలు సహాయం అందిస్తుందని స్పష్టం చేశారు. జలయజ్ఞం పేరట రూ.లక్ష కోట్లు దోచుకున్న వైసీపీ నేత జగన్మోహన్‌రెడ్డి కోర్టులు చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. రూ.15 కోట్ల వ్యయంతో ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలో రణస్థలం, జి.సిగడాం, లావేరు, ఎచ్చెర్ల మండలాలకు తాగునీటి సమస్య పరిష్కరించామని డీఈ సూర్యనారాయణ తెలిపారు. ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్, డీజీఎం ఆనందరావు, ఎస్ఈ సత్యనారాయణ, ఏడీ మధు, యోగేశ్వరరావు, తహసీల్దార్ కె.శ్రీరాములు, ఏఈ దుర్యోధనరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కళావెంకటరావు

కోడి పందేలు ఆడితే చర్యలు

రణస్థలం, డిసెంబరు 31: కోడి పందేలు ఆడితే చట్టపరమైన చర్యలు తప్పవని జేఆర్‌పురం ఎస్ఐ వి.సత్యనారాయణ అన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో పక్కా నిఘా ఉందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కోడి పందేలు ఆడితే చర్యలు తీసుకోవడానికి ఒక కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీలో తహసీల్దార్, ఎస్ఐ, వీఆర్వోలు ఉంటారని స్పష్టం చేశారు.

యువత సందడే సందడి

రణస్థలం, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం యువతీ, యువకులు కేక్‌లు, రంగులు, గ్రీటింగ్స్ కార్డుల కొనుగోలుతో మార్కెట్ కళకళలాడింది. చిన్నారులు, పెద్దలు తేడా లేకుండా పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి, కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు ఉత్సాహం చూపారు. అర్ధరాత్రి కేక్‌లు కట్ చేసి ఆనందంగా సంబరాలు చేసుకున్నారు.


కేకులు కొనుగోలు చేస్తున్న యువకులు

2 నుంచి జన్మభూమి కార్యక్రమాలు

రణస్థలం, డిసెంబరు 31: ఈనెల 2 నుంచి జన్మభూమి కార్యక్రమాలు జరగనున్నాయి. 2న మహంతిపాలెం, కృష్ణాపురం, రావాడ , 3న దేరాసం, వల్లభరావుపేట, కోష్ట, పిషిని, 4న సంచాం, సీహెచ్ రాజాం, మరువాడ, ఎన్‌సీఆర్‌పురం, 5న వీఎన్‌పురం, ఎర్రవరం, తెప్పలవలస, కొచ్చెర్ల , 6న వేల్పురాయి, అర్జునవలస, బంటుపల్లి, తిరుపతిపాలెం, 7న రణస్థలం, 8న కొవ్వాడ, కోటపాలెం, అల్లివలస, జీరుపాలెం, 9న పైడిభీమవరం, నారువ, 10న పాతర్లపల్లి, కమ్మసిగడాం, కొండములగాం, 11న జేఆర్‌పురం పంచాయతీల్లో నిర్వహించనున్నారు.

గోవిందను పరామర్శించిన మంత్రి కళా

లావేరు , డిసెంబరు 31: లావేరు గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు లంకలపల్లి గోవిందరావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆదివారం ఇంధన శాఖ మంత్రి కిమిడి కళా వెంకటరావు పరామర్శించారు. ఈ సందర్భంగాఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు ముప్పిడి సురేష్, ఏఎంసీ చైర్మన్ ఐ.తోటయ్యదొర, మీసాల వెంకటరమణ, పిన్నింటి మధుబాబు, ఆర్. ప్రకాశరావు, పి. శ్రీరాములనాయుడు, లంక రాంబాబు, ఎం. శంకరరావు, జి.మహేశ్వరరావున్నారు.

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి

జి.సిగడాం, డిసెంబరు 31: తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాష్ట్రంలో సుపరిపాలనతోపాటు, రాష్ట్రాభివృద్ధిసాధ్యమని జిల్లా సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు కంచరాన సూరన్నాయుడు అన్నారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మండలంలో 1500 కిలో మీటర్ల మేర సీసీ రహదారులను నిర్మించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తోందన్నారు. తోటపల్లి, మడ్డువలస జలాశయాల ద్వారా రైతులకు సాగునీరు అందించి ముఖ్యమంత్రి రైతు బాంధవుడుగా నిలిచారన్నారు. జనవరి 2 నుంచి నిర్వహించనున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

సాధికార మిత్రలు వారధులుగా పనిచేయాలి


లావేరులో మాట్లాడుతున్న ఎంపీడీవో కిరణ్‌కుమార్

లావేరు , డిసెంబరు 31: మండలంలో ఇప్పటికే ఎంపిక చేసిన సాధికార మిత్రలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేసి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాని ఎంపీడీవో ఎం.కిరణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం వెలుగు కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా శిబిరంలో మాట్లాడారు. పభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మరుగుదొడ్ల నిర్మాణాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్వయం సహాయాక సంఘాల ఖాతాల్లో ఉన్న డబ్బుతో తొలుత మరుగుదొడ్లు నిర్మించుకుంటే.. పూర్తైన ఒకటి రెండు రోజుల్లో వారి ఖాతాలకు ప్రభుత్వం బిల్లులను జమచేస్తుందన్నారు. జనవరి 2 నుంచి 11 వరకు జరగనున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో మహిళా సంఘాలు సభ్యులు అధికసంఖ్యలో పాల్గొనేలా చేయాలన్నారు. ఏపీఎం బీవీ సుబ్బయ్యానాయుడు , మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి, వెలుగు సిబ్బంది మోహన్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవలో బెజ్జిపురం యూత్ క్లబ్

లావేరు , డిసెంబరు 31: సమాజ సేవే లక్ష్యంగా బెజ్జిపురం యూత్‌క్లబ్ 37ఏళ్లుగా పయనిస్తోందని యూత్‌క్లబ్ డైరెక్టర్ ఎం.ప్రసాదరావు అన్నారు. ఆదివారం 2017ముగుస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1098 చైల్డ్‌లైన్ ప్రాజెక్టుద్వారా 15మండలాల్లో బాలకార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, బాలికలపై అత్యాచారాల నిర్మూలనకు ప్రాజెక్టుద్వారా అవగాహన కల్పించి, ప్రత్యేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. 400 మంది బాల కార్మికులను గుర్తించివిముక్తి కల్పించామన్నారు.హెచ్ఐవీ సోకిన సుమారు 1479 మందిని గుర్తించి ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యాన్ని అందించామన్నారు. సుమారు 400 మందికి జీవనోపాధి కల్పించి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్ది, ఉపాధి కల్పించామని తెలిపారు. గోగుకిరణాలు ప్రాజెక్టు ద్వారా రణస్థలం, లావేరు మండలాల మహిళలకు కుట్లు అల్లికలు, బ్యాగుల తయారీలో శిక్షణ ఇచ్చిస్వయం ఉపాధి కల్పించామన్నారు. వచ్చే ఏడాది మరో వెయ్యి మందికి శిక్షణ ఇస్తామన్నారు. పోతయ్యవలస, గుర్రాలపాలెం, చిగిరికొత్తపల్లిలో శతశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలుచేపట్టి మార్చి31కి ఓడీఎఫ్‌గాతీర్చిదిద్దుతామన్నారు. సభ్యులు కె.ధర్మారావు, సోమినాయుడు, జి.అప్పలనాయుడు, డి.శ్రీనివాసరావు, ఐ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న యూత్‌క్లబ్ డైరెక్టర్ ప్రసాదరావు

మునిపేటలో వరికుప్ప దగ్ధం

చిలకపాలెం(ఎచ్చెర్ల), డిసెంబరు 31: మండలంలోని చిలకపాలెం పంచాయతీ మునిపేటలో ఆదివారం వరికుప్ప దగ్ధమైంది. గ్రామానికి చెందిన మొకర త్రినాధ ఎకరా పొలంలోని వరిని కోసి నూర్చేందుకు సిద్ధంగా ఉంచాడు. పిల్లలు ఆట్లాడుకుంటుండగా ఈ అగ్నిప్రమాదం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. రణస్థలం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు. ఆస్థినష్టం సుమారు నష్టం 30 వేల రూపాయలు ఉంటుందని అంచనా. తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

గ్రామాభివృద్ధికి ప్రజలంతా సహకరించండి

దవళపేట(జి.సిగడాం), డిసెంబరు 31: గ్రామాభివృద్ధికి గ్రామస్థులంతా సహకరించాలని సర్పంచ్ కంచరాన సూరన్నాయుడు అన్నారు. ఆదివారం దవళపేట ప్రధాన వీధిలో రోడ్డు విస్తరణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రహదారిపై, కాలువలపై అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు రూ. 10 లక్షల జడ్పీ నిధులతో వీధి కుళాయిలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో మంత్రి కిమిడి కళావెంకటరావు చొరవతో అన్ని మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.


రహదారి విస్తరణ పనులు చేపడుతున్న దృశ్యం

ఎచ్చెర్ల మండలంలో జన్మభూమి షెడ్యూల్

ఎచ్చెర్ల, డిసెంబరు 31: టీడీపీ అధికారంలోనికి వచ్చిన తర్వాత ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మండలంలో జనవరి 2న ఎస్ఎస్ఆర్‌పురం, అజ్జరాం, బొంతలకోడూరు గ్రామాల్లో, 3న కుప్పిలి, బుడగట్లపాలెం, అరిణాం అక్కివలస, అల్లినగరం గ్రామాల్లో, 4న ఎస్ఎంపురం, కేశవరావుపేట, ఇబ్రహీంబాద్, పూడివలస గ్రామాల్లో 5న తోటపాలెం, కొంగరాం, ఎచ్చెర్ల, చిలకపాలెం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. 6న ధర్మవరం, ముద్దాడ, కుశాలపురం గ్రామాల్లో, 8న తమ్మినాయుడుపేట, ఫరీద్‌పేట, కొయ్యాం, బడివానిపేట గ్రామాల్లో, 9న కొత్తపేట, దోమాం, డి.మత్స్యలేశం, భగిరధీపురం, 10న జరజాం, పొన్నాడ గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

ఘనంగా అయ్యప్ప అంబలం పూజ

ఆమదాలవలస రూరల్, డిసెంబర్31: కొల్లివలస గ్రామంలో సాయిస్వామి నివాసంలో అయ్యప్ప అంబలం పూజ ఆది వారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో రమణయ్య, రాజు, శ్రీనివాస స్వాములు గురుస్వాములు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న స్వాములు

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

ఆమదాలవలస, డిసెంబరు31: నూతన సంవత్సర వేడుకలకు ఆమదాలవలస పట్టణం సిద్ధమవుతోంది. ఇప్పటికే అభిమానులకు, నాయకులకు, ఉన్నతాధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు సిద్ధమయ్యారు. మిఠాయి షాపులన్నీ వినియోగదారులను ఆకర్షించే విధంగా ప్రత్యేక అలంకారణతో ముస్తాబు చేశారు. ప్రభుత్వ విప్ కూన రవి కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, మాజీ మంత్రి తమ్మినేని సీతారాం, మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, ఎంపీపీ తమ్మినేని భారతమ్మ గృహాల్లో స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ఆదివారం అర్ధరాత్రి పట్టణం, గ్రామాల్లో ప్రజలు అత్యంత ఉత్సాహంతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.

మార్కెట్‌లో నూతనసంవత్సర హడావుడి

పొందూరు, డిసెంబరు 31: నూతన సంవత్సర హడావుడి మార్కెట్‌లో మొదలైంది. మండల కేంద్రంలోని మహరాజ మార్కెట్‌లో పళ్లు, స్వీట్లు దుకాణాల వద్ద సందడి నెలకొంది. రంగవల్లికల కోసం రంగుల విక్రయ కేంద్రాలవద్ద విద్యార్థినులు, యువతులు హడావుడి కనిపించింది. బొకేలు, పువ్వుల దుకాణాలు విక్రయదారులతో కిటకిటలాడాయి.





విప్ కార్యాలయం వద్ద ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం, గాజులకొల్లివలసలో సైకత శిల్పం చెక్కుతున్న దృశ్యం

ఆమదాలవలస రూరల్, డిసెంబరు 31: గాజులకొల్లివలస గ్రామ సమీపంలో సంగమేశ్వర ఆలయం వద్ద 2018 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ గేదెల హరికృష్ణ సైకత శిల్పాన్ని చెక్కారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా?
అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9440166123 నెంబర్ కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

మరుగుదొడ్ల నిర్మాణాలపై మోటివేషన్



ర్యాలీ నిర్వహిస్తున్న ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

పొందూరు, డిసెంబరు 31: మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలంటూ ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు చేపట్టిన మోటివేషన్ కార్యక్రమం మండలంలో రెండో రోజు నిర్వహించారు. రాపాక, దళ్లవలస, పొందూరు, పెనుబర్తి తదితర గ్రామాల్లో విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి మరుగుదొడ్లు నిర్మించాలంటూ కోరారు. మరుగుదొడ్ల ఆవశ్యకత, ప్రయోజనాలను వివరించారు. గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, సర్పంచ్‌లు, కార్యదర్శులు, ట్రిపుల్ ఐటీ ఆధ్యాపకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు వితరణ



బాధితులకు సాయం అందిస్తున్న దృశ్యం

పొందూరు, డిసెంబరు 31: బి.కంచరాం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన అగ్ని బాధితులకు రాష్ట్ర పంచాయతీ ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల సంఘం వితరణ అందించింది. సంఘం జాతీయ అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ ఆధ్వర్యంలో బాధితులకు బియ్యం, నూతన వస్త్రాలు, వంటపాత్రలు అందించారు. కార్యక్రమంలో వి.అప్పలనాయుడు, సన్యాసినాయుడు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

సుగర్ ఫ్యాక్టరీని తక్షణమే తెరిపించండి

ఆమదాలవలస రూరల్, డిసెంబరు 31: మూతపడిన ఆమదాలవలస సహకార చక్కెర కార్మాగారాన్ని తక్షణమే తెరిపించాలని లోక్‌సత్తా నియోజకవర్గ కన్వీనర్ తమ్మినేని అన్నంనాయుడు కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కార్మాగారాన్ని సహకార రంగంలో తెరిపించాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టమైన తీర్పును ఇచ్చినప్పటికీ ప్రభుత్వం తప్పించుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కోర్టు తీర్పును అమలు చేయకుంటే ఉల్లంఘన కిందనే వస్తుందని అన్నారు. వంశధార రిజర్వాయర్ నిర్మాణం పేరిట ఉన్నఫళంగా గ్రామాలను ఖాళీ చేయించి నిర్వాసితులకు సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం, యంత్రాంగం విఫలమైందని ఆరోపించారు. నిర్వాసితులకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు చక్కెర కార్మాగారం సహకార రంగంలో తెరిపించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కింతలి త్రినాథరావు, బొణిగి హరీష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తమ్మినేని అన్నంనాయుడు

నిర్వాసితులకు అండగా నిలుస్తాం





మాట్లాడుతున్న చైర్‌పర్సన్ గీత, నిర్వాసితులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ బాబ్జీరావు

ఆమదాలవలస రూరల్, డిసెంబరు 31: వంశధార రిజర్వాయర్ నిర్మాణంలో సర్వం కోల్పోయిన బాధితులకు తాగునీరు అందిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత తెలిపారు. చైర్‌పర్సన్ ఆదివారం తన చాంబర్‌లో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వాసితులకు గాజుకొల్లివలసలో ఇళ్ల స్థలాలు కేటాయించిందని చెప్పారు. ఇందులో ఇళ్ల నిర్మాణం చేపడుతున్న వారి విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ విప్ రవికుమార్ ఆదేశాలతో తాగునీరు అందిస్తున్నామని తెలిపారు.

ఆమదాలవలస రూరల్, డిసెంబరు 31: వంశధార నిర్వాసితులకు అండగా నిలుస్తామని తహసీల్దారు ఎస్.బాబ్జీరావు అన్నారు. గాజులకొల్లివలస, జొన్నవలసలో నివాసం ఉంటున్న నిర్వాసితులకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితులు అధైర్యపడవద్దని, గత గ్రామంకంటే మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. నిర్వాసితులు ఇళ్ల నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే నిర్వాసితులకు మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. పంపిణీ కార్యక్రమంలో ఎలెక్షన్ డీటీ రమేష్‌బాబు, ఆర్ఐ లత, వీఆర్వో టి.శ్యామ్, రమణ, కృష్ణ, పట్టాబి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆనందమే ఆరోగ్యం





బహుమతులు అందిస్తున్న చైర్‌పర్సన్, నృత్యాలు చేస్తున్న చిన్నారులు

ఆమదాలవలస, డిసెంబరు 31: ఆనందంతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఆనంద ఆదివారం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో ఒత్తిడి ఎదుర్కోవలసి ఉంటుందని, వాటి నుంచి బయట పడేందుకు ఆనంద ఆదివారం కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈసందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో కమిషనర్ బొడ్డేపల్లి రాము, మేనేజరు కె.శ్రీనివాసరావు, తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, బీవీ రమణమూర్తి, బోయిన సునీత, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బోధనలోనే మెలకువలు నేర్పండి

ఆమదాలవలస, డిసెంబరు 31: విద్యార్థులకు నైపుణ్య మెలకువలను నేర్పించి రానున్న పదో తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము సూచించారు. పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ విధానం తరగతులను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ స్టడీ సెంటర్‌లో 50 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. వీరికి ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. ఓపెన్ స్కూల్ విధానం ద్వారా బాగా చదువుకుని అధిక మార్కులు సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కోర్సు కన్వీనర్ కె.రాజారావు, తెలుగు ఉపాధ్యాయులు పి.మోహనరావు ఉన్నారు.



తరగతులను పరిశీలిస్తున్న కమిషనర్ రాము

అగ్ని బాధితులకు ఇళ్ల మంజూరుకు కృషి



బాధితులకు వస్త్రాలు అందిస్తున్న ప్రమీల

పొందూరు, డిసెంబరు 31: అగ్ని బాధితులకు తక్షణమే ఐఏవై గృహాల మంజూరుకు కృషి చేస్తానని విప్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల స్పష్టం చేశారు. బి.కంచారాం గ్రామంలో అగ్ని బాధితులకు ఆమె ఆదివారం పరామర్శించారు. వారికి వస్త్రాలు అందించారు. అగ్ని ప్రమాద విషయాన్ని విప్‌దృష్టికి తీసుకువెళ్లగా ఇళ్లు మంజూరు చెయ్యాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయాన్ని వెంటనే అందించాలని కోరారు. ఆమె వెంట సర్పంచ్ వండాన సత్యం, వి.మురళి, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల మేరకు
ఉత్సవాలు నిర్వహించాలి

బూర్జ, డిసెంబరు 31: గ్రామాల్లో సంవత్సరాంత వేడుకలను ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించాలని ఎస్ఐ జనార్ధనరావు తెలిపారు. ఆదివారం మండలంలో మదనాపురం, పాలవలస, కొల్లివలస, ఉప్పినివలస గ్రామాల్లో పర్యటించి గ్రామస్థులతో మాట్లాడారు. సంక్రాంతి పండగ దృష్ట్యా ఎటువంటి కోడి పందెంలు, గొర్రె పందెంలు నిర్వహించ కూడదన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రి పది గంటల తరువాత వేడుకలు నిర్వహించినా, మైకులు పెట్టి హంగామా చేయకూడదన్నారు.

పాతపట్నం

చంద్రన్న బీమా చెక్కు పంపిణీ

కొత్తూరు, డిసెంబరు, 31: ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందిన బాణాల చంటి, సంతోష్ పట్నాయిక్ కుటుంబసభ్యులకు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎ.బైరాగినాయుడు ఆదివారం చంద్రన్న బీమా చెక్కులను అందజేశారు. సర్పంచ్ శంకరరావు, ఎంపీటీసీ సభ్యుడు భగవాన్‌దాస్‌నాయుడు, బీమా మిత్ర చిన్నమ్మడు ఉన్నారు.



'అభివృద్ధికి చిరునామా టీడీపీ'



భక్తుల క్యూలైన్ షెడ్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కలమట

పాతపట్నం, డిసెంబరు 31 : సర్వత్రా అభివృద్ధికి చిరునామాగా టీడీపీపాలనగా నిలుస్తుందని ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. స్థానిక కోర్డుకూడలిలో నిర్మితమైన ప్రభుత్వ ప్రాంతీయ పశువైద్యశాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. అంతకు ముందు స్థానిక నీలమణి దుర్గ ఆలయంలో భక్తుల సౌజన్యంతో నిర్మితమైన భక్తుల క్యూ లైన్ షెడ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ప్రాంతీయ పశువైద్యశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాంతీయ పశువైద్యశాలలో ఏడీ నియామకాలతో క్షేత్రస్థాయిలో పటిష్టమైన పర్యవేక్షణఏర్పడి పాడిరైతుకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. పాడిపరిశ్రమ ప్రోత్సాహకదిశగా ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను పాడిరైతాంగం వినియోగించుకోవాలన్నారు. పాడిపరిశ్రమతో స్వల్పకాలంలోనే అధిక ప్రయోజనాలు ఆదాయాభివృద్ధి సాధ్యపడతాయన్నారు. పశుసంవర్ధకశాఖ ఏడీ మండ లోకనాథం మాట్లాడుతూ... ఈ భవన నిర్మాణం రూ.36లక్షల వ్యయంతో ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ వారిచే నిర్మితమైందన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ కొల్లా శారద, మాజీ ఎఎంసీ అధ్యక్షుడు కొంచాడ వీరభద్రరావు, టీడీపీ మండలఅధ్యక్ష, కార్యదర్శులు పైల లక్ష్మయ్య, శివాల చిన్నయ్య, ఎంపీడీవో బి.చిన్నమ్మడు, తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, సర్పంచ్ ప్రతినిధి పైల బాబ్జీతో పాటు అధికసంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'జన్మభూమి'ని పటిష్టంగా చేపట్టండి



మాట్లాడుతున్న తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు

పాతపట్నం, డిసెంబరు 31: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పటిష్ట పర్యవేక్షణలో చేపట్టాలని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జన్మభూమి మాఊరు కార్యక్రమ నిర్వాహణపై క్షేత్రస్థాయి సిబ్బందితో అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనవరి 2 నుంచి 11వరకూ పదిరోజుల పాటు రోజుకో ప్రత్యేకాంశంతో ఈ కార్యక్రమ నిర్వాహణ జరుగుతుందన్నారు. ప్రతీ పంచాయతీకు ఒకరిని బాధ్యులుగా నియమించి కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.చిన్నమ్ముడు, వ్యవసాయాధికారి ఎల్‌వీ మధు, ఈవోపీఆర్‌డీ శివాజీ పాణిగ్రాహి పాల్గొన్నారు.

గ్రామాల్లో కొత్త సంవత్సరం సందడి

సంతబొమ్మాళి, డిసెంబరు 31 : కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో గ్రామాల్లో నూసందడి వాతావరణం నెలకొంది. 2017కు వీడ్కోలు చెబుతూ 2018కి స్వాగతం పలికేందుకు గ్రామాల్లో యువకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మైక్‌సెట్లు, లైటింగ్‌లు ఏర్పాటుచేసి కేక్‌లు కట్ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ యువకులు నూతన సంవత్సరాన్ని ఎంతో వేడుకగా జరుపుకున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కాశీబుగ్గ(పలాస),డిసెంబరు 31: స్థానిక బీఈటీ స్కూల్‌లో శిష్టకరణ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ ఆదివారం అధ్యక్షుడు డబ్బీరు భవానీశంకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో వెనుకబాటుతనానికి గురైన శిష్టకరణాలను కేంద్రప్రభుత్వం ఓబీసీ జాబితాలో చేర్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్‌వీ.రమణమూర్తి, బలివాడ నాగు, శివాజీపట్నాయక్, భాస్కరరావు, సదాశివుని ప్రసాదరావు, డబ్బీరు భువనేశ్వరరావు, మూర్తి, మధు పాల్గొన్నారు.

హిరమండలంలో ఇళ్లు కూల్చివేత

హిరమండలం, డిసెంబరు 31: మేజర్ పంచాయితీ హిరమండలంలో వంశధార రిజర్వాయర్ గట్టుకు సేఫ్ జోన్ (150 మీటర్లు)కు దూరంలోని కట్టడాలను ఆదివారం అధికారులు యంత్రాలతో నేలమట్టం చేయించారు. గాంధీనగర్, పెరికి వీధి, మార్కెట్ వీధుల్లోని 95 ఇళ్లను కూల్చేశారు. అధికారులు ఇచ్చిన ముందస్తు సమాచారం మేరకు నిర్వాసితులు ముందుగానే ఇళ్లలోని సామగ్రిని వేరేచోటకు తరలించారు. మిగిలిన కుటుంబాలు సైతం ఆదివారం ఉదయం ఖాళీ చేశారు. ఇళ్ల కూల్చివేత నేపథ్యంలో నిర్వాసితుల సామగ్రిని తరలించేందుకు అధికారులు వాహనాలను ఏర్పాటు చేశారు. నిర్వాసితులు సైతం సామగ్రిని తరలించేందుకు సొంతంగా ఆటోలు, ఇతర వాహనాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ నిర్వాసితులకు హిరమండలం బస్టాండ్ వెనుక పునరావాస స్థలాలను అధికారులు మంజూరు చేశారు. స్థలాలు అప్పగించి వారం రోజులు కూడా కాకుండానే ఇళ్లు కూల్చివేడంతో నిర్వాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం పాకలు వేసుకోవడానికైనా సంక్రాంతి వరకు సమయం ఇవ్వాలని కోరినప్పటికీ అధికారులు అంగీకరించలేదు. నిర్వాసితులుగా గుర్తింపు సర్వేలో తప్పిపోయిన తొమ్మిది ఇళ్లను కూల్చివేయకుండా వదిలేశారు. తహసీల్దార్ ఎం.కాళీప్రసాదరావు పర్యవేక్షణలో కూల్చివేత కార్యక్రమం జరిగింది. పాతపట్నం సీఐ ప్రకాశ్ ఆధ్వర్యంలో ఎస్ వెంకటేశ్వరరావు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



కూల్చివేసిన నిర్వాసితుల ఇళ్లు

వికలాంగులు, వృద్ధులకు దుస్తులు



దుస్తులు పంపిణీ చేస్తున్న శివాజీ పాణిగ్రాహి

ఎల్.ఎన్.పేట, డిసెంబరు 31: లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన శివశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర ఒరియా బ్రాహ్మణసంఘం అధ్యక్షుడు శివాజీ పాణిగ్రాహి ఆదివారం గ్రామంలోని వికలాంగులు, పేదలైన వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. 2018 నూతన సంవత్సరం సందర్భంగా గ్రామంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో మానవతా దృక్పథంతో తోటివారిపై సానుభూతి కలిగి ఉండటమే కాదు.. సహయ సహకారాలను అందించాలన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఏటాను పేదవారికి దుస్తులు ఆనవాయితీ వస్తోందన్నారు. ఆయనతో పాటు సర్పంచ్ ముగడ సూర్యనారాయణ ఉన్నారు.

ఎస్టీ జాబితాలో మత్స్యకారులను చేర్పించండి



నినాదాలు చేస్తున్న మత్స్యకార సాధన కమిటీ

లేబర్‌కాలనీ (పలాస), డిసెంబరు 31: ఎస్టీ జాబితాలో చేర్పించాలని మత్స్యకారుల ఎస్టీ సాధన కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం పలాసలోని లేబర్ కాలనీలో జరిగిన సమావేశంలో సాధన కమిటీ నాయకులు మాట్లాడుతూ... అన్నిరంగాల్లో వెనుకబడిన మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్పిస్తే భవిష్యత్ తరాలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. ప్రస్తుతం విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయపరంగా వెనుకబాటుతనానికి గురికావలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జన్మభూమి కార్యక్రమాల్లో జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని, ఎంపీ, ఎమ్మెల్యేలను కలుసుకుని ఆవేదన వివరించాలని సూచించారు. రిలేనిహరదీక్షలు, రైలురోకో, రోడ్డురోకోలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశం తీర్మానించింది.కార్యక్రమంలో జిల్లా నాయకుడు మైలపల్లి లక్ష్మడు, వైసీపీ కన్వీనర్ డాక్టర్ సీదిరి అప్పలరాజు, టి.లక్ష్మీనారాయణ, కొమర సింహాచలం, కోదండరావు, అంబటి ఆనందరావు, కొమర దేవరాజు, పల్లేటి రాజారావు, శాంతమూర్తి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నిర్వాసితులకు దుప్పట్ల పంపిణీ





హిరమండలం, ఎల్ఎన్‌పేటల్లో నిర్వాసితులకు దుప్పట్ల పంపిణీ

హిరమండలం, డిసెంబరు 31: పునరావాస కాలనీలలో పురిపాకలు వేసుకుని జీవనం సాగిస్తున్న వంశధార నిర్వాసితులకు ఆదివారం తహసీల్దాం కాళీప్రసాదరావు దుప్పట్లు పంపిణీ చేశారు. కలెక్టర్ ధనంజయరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో పలువురు ప్రభుత్వ ఉద్యోగులు అందజేసిన విరాళాలతో దుప్పట్లు కొనుగోలు చేసి అందజేశామని తహసీల్దార్ వివరించారు. ఈమేరకు సోలిపి, దబ్బగూడ, పాడలి గ్రామాలకు చెందిన 250 కుటుంబాల రెండు చొప్పున దుప్పట్లు అందజేశామన్నారు. ఆయనతో ఆర్ఐ గౌరీశంకరరావు, సర్వేయర్ ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

ఎల్.ఎన్.పేట, డిసెంబరు 31: మండలంలో వివిధ గ్రామాల్లో పునరావాసం ఏర్పాటు చేసుకున్న కుటుంబాలకు ఆదివారం మండల ప్రత్యేకాధికారి జి.రాజారావు దుప్పట్లు పంపిణీ చేశారు. వంశధార ఫేజ్-2 ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులైన పెద్దకొల్లివలస, చిన్నకొల్లివలస, గార్లపాడు, తులగాం, పాడలి గ్రామాల నిర్వాసితులుకు ఎల్.ఎన్.పేట మండలంలో ప్రభుత్వం పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. నిర్వాసితులైన కుటుంబాలలో ప్రతి కుటుంబానికి జత దుప్పట్లును అందజేసినట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు ఎంపీపీ ప్రతినిధి ఒమ్మి ఆనందరావు, జడ్పీటీసీ ప్రతినిధి వెలమల గోవిందరావు, ఎంపీడీవో సీహెచ్. మోహన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పైపులైన్ పునరుద్ధరిస్తాం

కొత్తూరు, డిసెంబరు 31: వసప నుంచి ఇతర గ్రామాలకు వెళ్లే తాగునీటి పైపులైన్ పునరుద్ధరిస్తున్నట్టు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రాజు తెలిపారు. కొత్తూరు వద్ద చేపడుతున్న కల్వర్టు పనుల కారణంగా నీటి సరఫరాకు ఆటంకం కలిగిందని వివరించారు. త్వరలో బాగుచేయించి తాగునీటిని అందిస్తామన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

వింజాంపాడు (కోటబొమ్మాళి), డిసెంబరు 31 : రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈమేరకు ఆదివారం హరిశ్చంద్రపురం పంచాయతీ వింజాంపాడులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాజకీయాలకు అతీత ంగా అర్హులందరికీ సంక్షేమపథకాలు అందేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఓట్లు, రాజకీయాలతో సంబంధం లేకుండా తాము అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం అనేది కనుమరుగైందని వివరించారు. రాజకీయాలపై, ప్రజా సమస్యలపై అవగాహన లేని నేతలు ప్రతిపక్ష నేతలుగా ఉండడం వల్ల ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం 1100 టోల్‌ఫ్రీ నెంబరు పెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీపీ తర్ర రామకృష్ణ, ఏఎంసీ చైర్‌పర్సన్ వెలమల విజయలక్ష్మి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండలపార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ మండల ఉపాధ్యక్షుడు డోకి మోహనరావు, రాష్ట్ర జలవనరుల సంఘం డైరెక్టర్ కర్రి అప్పారావు, జడ్పీటీసీ ప్రతినిధి నంభాళ్ల శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ పూజారి శైలజ పాల్గొన్నారు.

బీమా చెక్కుల పంపిణీ

వింజాంపాడులో బల్లి గోవిందరావు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆయన భార్య వరలక్ష్మి రూ. 5లక్షల చంద్రన్న బీమా చెక్కును రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు ఆదివారం అందజేశారు. అలాగే... చెన్నైలో కట్టుపని మేస్త్రీగా పనిచేస్తూ ప్రమాద వశాత్తు మృతి చెందిన హరిశ్చంద్రపురం పంచాయతీ సాలిపేట గ్రామానికి చెందిన దాసరి నారాయణరావు కుటుంబానికి మంత్రి అచ్చెన్నాయుడు చేతులు మీదుగా చంద్రన్న బీమా సాయం అందజేశారు.



మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

ఇదీ జన్మభూమి లక్ష్యం..

జన్మభూమి- మాఊరులో భాగంగా రాష్ట్రంలో 4.40 లక్షలమందికి రేషన్ కార్డులు అంద జేయడం జరుగుతుందన్నారు. అలాగే రాష్ట్రంలో ఒం టరి మహిళకు కూడా పించన్ అందజేసేందుకు 2,500 పించన్లు అదనంగా మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. 21లక్షల ఇళ్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రతిపాదనలు చేయడం జరిగింద న్నారు. 19 గ్రామాలకు రూ.466 కోట్లు పురనావాసం ఇచ్చి ఖాళీ చేయించామన్నారు. ఆర్ అండ్‌ఆర్ క్లియరెన్స్ ఇచ్చి వంశధార పనులు పూర్తిచేయడం జరుగుతుందన్నారు. వందకోట్లు రూపాయలతో వంశధార, నాగావళి నదులు అనుసంధానం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. జనవరి 12 నుంచి వివేకానంద జయంతి సందర్భం గా నిరుద్యోగ యు వతీ, యువకులకు రూ.1,500 నిరుద్యోగ భృతి కల్పిస్తూ వారికి సామాజిక కార్య క్రమాలపై బాధ్య తలు అప్పజెప్పనున్నట్లు తెలిపారు. అలాగే సైబర్‌నెట్ ద్వారా 149 రూపా యలతో అన్ని రకాలైన సదు పాయాలు పొందవచ్చని ఆయన సూచించారు.

వరిచేను, ధాన్యం దగ్ధం



దగ్ధమైన ధాన్యం, వరిచేను పరిశీలిస్తున్న వైసీపీ నాయకులు

పెద్దలవునిపల్లి(నందిగాం), డిసెంబరు 31 : పెద్దలవునిపల్లిలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో వరిచేను కుప్పలు, ధాన్యం బస్తాలు దగ్ధమయ్యాయి. ఆస్తి నష్టం సుమారు రూ.2లక్షలు ఉంటుందని అంచనా. గ్రామానికి చెందిన సంపతిరావు గణపతిరావు కల్లంలో వరిచేనుకుప్ప దగ్ధమైంది. సుమారు నాలుగు ఎకరాలవరిచేనుతో పాటు ధాన్యం కాలిబూడిదైంది. అలాగే.. గుంట ముఖలింగంకు చెందిన పంటకు కూడా నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక అధికారి బి.లక్ష్మణస్వామి తెలిపారు. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న టెక్కలి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేసి కొంతమేర పంట కాపాడారు. ఆరుగాలం పండించిన పంట చివరకు అగ్గి పాలవడంతో సంబంధిత కుటుంబాలు లబోదిబోమంటున్నాయి. ప్రమాద విషయం తెలుసుకున్న టెక్కలి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పేడాడ తిలక్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు నాయకులు ఎన్.శ్రీరామమూర్తి, సీహెచ్.జోగారావు, కె.యర్రన్న, టి.వెంకట్రావు తదితరులున్నారు.

అభివృద్ధిని చూసే సొంత గూటికి...



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న మంత్రి

వింజాంపాడు(కోటబొమ్మాళి) డిసెంబరు31 : నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని చూసే తామంతా సొంత గూటికి చేరుకున్నామని హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ హనుమంతు సింహాద్రినాయుడు, పీఏసీఎస్ డైరెక్టర్ బగాది రాము అన్నారు. ఈమేరకు ఆదివారం వింజాంపాడు లో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు. వారికి మంత్రి అచ్చెన్నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గతంలో టీడీపీని నమ్ముకుని గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామనీ.. అనివార్య కారణాలు వల్ల మధ్యలో పార్టీ మారాల్సి వచ్చిందని వివరించారు. తిరిగి తాము తమ ప్రాంత అబివృద్ధి కోసం టీడీపీలోకి చేరుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ తర్ర రామకృష్ణ, ఏఎంసీ చైర్‌పర్సన్ వెలమల విజయలక్ష్మి, బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, కర్రి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామసభల షెడ్యూల్ ఖరారు

నందిగాం, డిసెంబరు 31 : మండలంలో జనవరి2 నుంచి నిర్వహించనున్న ఐదో విడత జన్మభూమి-మాఊరు గ్రామసభల పర్యటన వివరాలు ఖరారైనట్లు ఎంపీడీవో పి.రాంబాబు తెలిపారు. 37 పంచాయతీల్లో ఎంపీడీవో, తహశీల్దార్ బృందాలుగా ఉదయం రెండు, మధ్యాహ్నం రెండు సభలు చొప్పున్న 11వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 2న సైలాడ, శివరాంపురం, ఉయ్యాలపేట, హర్షబాడ, 3న బడగాం, దేవుపురం, దిమిలాడ, లఖిదాసుపురం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించనున్నారు. 4న మొండ్రాయివలస, నరేంద్రపురం, దేవలభద్ర, నర్సిపురం తదితర గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని పేర్కొన్నారు,

సంతబొమ్మాళి, డిసెంబరు 31 : మండలంలో జనవరి 2 నుంచి పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎం.ప్రభావతి తెలిపారు. 2న కాకరాపల్లి, కొల్లిపాడు, పాలతలగాం, లక్కివలసల్లో, 3న జగన్నాథపురం, ఆర్‌హెచ్‌పురం, మేఘవరం, మర్రువాడల్లో, 4న నర్సాపురం, తోటాడ, హెచ్‌ఎన్‌పేట, ఆకాశలక్కవరం, 5న డీజీపురం, కోటపాడు, ఎస్‌బీకొత్తూరు, ఉమి లాడ, 6న గోవిందపురం, వడ్డివాడ, ఇజ్జువరం, యామలపేట, వడ్డితాండ్రలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

కేకు.. కేక

నూతన సంవత్సర వేడుకలను పురస్కరిం చుకుని బేకరీల యామజన్యాలు వివిధ ఆ కృతుల్లో నోరూరించే కేకులు తయారుచేసి అందుబాటులోకి ఉంచారు. ప్రేమ చిహ్నాలు, సీతాకోకచిలుకలు, డైమండ్స్, స్కే ర్స్, వైన్ బాటిల్, మిక్కీమౌస్ తదితర డిజైన్లతో కేకులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఆరెంజ్, ఎల్లో, రెడ్, పైనాపిల్, పింక్ క్రీములతో ఆకృతులు రూపొందించి విక్రయాల చేపడుతున్నారు.

-టెక్కలి



కేకు తయారీ



మద్యంసీసా రూపంలో



కారులా..



పుష్పాకృతిలో..



ప్రతి హృదయం మెచ్చేలా..

11 వరకూ జన్మభూమి-మా ఊరు

ఎల్.ఎన్.పేట, డిసెంబరు 31: మండలంలోని 19 పంచాయితీల్లో జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సిహెచ్. మోహన్‌ప్రసాద్ తెలిపారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ జన్మభూమి కార్యక్రమాలను విజయవంతంగ నిర్వహించేందుకు ఎంపీడీవోతో ఒక టీం, తహసీల్దార్‌తో ఒక టీంను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమాలు ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 2న కరకవలస, పెద్దకొల్లివలస, 3న ముంగెన్నపాడు, గొట్టిపల్లి, 4న టి.కె.పురం, దబ్బపాడు, 5న ధనుకువాడ, చింతలబడవంజ, 6న రావిచెంద్రి, చొర్లంగి, 8న కోవిలాం, బొర్రంపేట, 9 లక్ష్మినర్సుపేట, మిరియాపల్లిలో గ్రామసభలు జరుగుతాయని వివరించారు.

రివర్‌వ్యూ పార్కు రూపురేఖలేవీ?

నాగావళి నదీ చెంతన...ఆధ్యాత్మికత శోభిల్లే ఉమారుద్రకోటేశ్వరాలయం సమీపంలో నగరవాసులను ఎంతగానో ఆకట్టుకునేది రివర్‌వ్యూ పార్కు. చిన్నారులు ఇక్కడికి వచ్చేందుకు ఆసక్తికనబరిచేవారు. జీవకళ ఉట్టిపడేలా.. జంతువుల బొమ్మలతో ఉండే పార్కు ప్రస్తుతం కళావిహీనంగా మారింది. -పాత శ్రీకాకుళం





సన్మానిస్తున్న తెలగ సంక్షేమ సంఘ ప్రతినిధులు

ఉత్తమ ఉపాధ్యాయుడికి శత సన్మానం

పాతశ్రీకాకుళం, డిసెంబరు 31 : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా పురస్కారం అందుకున్న మణిపాత్రుని నాగేశ్వరరావుకు శతసన్మానాలు పూర్తయ్యాయి. నగరంలోని తెలగ సంక్షేమ సంఘం భవనంలో తెలగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మాన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ద్వారపు అజిత్‌కుమార్ మాట్లాడుతూ నాగేశ్వరరావు సేవలకు తగిన గుర్తింపు లభించిందన్నారు. ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచాయని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్.జగదీష్, ఆర్.వెంకటేశ్వరరావు, రచయిత ఈ-వేమన, పి.భరణి, ఏ.దామోదర్, జి. రామారావు, రమణయ్య, టీఎస్ శర్మ, జి. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



బుర్రకథను ప్రదర్శిస్తున్న కళాకారులు

అలరించిన 'ఆనందలహరి'

పాతశ్రీకాకుళం, డిసెంబరు 31 : నగరంలోని బాపూజీ కళామందిర్‌లో ఆదివారం నిర్వహించిన 'ఆనందలహరి' విశేషంగా అలరించింది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంస్థ, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా పొందూరు కళాకారులచే ప్రదర్శించిన 'బుర్రకథ', అమ్మా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఇంద్రజాల ప్రదర్శకుడు ఉత్తమ్‌కుమార్‌తో ఏర్పాటుచేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో శ్రీకాకుళ రంగస్థల కళాకారుల సమాఖ్య గౌరవాధ్యక్షులు ఎల్.రామలింగస్వామి , చిట్టి వెంకటరావు, ఎస్. వసంతరావు, పి.నర్శింహమూర్తి, పి. వెంకటరావు, రామచంద్రరావు, నగరపాలక సంస్థ సిబ్బంది పి. హరికృష్ణ, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

21వ రోజుకు మత్స్యకారుల దీక్షలు

శ్రీకాకుళం సిటీ, డిసెంబరు 31: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో మత్స్యకారులు చేపడుతున్న రిలే దీక్షలు ఆదివారం నాటికి 21 రోజులకు చేరుకున్నాయి. ఆదివారం దీక్షా శిబిరంలో ఆమదాలవలస పట్టణానికి చెందిన మత్స్యకారులు దువ్వారాపు యర్రప్పడు, ముంగళ్ళ శంకరరావు, దువ్వారపు నీలయ్య, బొడ్డేపల్లి పెద్దఅచ్చెయ్య తదితరులు కూర్చున్నారు. మత్స్యకారులు పుక్కళ్ల శాంతారావు, కె.నాగరాజు, దాసరి వెంకటగోపీకృష్ణ, మూగ రామారావు, మైలపిల్లి రామారావు,, సాధన సమితి సభ్యులు వారది సూర్యనారాయణ, కోన నర్సింహరావు, అప్పారావు, సింగిడి శ్రీనివాసరావు, నర్సింహమూర్తి పాల్గొన్నారు.



దీక్షలో కూర్చొన్న ఆమదాలవలసకు చెందిన మత్స్యకారులు



విక్రయానికి సిద్ధంగా ఉన్న కలప..పక్కన కోతకు గురైన చెట్లు

అక్రమాల దర్జా..!

- టీటీడీ కల్యాణమండపం ఆవరణలో యథేచ్ఛగా చెట్లు నరికిత
- ఉన్నతాధికారుల అనుమతి లేకుండా సిబ్బంది కలప విక్రయానికి సిద్ధం

(పాతశ్రీకాకుళం , డిసెంబరు 31)

నగరంలోని టీటీడీ కల్యాణమండపంలో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. పేద, మధ్యతరగతి వారి వివాహాలు జరుపుకునేందుకు ఏర్పాటుచేసిన వేదిక లక్ష్యానికి దూరంగా ఉంది.పరిసరాలు చెత్తాచెదారంతో నిండి ఉండగా...అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అక్కడ పరిస్థితులు కూడా దీనిని నిజం చేస్తున్నాయి. సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండగా... కొత్తగా నియమితులైన మేనేజర్ సైతం ఏమీ పట్టకుండా వ్యవహరించడం దారుణం. కల్యాణ మండపంలో ఉన్న 12 చెట్లను నరికి వేసి కలపను విక్రయించేందుకు అక్కడి సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో సమాచారం అందడంతో 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధి వ్యాపారి రూపంలో అక్కడికి వెళ్లగా ఆసక్తికరమైన విషయాలు వెలుగుచూశాయి. కలప అమ్ముతారా అని వాకబు చేయగా విక్రయానికి సిద్ధంగా ఉందని అక్కడి సిబ్బంది సమాధానం చెప్పారు. టీటీడీ వారి అనుమతులున్నాయా అని ప్రశ్నించగా...వారు మా ఇష్టం ఎవ్వరూ అడగరూ.... అంటూ దర్జాగా చెప్పడం విశేషం. దీనికితోడు మందుబాబులు యథేచ్ఛగా తిరుగుతూ తమ పనికానిచ్చేస్తున్నారు. పశువులు కూడా స్వైరవిహారం చేస్తున్నాయి. ఇప్పటికైనా టీటీడీ ఉన్నతాధికారులు స్పందించాలని నగరవాసులు కోరుతున్నారు.



అస్తవ్యస్తంగా కల్యాణమండపం పరిసరాలు

నగరం..అత్యుత్తమ పర్యాటక ప్రాంతం

- ఆకట్టుకుంటున్న ప్రదేశాలెన్నో
- సందర్శిస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం సిటీ, డిసెంబరు 31: పర్యాటక ప్రదేశాలంటూ ఎక్కడెక్కడికో తిరుగుతూ ఉంటాం... కానీ శ్రీకాకుళం కంటే మంచి పర్యాటక ప్రదేశం ఏముంది అంటూ గార మండలం ఆడవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అబ్బురపడ్డారు. ప్రభుత్వం సర్కారు పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటుచేసిన విజ్ఞానయాత్రలో భాగంగా ఆడవరం విద్యార్థులు ఆదివారం శ్రీకాకుళం నగరంలో వివిధ ప్రాముఖ ప్రదేశాలను సందర్శించారు. గ్రామీణప్రాంత విద్యార్థులైన వీరు శ్రీకాకుళం నగర పరిస్థితులను ప్రత్యక్షంగా తిలకించారు. పాఠశాల హెచ్‌ఎం బోగెల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో తొలుత అరసవల్లి పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి నివాసానికి తరలివెళ్లారు. పిల్లలకు ఎమ్మెల్యే స్వయంగా ఫలహారాలు వడ్డించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం ఏర్పాటుచేసిన హెచ్‌ఎంను ఎమ్మెల్యే అభినందించారు. ఆమెకు గులాబీపూలమొక్కను బహుమతిగా అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం, కలెక్టర్ బంగ్లా, వృద్ధాశ్రమం, పార్కులు, కేంద్ర గ్రంథాలయం, క్రీడామైదానం, నగరంలోని ప్రఖ్యాత దేవస్థానాలు, బాపూజీ కళామందిర్, బీఆర్ అంబేద్కర్ ఆడిటోరియం, నాగావళి నది, తపాలా ప్రధాన కార్యాలయం సందర్శించారు. క్షేత్రపర్యటనలో విద్యార్థులు, సహోపాధ్యాయులు బెవర శారద, నీలయ్య మాస్టారు, ఉమా పాల్గొన్నారు.





న్యూకాలనీ డైమండ్ పార్కు...రివర్‌వ్యూపార్కు వద్ద విద్యార్థుల సందడి



జాబ్‌కార్డుల పంపిణీ

రేగిడి, డిసెంబరు 31: సంకిలిలో ఆదివారం 224 మంది ఉపాధి కూలీలకు జాబ్‌కార్డులు పంపిణీచేశారు. పనుల వద్దకు జాబ్‌కార్డులు తీసుకువెళ్లి, విధిగా మస్తర్లు వేసుకోవాలని ఏపీవో అరుణకుమారి సూచించారు. సర్పంచ్ కృష్ణారావు, టీడీపీ మండల ప్రత్యేక ఆహ్వానితులు జనార్ధనరావు కోదండరావు, ఎంపీటీసీ సభ్యుడు మజ్జి సంధ్యాశ్రీనివాసరావు, సీనియర్ మేట్ పద్మ తదితరులు పాల్గొన్నారు.


జాబ్‌కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం


విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కళా

కింజంగి(వంగర), డిసెంబరు 31: ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయమని మంత్రి కిమిడి కళావెంకటరావు అన్నారు. ఆదివారం కింజంగిలో రూ. 1.06 కోట్లతో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సీఎం చంద్రబాబు జన్మభూమి, ఇంటింటికీ టీడీపీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. ఎన్టీఆర్ గృహకల్ప ద్వారా లక్షలాది ఇళ్లను మంజూరుచేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. మూడో విడత రుణమాఫీకి, తోటపల్లి ఆధునికీకరణకు కోట్లాది రూపాయలు విడుదల చేసినట్లు చెప్పారు. అన్నదాతలను ఆదుకునేందుకు రైతురథాలను అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రతి మండలంలో కనీసం రెండు సబ్‌స్టేషన్లు నిర్మించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం మహిళా మండలి సభ్యులకు మంజూరైన రూ. 42 లక్షల 40 వేల చెక్కును అందజేశారు. వేగావతి నదిలో వంతెన లేక ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామస్థులంతా తెలపడంతో దాని నిర్మాణానికి మంత్రి కళా హామీ ఇచ్చారు. ఇంజినీరింగ్ అధికారులతో అంచనాలు వేసి నిధుల మంజూరుకు కృషిచేస్తానని తెలిపారు. మడ్డువలస రెండోదశ విస్తరణ పనులు మూడు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అదనంగా మరో 12,400 ఎకరాలకు నీరందించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామని చెప్పారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో సైనికుల్లా పనిచేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. జన్మభూమి- మా ఊరు గ్రామసభల్లో అర్హులను గుర్తించి పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహాలు అందేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు. అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు మంజూరుచేశామని నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి ప్రతిభాభారతి తెలిపారు. నీరు- చెట్టు పథకంలో గతంలో అర్ధాంతరంగా నిలిచిన పనులు తక్షణమే పూర్తి చేయాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు వాసుదేవరావునాయుడు, ఎంపీపీ వై.అమ్మడమ్మ, రాజాం సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ గ్రీష్మాప్రసాద్, ఏఎంసీ చైర్మన్ పైల వెంకటరమణ, సీహెచ్‌సీ చైర్మన్ త్రినాథ, టీడీపీ నేతలు ఎ.రమేష్, పి.మోహనరావు, రవికుమార్, ఎల్.ధనలక్ష్మి, రాజగోపాలనాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కళావెంకటరావు



ఎందుకీ నిర్లక్ష్యం?

- భవనాలు తొలగిస్తున్నారు.. శిథిలాలను వదిలేస్తున్నారు
- ఇబ్బందుల్లో ప్రజలు
- పట్టించుకోని అధికారులు


తొలగించని శిథిలాలు

రాజాంరూరల్, డిసెంబరు 31: రోడ్ల విస్తరణకు సంబంధించి శిథిలాలు ఎప్పటికప్పుడు తొలగిస్తామని భరోసా ఇచ్చిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మొదట్లో ఏ రోజుకు ఆరోజు భవన శిథిలాలు తరలించిన అధికారులు గత కొన్ని రోజులుగా ఆ చర్యలు చేపట్టడం లేదు. దీంతో భవన యాజమానులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్ల విస్తరణ సమావేశాల్లో మాటిచ్చిన అధికారులు ఇప్పుడు శిథిలాల తరలింపు విషయంలో జాప్యం చేస్తుండడంపై స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రోజులు గడుస్తున్నా వాటిని తరలించకపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నగరపంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్ జి.సురేష్‌కుమార్ ఎప్పటికప్పుడు భవనాల తొలగింపు విషయంపై పర్యవేక్షణ పెంచినా.. శిథిలాలను తొలగింపు విషయంలో చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా నగరపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని రాజాం పట్టణ వాసులు కోరుతున్నారు.

అపరాధరుసుంతో హిందీ పరీక్షలకు గడువు పెంపు

రాజాం అర్బన్, డిసెంబరు 31: దక్షిణ భారత హిందీ ప్రచార సభ(మద్రాసు) వారి హిందీ పరీక్షల ఫీజును చెల్లించేందుకు గడువు పెంచారు. రూ. 10లు అపరాధరుసుముతో జనవరి 5 వరకు గడువు ఉందని హిందీ ప్రచారక్ కె.మధుసూదనరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ.. పరిచయ్, ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర భాష, ప్రవేశిక, విశారధ, ప్రవీణ వరకు గల ఈ పరీక్షలు ఫిబ్రవరి వరకు జరగనున్నాయని చెప్పారు. ఇతర వివరాలకు ఈ ఫోన్ 99499173652 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హిందీ రాజ భాష అని, ప్రతిఒక్కరూ నేర్చుకోవాలని ఆయన సూచించారు.

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీగ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు 31 వరకు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్నవారికి సోమవారం గ్యాస్ సరఫరా చేయనున్నామని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 08941-251016, 251160, 252166, 9490596519 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

సినిమాలు

రాజాం

అప్సర ఏసీ - ఎంసీఏ
సీతారామ ఏసీ - హలో
సీతారామ మిని- ఒక్కక్షణం

'జన్మభూమి'ని విజయవంతం చేద్దాం

టీడీపీ శ్రేణులకు నాయకుల పిలుపు

సంతకవిటి, డిసెంబరు 31: మండలంలో మంగళవారం నిర్వహించనున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు కొల్ల అప్పలనాయుడు, ఎంపీపీ పూడి అక్కమ్మ, వైస్ ఎంపీపీ గంద్రేటి కేసరి తదితరులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్లెలకు నిధులు మంజూరుచేశారని అన్నారు. అయితే ఇంకా పింఛన్లు, రేషన్‌కార్డులు, రుణాలు మంజూరు చేసేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారిని గుర్తించి జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో దరఖాస్తులు చేయించాలన్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల నిర్వహణ కోసం తహసీల్దారు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో రెండు బృందాలను నియమించామని మండల ప్రత్యేకాధికారి జి.కృష్ణారావు తెలిపారు. వారి ఆధ్వర్యంలో అన్ని శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొంటారని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో విన్నవిస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

జన్మభూమి షెడ్యూల్ ఇదే.....

ఈనెల 2న తలతంపర, బిళ్లాణి, జీఎస్‌పురం, తాలాడ, 3న బొద్దూరు, ఎస్ రంగారాయపురం, సంతకవిటి, గరికిపాడు, 4 న వాసుదేవపట్నం, తమరాం, రామారాయపురం, మిర్తివలస, 5న కొండగూడెం, కృష్ణంవలస, కేఆర్‌పురం, గోళ్లవలసలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నారు. 6న మంతిన, జీఎన్‌పురం, జావాం, వాల్తేరు, 8న మోదుగులపేట, గోవిందపురం, కాకరాపల్లి, మందరాడ, 9న చిత్తారిపురం, హొంజరాం, అప్పలఅగ్రహారం, 10న సురవరం, పుల్లిట, మండాకురిటి, మామిడపల్లిలో కార్యక్రమం చేపడతారు. 11న కావలి, సిరిపురం పంచాయతీల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు జరుగుతాయని ప్రత్యేకాధికారి తెలిపారు. మండలానికి 500 పింఛన్లు 470 రేషన్‌కార్డులు మంజూరయ్యాయని చెప్పారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారితో పాటు జన్మభూమిలో కొత్తగా అర్జీలు చేసుకున్నవారిని పరిశీలించి అర్హులకు పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటామని నాయకులు, అధికారులు ప్రకటిస్తున్నారు. దీంతో ఆశావాహుల్లో సరికొత్త ఆశలు రేకెత్తుతున్నాయి.

రేగిడి: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహించే షెడ్యూల్‌ను ఎంపీడీవో బాసూరి శంకరరావు విడుదల చేశారు. 2న కొమిరి, దేవుదల, ఖండ్యాం, పుర్లి, 3న అప్పాపురం, ఆడవరం, సంకిలి, లక్షింపురం, 4న చాటాయవలస, గుళ్లపాడు, వన్నలి, ఉంగరాడ, 5న వెంకంపేట, వావిలవలస, ఆర్ ఆమదావలస, లింగాలవలస, రేగిడి, చిన్నశిర్లాంలో జన్మభూమి నిర్వహించనున్నారు. 6న సరసనాపల్లి, పెద్దశిర్లాం, కొండవలస, అంబాడ, 7న లచ్చరాయపురం, చెలికానివలస, నాయరాలవలస, తునివాడ, 8న మునకలవలస, కోడిశ, పనసలవలస, ఉనుకూరు, 9న తాటిపాడు, కొర్లవలస, తోకలవలస, అంబఖండి, సోమరాజుపేట 10న కందిశ, పారంపేట, ఒప్పంగి, బూరాడ గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. తహసీల్దార్, ఎంపీడీవోలు రెండు టీములుగా విభజించి ఈకార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆయా గ్రామ పంచాయతీల్లో ఈకార్యక్రమాన్నినిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్‌కార్డులు తదితర పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

పత్తి కొనుగోలు కేంద్రం వెలవెల

రాజాం అర్బన్, డిసెంబరు 31: పత్తి రైతులు ప్రైవేటు వ్యాపారులకు పత్తిని విక్రయించేందుకే మొగ్గు చూపుతున్నారు. దీంతో రాజాం ఏఎం సీలో సుమారు 50 రోజుల కిందట ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వెలవెలబోతోంది. వాస్తవంగా క్వింటా పత్తి మద్దతు ధర రూ. 4320 ప్రభు త్వం ప్రకటించగా, అంతకన్నా ఎక్కువగా ప్రైవేటు వర్తకులు చెల్లిస్తున్నారు. కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తే తేమ, ఇతరత్రా కారణాలు చూపి అను కున్న మేరకు డబ్బులు రావడం లేదు. చెల్లింపులో కూడా జాప్యం జరుగుతోంది. దీంతో రాజాం, పొనుగుటివలస, బుచ్చింపేట, గడ్డిముడిదాం, తలతంపర, బిళ్లాణి ప్రాంతాల రైతులు ప్రైవేటు వ్యాపారులకే విక్రయిస్తున్నారు.


డోలపేటలో పత్తిని విక్రయిస్తున్న దృశ్యం



ఆ పార్కులో చిత్రాలు భేష్

చిన్నారులను ఎంతగానో ఆకట్టుకుంటున్న ఈ చిత్రం నగరంలోని గాంధీ పార్కులోనిది. బాపూజీ కళామందిర్‌కు ఆనుకొని ఉన్న పార్కు నగరానికే తలమానికంగా నిలుస్తోంది. నిర్వహణలో ఇబ్బందులున్నా అన్నివర్గాల ప్రజలను ఆకట్టుకునే రీతిలో పార్కును సుందరంగా తీర్చిదిద్దారు. - శ్రీకాకుళం సిటీ



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9160373883కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.



మురళీమోహన్‌ను సన్మానిస్తున్న సిటిజన్ ఫోరం సభ్యులు

సిటిజన్ ఫోరం అధ్యక్షుడిగా మురళీమోహన్

శ్రీకాకుళం సిటీ, డిసెంబరు 31: సిటిజన్ ఫోరం శ్రీకాకుళం అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది యెరుకోల మురళీమోహన్‌ను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం శ్రీకాకుళం నాగావళి హోటల్‌లో ఏర్పాటుచేసిన సిటిజన్ ఫోరం సర్వసభ్య సమావేశం బరాటం కామేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఎన్నికల అధికారిగా నటుకుల మోహన్ వ్యవహరించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మురళీమోహనరావు మాట్లాడుతూ సమాజంలో ప్రధాన సమస్యలను పరిగణనలోకి తీసుకొని సభ్యులు, ప్రజల సహకారంతో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఫోరం సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న నగరప్రముఖులు నూతన అధ్యక్షుడిని సత్కరించి అభినందించారు. కాగా ప్రధానకార్యదర్శిగా పంచాది పాపారావు, కోశాధికారిగా నటుకుల మోహన్, కార్యదర్శిగా గొలివి నర్సునాయుడు, సంఘ సీనియర్ సభ్యులు గా అంధవరపు శంకరనారాయణ, ఎం.ఆదినారాయణమూర్తి, పొందూరు అప్పారావు, తర్లాడ అప్పలనాయుడు, ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి, ఏవీటీ అప్పారావు, కొంక్యాన శుభాష్, చిట్టి వెంకటరావు, కేవీజే రాధాప్రసాద్, వావిలపల్లి జగన్నాథనాయుడు, కె.హారికాప్రసాద్, బుక్కూరు ఉమామహేశ్వరరావు, డబ్బీరు శ్రీనివాసరావు తదితరులు ఎన్నికయ్యారు.

సిక్కోలు చిత్ర కళాకారుల ఆత్మీయ సమావేశం

పాతశ్రీకాకుళం, డిసెంబరు 31 : సిక్కోలు చిత్రకారుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా చిత్రకారుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి నగరంలో సమావేశమైన నూతన కార్యవర్గ ప్రతినిధులు, సభ్యులు కేక్ కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ అధ్యక్షులు సోడవరం ఈశ్వరరావు మాట్లాడుతూ బొమ్మలే ప్రాణమన్నారు. మనం వేసిన చిత్రాలు ద్వారా నైతికత, సృజనాత్మకత తెలపాలన్నారు. ప్రస్తుతం వస్తున్న డిజిటల్ బ్యానర్స్ వల్ల ఎంతో హాని జరుగుతుందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని కలుగుజేస్తుందన్నారు. తెలుగు ప్రజలు జనవరి 1న వేడుకలు జరపుకోవద్దని.... ఉగాది రోజునే జరుపుకోవాలన్నారు.కార్యక్రమంలో ప్రతినిధులు సూర్యనారాయణ, గుణ, దేవ్, రాంబాబు, ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న సంఘ ప్రతినిధులు



బొకెలతో కళకళలాడుతున్న నగరంలోని ఓ షాపు

నూతన సంవత్సర వేడుకలకు శ్రీకాకుళం నగరం ముస్తాబైంది. ఏడాది చివరిరోజు ఆదివారం శ్రీకాకుళం నగరమంతా సందడి నెలకొంది. కేక్‌ల తయారీకేంద్రాలు, విక్రయకేంద్రాలు, బొకేల, పండ్ల దుకాణాలు కళకళలాడాయి. వివిధ రకాల ఆకృతులతో తయారుచేసిన కేకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



నూతన సంవత్సర వేడుకలకు..

(శ్రీకాకుళం సిటీ)

నగరం ముస్తాబు



నగరంలో స్వీట్లు, పూలు, రంగుల విక్రయదారులు



కేలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో సాయిరామ్

వేతన సమస్య పరిష్కారానికి కృషి

▸▸ యూటీఎఫ్ నేతల వినతిపై స్పందించిన డీఈవో

శ్రీకాకుళం సిటీ, డిసెంబరు 31: ఇటీవల నియమితులైన 2002 హిందీపండిట్‌ల వేతనాల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సాయిరాం హామీఇచ్చారు. ఆదివారం యూటీఎఫ్ రూపొందించిన పదోతరగతి మోడల్ టెస్ట్ పేపర్లు, యూటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర పలు సమస్యలను ప్రస్తావించారు. హిందీపండిట్‌ల సమస్య, వంశధార ప్రాజెక్టు కారణంగా ఎత్తివేసిన పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలను డీఈవో దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు డీఈవో స్పందిస్తూ హిందీపండిట్‌ల సమస్యను పరిష్కరిస్తామని, వంశధార ప్రాజెక్టు బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని హామీఇచ్చారు. యాంటిసిడెంట్స్ సమస్య పరిష్కరిస్తామన్నారు. డీఈవోకు యూటీఎఫ్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయుల పట్ల సానుకూల వైఖరి ప్రదర్శించడం పట్ల హర్షం ప్రకటించారు. యూటీఎఫ్ నేతలు జి.రాజేంద్రప్రసాద్, స్టేట్ ఆడిట్ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్, జిల్లా కార్యదర్శి హెచ్.అన్నాజీరావు, ఎస్.మహేష్, శ్రీకాకుళం రూరల్ మండల ప్రధానకార్యదర్శి రవికుమార్, తేజ, సుధాకర్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

సీపీఎస్ రద్దుచేసే వరకూ పోరాటం



మాట్లాడుతున్న పురుషోత్తంనాయుడు

పాతశ్రీకాకుళం, డిసెంబరు 31: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుచేసి...పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించే వరకూ పోరాడుదామని శ్రీకాకుళం పెన్షన్ సాధన సమితి తీర్మానించింది. నగరంలో ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు.ఎన్జీవో రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తంనాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ పెన్షన్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 9న పాత తాలూక కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. హనుమంతు సాయిరాం మాట్లాడుతూ ఐక్యఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. .కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ సనశెట్టి రాజశేఖర్ , జాక్టో ఛైర్మన్ పప్పల రాజశేఖర్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరధర్, పీఆర్‌టీయూ గౌరవాధ్యక్షులు బైరి అప్పారావు, ఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్, ఏపీటీఎఫ్ 257 జిల్లా ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పేడాడ ప్రభాకరరావు, కె.అప్పలరాజు, సత్యనారాయణ, పద్మావతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

● నూతన కార్యవర్గం

పెన్షన్ సాధన సమితి జిల్లా కన్వీనర్‌గా హనుమంతు సాయిరాం, ఉపాధ్యాయ సంఘం సభ్యులుగా చౌదరి రవీంద్ర, కె.భానుమూర్తి, పి.రాజశేఖర్, టి.చలపతిరావు, పేడాడ ప్రభాకర్, కె.అప్పలరాజు, పి.దాలినాయుడు, పి.వసంతరావు, జి.మల్లేశ్వరరావు, ఏ.రామారావు, కె. రామారావు, మెడికల్ హెల్త్ యూనియన్ నుంచి జె. కృష్ణారావు, సబ్‌రిజస్ట్రార్స్ అసోసియేషన్ నుంచి జి.రాజు, పీఆర్ ఉద్యోగుల సంఘం నుంచి ఎం.అమర్‌నాథ్‌తో పాటు మిగతా ఉద్యోగ సంఘాల నుంచి కె.శ్రీనివాస్, వీరభద్రరావు, ఎం.శ్రీనివాస్, పి.రామకృష్ణ, సీపీఎం నుంచి బి.పూర్ణచంద్రరావు, ఎం. శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు.

316 వ రోజుకు చేరిన రిలే దీక్షలు

వాల్తేరు(సంతకవిటి), డిసెంబరు 31: వాల్తేరు, ఆమదాలవలస మండలం ఇసుకలపేట గ్రామాల మధ్య నాగావళి నదిపై వంతెన నిర్మించాలని కోరుతూ చేపడుతున్న రిలే దీక్షలు ఆదివారం 316వ రోజుకు చేరుకున్నాయి. వంతెన పోరాట సాధనకమిటీ కన్వీనర్ నారాయణరావు స్వామి, వాల్తేరుకి చెందిన వెంకటరావు, అమ్మన్నభట్లు, ఆచారి, ధనుంజయరావు, రామయ్య, రామారావు, సూర్యం, లక్ష్మంనాయుడు పాల్గొన్నారు.



రిలే దీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

గేయం.. మధురం



సీరపాణిని సత్కరిస్తున్న వేదిక సభ్యులు

రాజాం అర్బన్, డిసెంబరు 31: శబ్ద సౌందర్యం, లయ కలిగిన గేయం ఓ మధురమని , అదే ప్రజల హృదయాన్ని రంజింపచేస్తుందని అభ్యుదయ రచయిత సీరపాణి (బుడితి బలరాంనాయుడు) అన్నారు. స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం రాజాం రచయితల వేదిక నెలవారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గేయ కవిత్వం- ఆవశ్యకత అనే అంశంపై ప్రసంగించారు. సంస్కృత పదాలు తెలుగుభాషలో ప్రవేశించడానికి రాజమార్గం వేసిన వాడు నన్నయ భట్టు అని అన్నారు. భక్తి, రక్తి, ముక్తి మార్గంలో పదకవులు పద్యాలు రాయగా, జానపదులు శ్రమను మరిచిపోవడానికి జానపద గేయాలు పాడుకున్నారని చెప్పారు. సాహిత్యాన్ని ప్రజలకు చేరువు చేయాలనే ఉద్దేశంతో గురజాడ ప్రజల భాషలో కవిత్వాన్ని రాశారని వివరించారు. సమావేశాలకు అధ్యక్షత వహించిన సాహిత్యవేత్త రౌతు గణపతిరావునాయుడు మాట్లాడుతూ రసాత్మకంగా కవిత్వీకరించినది ఏదైనా ఉత్తమ కవిత్వం అవుతుందన్నారు. సమాజాన్ని చైతన్యపరిచేలా రచయితలు రచనలు చేయాల్సిన అవసరం ఉందని గురుగుబిల్లి జనార్దనరావు, నేతేటి గణేశ్వరరావు, గార రంగనాథం, డోల వాసుదేవరావు, ఒమ్మి రమణమూర్తి, కుదుమ తిరుమలరావు, ఆల్తి మోహనరావు, వారాడ వంశీకృష్ణ, వల్లూరు దాలినాయుడు అన్నారు. అనంతరం వేదిక నిర్వాహకుడు గార రంగనాథం ఆధ్వర్యంలో సీరపాణిని సత్కరించారు. ఈకార్యక్రమంలో మీగడ మల్లికార్జున స్వామి, అమనాన నాగేశ్వరరావు, గ్రంధి సాయిసూర్యారావు, కె.కృష్ణ, పెంకి చైతన్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డిపోల ద్వారా చక్కెర విక్రయం

రాజాం అర్బన్, డిసెంబరు 31: రేషన్ డిపోల ద్వారా జనవరిలో కార్డుదారులకు చక్కెర అందించనున్నామని సీఎస్‌డీటీ రాంబాబు చెప్పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. గతనాలుగైదు నెలలుగా పంచదార విక్రయం ప్రభుత్వం నిలిపివేసిందని తెలిపారు. అయితే జనవరి నుంచి ఇచ్చేందుకు చర్యలు తీసుకుందని చెప్పారు. ఏఏవై కార్డుదారులకు కిలో రూ. 13.35 చొప్పున విక్రయించనున్నామన్నారు. తెలుపురంగు, అన్నపూర్ణ కార్డుదారులకు అరకిలో రూ. 10 చొప్పున విక్రయిస్తామన్నారు. 27662 తెలుపురంగు, 280 అన్నపూర్ణ , 1472 ఏఏవై కార్డుదారులకు పంచదార అందించనున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్రాంతి కానుకను లబ్ధిదారులు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఉంగరాడ మెట్ట వద్ద ట్రాఫిక్ జామ్

ఉంగరాడమెట్ట(రేగిడి), డిసెంబరు 31: రాజాం- పాలకొండ ప్రధాన రహదారి ఉంగరాడమెట్ట వద్ద ఆదివారం ట్రాఫిక్‌జామ్ అయ్యింది. కందిశ, తునివాడ, రేగిడి ప్రాంతాల నుంచి ఉంగరాడమెట్ట ప్రధాన రహదారికి అడ్డంగా చెరకు ట్రాక్టర్లు రావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇదే సమయంలో పాలకొండ- రాజాం రహదారిలో బస్సులు, ఆటోలు, లారీలు రావడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఎటూ కదలలేని పరిస్థితి ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారు 20 నిమిషాల పాటు వాహనాలు రోడ్డుపైనే నిలిచిపోయాయి. ఇక్కడకు కూత వేటు దూరంలో పోలీసుస్టేషన్ ఉన్నా.. ట్రాఫిక్ నియంత్రణకు కానిస్టేబుల్‌ను నియమించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మెట్ట వద్ద ట్రాఫిక్ పోలీసును నియమించేలా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతవాసులు కోరుతున్నారు.



పాలకొండ- రాజాం రహదారి మధ్యలో నిలిచిపోయిన వాహనాలు

అంతటా.. 'నూతన' సందడి

రాజాంఅర్బన్, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలకు మండల ప్రజలు సిద్ధమయ్యారు. 2018ని ఘనంగా ఆహ్వానించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు బొకేలు, పండ్లు, స్వీట్లు, కేకులు కొనుగోలు చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి రాజాం పట్టణానికి భారీగా ప్రజలు చేరుకుంటున్నారు. దీంతో అంతటా.. 'నూతన' సందడి కనిపిస్తోంది. అయితే మెయిన్‌రోడ్డు విస్తరణలో భాగంగా షాపులన్నీ తొలగించడంతో రోడ్డుపైనే పూలబొకేలను, రంగులను విక్రయిస్తున్నారు.

బొకేల తయారీలో నిమగ్నమైన పూల వ్యాపారులు...

నూతన సంవత్సరం సందర్భంగా బొకేల తయారీలో పూల వ్యాపారులు నిమగ్నమయ్యారు. రూ. 100 నుంచి రూ.వెయ్యి వరకు బొకేలు విక్రయించేందుకు అవకాశం ఉందని పూల వ్యాపారి అంపోలు శ్రీను తెలిపారు. ఈ వ్యాపారంలో నాలుగు డబ్బులు వస్తే సంక్రాంతి పర్వదినాన్ని సందడిగా చేసుకునే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. అయితే చాలామంది స్మార్ట్ ఫోన్ల ద్వారా వాట్సాప్, ఫేస్‌బుక్‌లతో శుభాకాంక్షలు చెప్పడంతో తమ వ్యాపారం మందగించిందని ఈ సందర్భంగా వర్తకులు చెబుతున్నారు.





రాజాం మెయిన్‌రోడ్డులో బొకేల తయారీ, రంగులు విక్రయిస్తున్న దృశ్యం

దాతల సహకారంతో పాఠశాలకు రంగులు



రంగులు వేయకముందు పాఠశాల

సురవరం(సంతకవిటి), డిసెంబరు 31: ఒకప్పుడు ఆ పాఠశాలల అధ్వానంగా ఉండేది. కనీసం రంగులు వేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. శిథిలావస్థకు చేరిన స్కూల్‌గా కనిపించేంది. దీంతో చాలామంది విద్యార్థులు ముఖం చాటేసేవారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఆ పాఠశాలలో చేర్పించేందుకు ఇష్టపడే వారు కాదు. అయితే ప్రస్తుతం సీన్ మారింది. గ్రామ పెద్దలు, దాతల సహకారంతో సురవరం ప్రాథమికోన్నత పాఠశాల రూపురేఖలు మారిపోయాయి. రంగులు వేసేందుకు, పాడైన గచ్చులు వేసేందుకు రూ. 60 వేలు సమకూర్చారు. ఈ నిధులతో సురవరం ప్రాథమికోన్నత పాఠశాలకు రంగులు వేసే కార్యక్రమం పూర్తిచేశారు. ఇప్పుడు పాఠశాల ఆకృతి మారడంపై విద్యార్థులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. గ్రామపెద్దలు కొమ్మిరెడ్డి కృష్ణారావు, గంటా సీతారాం, వెంకటరమణ, గంటా రామారావు, చాపా చంద్ర, మలిపెద్ది మోహనరావు, విద్యాకమిటీ చైర్మన్ జల్లేపల్లి రమేష్ తదితరులు సమకూర్చిన నిధులతో పాఠశాలకు మరమ్మతులు చేపట్టడంతోపాటు రంగులు కూడా వేశారు. పాఠశాల అభివృద్ధికి మరికొంత మందికి ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించాలని ఆయా ప్రాంత వాసులు కోరుతున్నారు.



రంగులు వేసిన తరువాత సురవరం ప్రాథమికోన్నత పాఠశాల

వేడుకలకు దూరంగా..

సంతకవిటి, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటామని, ఎవరూ తమ వద్దకు రావద్దని మండలానికి చెందిన టీడీపీ, వైసీపీ నాయకులు ఆయా పార్టీ శ్రేణులకు తెలిపారు. వాస్తవంగా ఏటా నూతన సంవత్సరం రోజున మామిడపల్లిలో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, సంతకవిటిలో వైస్ ఎంపీపీ, కేఆర్‌పురంలో పండు కుటుంబ సభ్యులు వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలపడం అధికారులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆనవాయితీ. అలాగే హొంజరాంలో వైసీపీకి చెందిన నాయకుల వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలపడం పరిపాటిగా వచ్చేది. అయితే ఈ ఏడాది రెండు పార్టీలకు చెందిన నాయకులు ఈ వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. అంతేగాకుండా తమ వద్దకు ఎవరూ రావద్దని సంకేతాలు ఇచ్చారు. దీంతో ఆ రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు నిస్తేజానికి లోనయ్యారు. ఇక అధికారులు మాత్రం ఊపిరి పీల్చుకుంటున్నారు. ఉన్నతాధికారులకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపేందుకు సమాయత్తమవుతున్నారు. ఇదిలా ఉండగా రెండు పార్టీలకు చెందిన కీలక నాయకులు జిల్లాలో గల ప్రముఖ నాయకుల వద్దకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఇక మండల వాసులు మాత్రం నూతన సంవత్సర వేడుకలకు సిద్ధమయ్యారు. కేకులు, బొకేలు, పూలు తదితర వాటిని కొనుగోలులో యువత, ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులతో మహిళలు సందడి చేశారు. మొత్తంగా నూతన సంబరం కనిపించింది.

మరుగుదొడ్ల నిర్మాణ ఆవశ్యకతపై ర్యాలీ

కంచరాం(రాజాంఅర్బన్), డిసెంబర్ 31: వ్యాధులకు దూరంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద మరుగుదొడ్డి నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని జడ్పీటీసీ సభ్యుడు టంకాల పాపినాయుడు అన్నారు. జీఎంఆర్ఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కంచరాం గ్రామంలో ఆదివారం మరుగుదొడ్ల నిర్మాణ ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ వ్యాధులకు కారణమవుతున్న బహిరంగ మలవిసర్జనను నిర్మూలించాలన్నారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రతిఒక్కరూ ఇంటి వద్ద మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. పేదలకు ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందిస్తుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఇంటి వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలం లేకపోతే ఆ వివరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. దీనివల్ల సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో సామూహిక మరుగుదొడ్లను నిర్మించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఎన్ఎస్ఎస్ పీవో కేవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణంపై దృష్టిసారించిందన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో జీఎంఆర్ఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను చేపడుతు న్నారని తెలిపారు. ఈ సందర్భంగా వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి మరుగుదొడ్డి ఉందా, లేదా అన్న వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఎం.సత్యంనాయుడు, ఎన్వైకే వాలంటీరు జి.సూరపునాయుడు, తరుణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉన్నారు.



మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మృతుని కుటుంబానికి మంత్రి పరామర్శ

కన్నేవలస(కోటబొమ్మాళి) : కన్నేవలస గ్రామానికి చెందిన రావాడ శ్రీరాములు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆదివారం ఆయన కుటుంబాన్ని రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పరామర్శించారు. ఆయనతో టీడీపీ మండల అధ్యక్షుడు బోయిన రమేష్, రావాడ భీమారావు, రావాడ శ్రీనివాసరావు ఉన్నారు.



మొదలైన 'కొత్త' సందడి







విక్రయానికి సిద్ధంగా కేకులు, మిఠాయిలు.. పూల బొకేలు

టెక్కలి, డిసెంబరు 31 : నూతన సంవత్సర వేడుకలకు సంబంధించిన సందడి మొదలైంది. ఇప్పటికే పూల వ్యాపారులు బొకేలు, పూలదండలు అమ్మకాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. బెంగుళూరు, ఖరగ్‌పూర్, రాజమండ్రి తదితర ప్రాంతాల నుంచి రకరకాల పూలను తెప్పించి బొకేలను సిద్ధం చేస్తున్నారు. ఇక మిఠాయి, పండ్ల రకాల దుకాణాల్లో పెద్దఎత్తున అమ్మకాలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా.. రంగవల్లులు, ఇతర అలంకరణల సామగ్రి కొనుగోలుకు పలువురు ఉత్సాహం చూపుతున్నారు. కొనుగోలుదారుల తాకిడి నేపథ్యంలో పూలదండలు, బొకేలు ధరలు బాగా పెరిగాయి. పండ్ల ధరలకూ రెక్కలొచ్చాయి. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు కార్యకర్తలు, నాయకులు ఇప్పటికే వాహనాలను సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో ఎటు చూసినా సందడి వాతావరణం కనబడుతోంది. పల్లె, పట్టణం తేడా లేకుండా కొత్త సందడికి అందరూ తెరతీశారు.

ప్రారంభమైన సందడి

నందిగాం, డిసెంబరు 31 : మండలంలో నూతన సంవత్సరం సందడి ప్రారంభమైంది. దీంతో ఎక్కడ చూసినా ఇంటి ముంగిట రంగవల్లికలు, యువకుల కేరింతలు, మైక్‌ల మోతతో సందడి నెలకొంది. 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలు రకాలుగా మహిళలు ఇంటి ముంగిట ముగ్గులువేశారు. యువకులు ప్రత్యేక కార్యక్రమాలతో 12గంటల వరకు సందడి చేశారు.

నేడు ఎర్రన్నాయుడు పార్కు ప్రారంభోత్సవం

టెక్కలి, డిసెంబరు 31 : జాతీయరహదారి పక్కన టెక్కలి ప్రాంతంలో రూ. కోటిన్నరతో ఏర్పాటుచేసిన కింజరాపు ఎర్రన్నాయుడు పార్కును సోమవారం సాయంత్రం 4గంటలకు మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రారంభించనున్నారని టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరి తెలిపారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'జన్మభూమి- మాఊరు' షెడ్యూల్ మార్పు

టెక్కలి, డిసెంబరు 31 : జన్మభూమి-మాఊరు గ్రామసభల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయని ఎంపీడీవో సీపాన హరిహరరావు తెలిపారు. రోజుకు రెండు బృందాలు నాలుగు గ్రామసభలు నిర్వహించనున్నామని తెలిపారు. 2న తలగాం, తేలినీలాపురం, పెద్దరోకళ్లపల్లి, పాతనౌపడా, 3న బన్నువాడ, రావివలస, తొలుసూరుపల్లి, భగవాన్‌పురం, 4న శాసనాం, బూరగాం, గూడేం, ముఖలింగాపురం, 5న లింగాలవలస, పోలవరం, 6న రాధావల్లభాపురం, తిర్లంగి, 7న మేఘవరం, సీతాపురం, పశురాంపురం, పెద్దసాన, 8న చాకిపల్లి, అక్కవరం, 9న బొప్పాయిపురం, కె.కొత్తూరు, 10న నర్సింగపల్లి, అయోధ్యపురం, 11న టెక్కలిలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా పథకాలు



మాట్లాడుతున్న ఎంపీపీ సుందరమ్మ

టెక్కలి, డిసెంబరు 31 : జన్మభూమి-మాఊరు గ్రామసభలను రాజకీయాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని ఎంపీపీ మట్ట సుందరమ్మ అన్నారు. ఈమేరకు ఆదివారం టెక్కలిలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామంలో అర్హులైన వారు ప్రజాసాధికారత సర్వేలో నమోదై ఉంటే వారికి చిత్తశుద్ధిగా పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు.గడిచిన నాలుగేళ్లుగా మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు సహకారంతో మండలాన్ని పూర్తిగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. భవిష్యత్‌లో టెక్కలి మండలాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లేటట్లు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషగిరిరావు, మట్ట పురుషోత్తం, ఎంపీడీవో ఎస్.హరిహరరావు తదితరులున్నారు.

'రాష్ట్రపతికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వం వివక్ష'

టెక్కలి, డిసెంబరు 31 : భారత రాష్ట్రపతి, రాజ్యాంగ పరిరక్షకుడు రామ్‌నాథ్ కోవింద్ కుటుంబసభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించడంలో వివక్ష చూపిందని. దళితులనే ఏహ్యాభావంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని దళిత మహాసభ జిల్లాశాఖ అధ్యక్షుడు బోకర నారాయణరావు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు. డిసెంబరు 27న విజయవాడలో రాష్ట్రపతి భార్య సవితా కోవింద్, కుమార్తె స్వాతి పర్యటనకు సంబంధించి అనుమతి లేని బోటులో కృష్ణానదిలో పున్నమిఘాట్ నుంచి భవానీ ద్వీపానికి ప్రభుత్వం సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా పంపించడంపై ఆక్షేపించారు. ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరించడంపై పార్లమెంట్ స్పందించి విచారణ కమిటీ వేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

ఆశ కార్యకర్తలకు చీరలు పంపిణీ

హిరమండలం, డిసెంబరు 31: చొర్లంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని 31 మంది ఆశ కార్యకర్తలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఏకరూప చీరలను ఆదివారం వైద్యాధికారి రాజేశ్ అందజేశారు. ఒక్కొక్కరికి రెండు చీరలు చొప్పున పంపిణీ చేశారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్ గణపతి ఉన్నారు.



ఆశ కార్యకర్తలకు చీరలు అందజేస్తున్న వైద్యాధికారి

స్కూల్‌గేమ్స్‌లో 'మదర్‌థెరీసా' ప్రతిభ

టెక్కలి టౌన్, డిసెంబరు 31 : ఇటీవల జరిగిన స్కూల్‌గేమ్స్‌లో మదర్‌థెరీసా హైస్కూల్ విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల డైరెక్టర్ దువ్వాడ చంద్రమోహన్ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. తొమ్మిదో తరగతి విద్యార్థిని పి.సంధ్యారాణి లగోరి విభాగంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని వివరించారు. జూడో విభాగంలో పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులు టి.వినోద్, జి.రవిరెడ్డిలు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రజిత పతకం సాధించారని పేర్కొన్నారు. ఫ్లోర్‌బాల్ విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థి బి.వినీష, టెన్నిస్ క్రికెట్ విభాగంలో పదో తరగతి విద్యార్థులు జి.ముఖేష్ బాబు, జె.అవినాష్, సాయిపవన్ ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులు వివిధ పోటీలకు జాతీయ, రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడంపై డైరెక్టర్‌తో పాటు హెచ్‌ఎం కె.గీత, అకడమిక్ సలహాదారు సదాశివుని రవికుమార్, కోచ్ జగదీష్, పీఈటీ రాములు విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులతో డైరెక్టర్ చంద్రమోహన్ తదితరులు

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యం'



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణ

టెక్కలి, డిసెంబరు 31 : టెక్కలి నియోజకవర్గంలో పలు సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ దుయ్యబట్టారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం టెక్కలి నియోజకవర్గస్థాయి మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతాంగ శ్రేయస్సుకు కట్టుబడి ఉన్నామని చెబుతున్న ప్రభుత్వం... ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను ఎందుకు పూర్తి చేయలేకపోయిందని ప్రశ్నించారు. మదన గోపాలసాగరం ఎత్తిపోతల పథకం పనులు ఎందుకు పూర్తిచేయడం లేదన్నారు. అచ్చెన్నాయుడు కార్మికశాఖా మంత్రిగా ఉన్న సమయంలోనే రావివలస ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమ కార్మికులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. అభివృద్ధి అంటే రోడ్లే కాదని, ప్రజా సంక్షేమాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని హితవు పలికారు. నియోజకవర్గంలోసమస్యలను పరిష్కరించకుంటే పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనపాన షణ్ముఖరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశం అనంతరం నియోజకవర్గ నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. కార్యదర్శిగా మొజ్జాడ జయసింహ, సహాయకార్యదర్శిగా సామ కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా గోపి, శివకుమార్, సురేష్, కోదండరావు తదితరులను ఎన్నుకున్నారు. సమావేశంలో లండ వెంకటరావు, ఇల్లా కృష్ణంరాజు, తమిరె భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

'మార్పుతోనే విజయం సాధ్యం'



మాట్లాడుతున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు శ్రీనివాస్

టెక్కలి టౌన్, డిసెంబరు 31 : ప్రతి వ్యక్తిలో మార్పు చోటుచేసుకున్న నాడే విజయాన్ని సాధించగలరని వ్యక్తిత్వ వికాస నిపుణుడు అమ్మిత శ్రీనివాస్ అన్నారు. స్థానిక మదర్‌థెరీసా హైస్కూల్‌లో ఆదివారం న్యూఇయర్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కాలాన్ని సద్వినియోగం చేసుకునే క్రమంలో దినచర్య పాటించాలన్నారు. నర్సింగపల్లి ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు దుంపా శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కేరింతలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దువ్వాడ చంద్రమోహన్, హెచ్‌ఎం కె.గీత, అకడమిక్ సలహాదారు సదాశివుని రవికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.